వాసంత్ (ప్రత్యేక ప్రకటన)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
23-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 22 పేజీలు: 10+4 వెల: 8.00

## నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

5లో

### ప్రధానమంత్రి కార్యదర్శిగా శక్తికాంత్‌దాస్

# మిర్చి రైతులను ఆదుకొంటాం



### వ్యాపారులు, ఎగుమతిదారులు సహకరించాలి
### క్వింటా మిర్చి ధర రూ.11,781కంటే తగ్గితే కేంద్రం ద్వారా కొనుగోలు
### రైతులకు బ్యాంకు రుణాలు మంజూరుకు చర్యలు
### గుంటూరు మార్కెట్ యార్డు లారీ యజమానులపై చర్యకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చికి అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్ రీత్యా ధరలు గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో మిర్చి ఉత్పత్తిదారులు ఎటువంటి దిగులు పడాల్సిన అవసరంలేదని, మంచి గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన మిర్చి అంతా అమ్ముడుపోయే దిశలో మంచి ధరతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ దిశలో ట్రేడర్లు సహకరించాలన్నారు. ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం సమావేశంలో స్పష్టం చేసారు. మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోందనితెలిపారు. ఈ అంశంపై కేంద్రానికి మూడు పర్యాయాలు లేఖను రాయడంతో పాటుగా తాము స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించామన్నారు ట్రేడర్లు మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యా మ్నాయ పంటలను రైతులు.వేశారని రైతుల తరపు ప్రతినిధులు సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టి తీసుకుని వెళ్లారు. అంతర్జాతీయంగా మిర్చికి కొరత ఉన్నదన్నారు. ఆ క్రమంలోనే గత ఏడాది నుంచి శీతల గిడ్డంగుల్లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి ఉందన్నారు. ఇక ఈ ఏడాది మిర్చికి ధర విషయంలో ఇబ్బందులు లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. యార్డుల్లో ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించామన్నారు. మిర్చి ధరలపై రైతులు ఎగుమతిదారులతోను సీఎం చంద్రబాబు సమావేశంలో చర్చించారు. చైనా థాయిలాండ్ మలేసియా తదితర దేశాలకు మిర్చి ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో మిర్చి పంటకు సరైన ధర దక్కేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చి నిల్వలకు సంబంధించిన వివరాలు కూడా తెలుసుకున్నారు. పెట్టుబడి అధికమవుతోంది. మిరప సాగుకు ఏటికేడు పెట్టుబడి పెరుగుతోందని, పెరిగిన పెట్టుబడి స్థాయిలో తమకు ఆదాయం రావడం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిర్చికి నల్లతామర తెగులుతో పంట నాణ్యత తగ్గడంతో పాటు దిగుబడి తగ్గిపోతోందని రైతులు తెలిపారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ఖర్చు అవుతోందని వివరించారు. కూలీ ఖర్చులు ఎప్పుడూ లేని విధంగా ఈ సారి మరింత పెరిగాయన్నారు. అయినా కూలీలు దొరకడం లేదని అన్నారు. ఎన్నో వ్యయప్రసాయాలతో యార్డుకు పంటను తెస్తే ఉదయం పూట నిర్ణయించిన ధర మళ్లీ >>2

## గ్రూప్-2 పరీక్షలు
# నేడు యధాతథం

### వాయిదా వేయాలన్న ప్రభుత్వం
### సాధ్యం కాదన్న ఎపిపిఎస్సీ

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పరీక్షలను వాయిదా వేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను ఏపీపీఎస్సీ సానుకూలరీతిలో స్పందించలేదు. పరీక్ష వాయిదా వేయలేమని ప్రభుత్వం లేఖకు బదులుగా ఏపీపీఎస్సీ సమాధానం ఇచ్చింది. దీంతో ఇప్పటి వరకు ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలపై సందిగ్ద అభ్యర్డుల నెలకుంది. ఏపీపీఎస్సీ తాజా నిర్ణయంతో గ్రూప్ -2 మెయిన్స్ యధాతథంగా జరుగుతున్నాయి, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున్న గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఇదే నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని వివరించింది. దీంతో పరీక్షలకు అభ్యర్డులు సిద్దమవుతున్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్‌కు కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు సైతం ప్రకటించించారు. ఈ నేపథ్యంలో సైతం ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణకు సిద్దమైంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలు వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశం!**

ఏపీపీఎస్సీ గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలపై అభ్యర్థుల విన్నపాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఆదివారం నిర్వహించాల్సిన పరీక్ష కొన్ని రోజులు వాయిదా వేయాలని కోరుతూ ఏపీ పీఎస్సీ సెక్రటరీకి ప్రభుత్వం లేఖరాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. >>2 వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## రూ. 90వేల కోట్లతో
# ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

### నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఏర్పాటు
### వేలాది మందికి ఉపాధి అవకాశాలు
### శ్రీకాకుళం జిల్లాలో గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైప్‌లైన్ పనులు కొలిక్కి: కేంద్రమంత్రి హార్‌దీప్‌సింగ్ పురి



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా రామాయపట్నం వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయబోతోందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హారిదీప సింగ్‌పూరి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు, ఆయా ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రానికి చెందిన చాలా మంది ప్రజాప్రతినిధులు బీపీసీఎల్ ప్రాజెక్టును తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రామాయపట్నం వద్ద ఆరు వేల ఎకరాల స్థలాన్ని కేటాయించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పట్టాలెక్కించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వారి కృషి అభినందనీయమని విజయవాడ పర్యటనకు వచ్చిన మంత్రి హారిదీప్ సింగ్‌పూరి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లోని అంశాలను వివరించేందుకు, అభిప్రాయాలు సేకరించేందుకు మేధావులతో ప్రత్యేకంగా భేటీ అయిన హారిదీప్‌సింగ్‌పూరి మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో 2,650 కోట్ల రూపాయలతో గెయిల్ ద్వారా ప్రారంభించిన గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైపు లైను పనులు కొలిక్కి వచ్చాయని అన్నారు. ఇతర పనులు కూడా సత్వరం పూర్తి చేసి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పైపు లైను ద్వారా గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజను సర్కార్ ద్వారా రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం సముచిత సహకారం అందిస్తోందని వివరించారు. టాక్స్ డెవల్యూషన్ పేరిట 123 శాతం సాయం పెంచిందని చెప్పారు. 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణం కింద ప్రత్యేక సహాయంగా రాష్ట్రానికి ఈ ఏడాది జనవరి 12 నాటికి ఈ ఆర్థిక సంవత్సరంలో >>2

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24నుంచిఉదయం 10 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి, అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు బీఏసీ సమావేశం జరుగుతుంది. సభ ఎన్ని రోజులు ఏఏ బిల్లులు ప్రవేశపెడతారనే అంశంపై బిఏసి లో చర్చ జరుగుతుంది. ఈ నెల 25న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంది. ఈ నెల 28న ఏపీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుఅసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పాస్‌లు జారీమీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్ లు జారీ భద్రతా కారణాల రీత్యా పాస్ లు ఉన్న వారికే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్‌లతో పాస్‌లు జారీ అసెంబ్లీ ఒకటో గేట్ నుంచి మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కు అనుమంతిఅసెంబ్లీ ఒకటో గేట్ నుంచి సీఎం, డిప్యూటీ సీఎంలకు మాత్రమే అనుమతి అసెంబ్లీ గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతిఅసెంబ్లీ గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతి మండలి ఛైర్మన్, >>2




## అసభ్య పోస్టులకు
# ఇక కళ్లెం!

### పోలీసులకు సూచనలు చేసిన హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తులు ఒకరిపై మరొకరు ప్రతీకారం తీర్చుకునేందుకు చేసే వ్యాఖ్యలతో అంతిమంగా సామాజిక మాధ్యమ సంస్థలు లాభపడుతున్నాయని ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా వేదికగా వస్తున్న అసభ్యకర పోస్టులను కట్టడి చేయాల్సిన అవసరముందని పేర్కొంది. ఇప్పటికే పోస్టు చేసిన వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమ సంస్థలకు ఏమైనా సూచనలు చేశారా? అందుకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పలువురు మంత్రులు వారి కుటుంబ సభ్యులపై సోషల్‌మీడియా వేదికగా దూషిస్తూ అసభ్య పోస్టులు పెట్టిన వ్యవహారంపై నమోదైన కేసుల్లో బెయిలు కోసం వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవరెడ్డి, సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ సానుభూతిపరులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈనెల 27కు వాయిదా పడింది. ఈ కేసు విచారణ సందర్భంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్తానం పలు అంశాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానం చేసింది. పోస్టులు పెట్టడంలో పిటిషనర్లు హద్దులు మీరారనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఈ కేసులో ఇచ్చిన ఆదేశాల్లో అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు చట్టం అనుమతిస్తుందన్న >>2

## మహిళల రక్షణకు
# సురక్ష యాప్:
### హోం మంత్రి అనిత



**విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళల రక్షణ కోసం సురక్ష పేరుతో మహిళా దినోత్సవం నాటికల్లా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీజీపీ హరీష కుమార్ గుప్తా. ఇతర పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో ఆమె సమీక్షించారు. ప్రతి జిల్లాలో సురక్ష బృందాలను పెట్టి నిఘా పెంచాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిం దితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయాలని చెప్పారు. 112,181,1098 తదితర హెల్ప్‌లైన్ల నంబర్లపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. నేరాలు జరిగే అస్కారమున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పట్టాలి. పోలీసింగ్‌లో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి. సామాజిక మాధ్యమాల్లో మహిళలను దూషించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. మహిళలు రక్షణ కోసం ప్రత్యేకంగా పోలీసు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో మహిళలకు వ్యతిరేకంగా దాడులు జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం క్రియాశీలక కార్యచరణ చేపడుతుందన్నారు. క్రైమ్ ఎగినేస్ట్ విమెన్ నియంత్రించే దిశలో పూర్తి స్థాయిలో >>2

# చెత్త పన్ను రద్దు
### బకాయిలు కూడా మాఫీ: ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రజలకు ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. నగరాలు, పట్టణాల్లో వసూలు చేస్తున్న చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా 2024 డిసెంబర్ 31 నుంచి రద్దు అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. 2021 నవంబర్‌లో చెత్త పన్ను వసూలు ప్రారంభమైంది. దీన్ని రద్దు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ మేరకు తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమోదించగా, గవర్నర్ అనుమతితో ఇటీవల గెజిట్ విడుదలైంది. ప్రజలు ఇక నుంచి చెత్త పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. సంబంధిత బకాయిలను చెల్లించనవసరం లేదు.



శనివారం ఢిల్లీ సిఎం రేఖా గుప్తా ప్రధాని మోడీని మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం

# రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

>> 5,663 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. రైల్వే బడ్జెట్‌లో 9,417 కోట్ల రూపాయలు సాయం ప్రకటించిందన్నారు. 90 వేల కోట్ల రూపాయలతో కాకినాడలో హెచ్‌పీసీఎల్ రాబోతోందని చెప్పారు. ఓఎన్‌జీసీ ద్వారా ఒక్క రోజులో 45 వేల బ్యారెల్స్ ముడి చమురును ఉత్పత్తి చేసేలా ఆదుని కీకరిస్తోందన్నారు. విశాఖ పూడిమడక ప్రాంతం గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. ప్రపంచంలోనే ఇంధన ఖర్చు తగ్గించిన దేశం ఒక్క భారతదేశమేనని తెలిపారు. రాష్ట్రంలోని దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు వద్ద గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయాలను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి మోదీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలో 4,741 కిలోమీటర్లకు పైగా పైగా జాతీయ రహ దారులు నిర్మాణం చేశామని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్లోబల్ మార్కెట్‌లో తన మార్క్ చూపించాలనుకుంటున్నారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, త్వరలో బీహార్ ఎన్నికల్లో కమలం విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి హరిదీప్‌సింగ్ పూరి ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. మేథావుల సదస్సులో ఏపీ ఛాంబరు ఆఫ్ కామర్స్, రాష్ట్ర పెట్రోలియం డీలర్ల సమాఖ్య, లారీ ఓనర్స్ అసోయేషన్ ఇతర సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఒక దేశం, ఒకే ధర విధానం అమలు చేయాలని కోరారు. డీలర్ మార్జిన్ సవరించాలని కోరారు. నిర్మలా సీతారామన్ 8వ బడ్జెట్ బడ్జెట్ చాలా బాగుంది. మంచి కేటాయింపులు, కేంద్ర వికేంద్రీకరణ, మధ్యతరగతికి 12 లక్షల పన్ను మినహాయింపు, 2027 నాటికి భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది, మంచి పాలన మంచి పాలన మంచి రాజకీయమని మోడీ జీ పరిశీలించారు రూ.7. 90000 కోట్ల కాకినాడ హెచ్‌పిసిఎల్ రాబోతోంది ఓఎన్‌జిసి 2 లక్షల కోట్లు ఒక రోజులో 45000 బ్యారెళ్ల ముడి చమురు విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల పునాది ప్రాయశ్చిత్తం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ పుడిమడక, రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులు రూ.19500 కోట్లు, నక్కపల్లిలో ఫార్మసీ పార్క్ చెన్నై కారిడార్‌లోని క్రిస్ నగరం. జనవరి 2025లో శ్రీహరికోటలో 3వ సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం 3984 కోట్లు,. ఇంధన ఖర్చు తగ్గించబడిన ఏకైక దేశం భారతదేశం 16. కేంద్ర ప్రభుత్వం చమురును దిగుమతి చేసుకోదు కానీ ప్రైవేట్ కంపెనీలను దిగుమతి చేసుకోదు లభ్యత మరియు భరించగలిగే సామర్థ్యం (సబ్సిడీ కారణంగా 28000 కోట్ల నష్టం) లిఖిబి) 17. ట్రంప్ పరిపాలన భారతదేశానికి మద్దతుగా ఉంది 18. వికాసిత్ భారత్ 2047 19. ఇప్పటివరకు 1000 విమానాలు ఆర్డర్ చేయబడ్డాయి మాజీ కేంద్ర మంత్రి బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ భారతీయులు ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకునే పరిస్థితి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించారు. నరేంద్ర మోడీ పై దేశంలో నైనా గౌరవం పెరిగింది ఈ కారణంగా ఎన్నో ప్రయోజనాలు భారతీయులకు కలిగాయి. మధ్యతరగతి ప్రజలు మెచ్చే బడ్జెట్ అన్నారు. బిజెపి మీడియా రాష్ట్ర ఇంచార్జి పాతూరి నాగ భూషణం మాట్లాడుతూ బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశ పెట్టి ప్రజలతో చర్చించే ధైర్యం ఒక్క బిజెపిప్రభుత్వానికి మాత్రమే ఉంది సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాంఅధ్యక్షత వహించారు. మేదావులు ప్రశ్నలకు కేంద్ర మంత్రి వివరణలు ఇచ్చారు.

# గ్రూప్-2 పరీక్షలు నేడు యధాతథం

>> హై కోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా పరీక్షల ను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. 2023 డిసెంబరు 7వ తేదీన ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, ఏపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందని, ఈ విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని తెలిపారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు2 మెయిన్స్ పరీక్షను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే గ్రూప్2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది.

పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుందని వెల్ల డించింది. అలాగే న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పటికైతే ప్రభు త్వ లేఖను గాని, స్వయనా ముఖ్యమంత్రి చం ద్రబాబు, విద్యామంత్రి నారా లోకేష్‌ల విజ్ఞప్తిని ఏపీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోలేదు.

# మిర్చి రైతులను ఆదుకొంటాం

>> మచ్చుకుకు వచ్చిన తర్వాత ఉండటం లేదన్నారు. క్వింటాకు రూ.500 చొప్పున వ్యాపారులు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే క్వాలిటీ సరిగా లేనందువల్లే తగ్గిస్తున్నామని వ్యాపారులు సమాధానం చెప్తున్నారని, ఉదయం ఉన్న క్వాలిటీ మధ్యాహ్నానికే ఎలా తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు టిక్కీలు తేవాలంటే బాడిగకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, యూనియన్‌లో లేని లారీలను బాడిగకు తీసుకొస్తే వారిని మిగతా లారీ యజమానులు బెదిరించి, కేసులు పెడుతున్నారని వివరించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చినట్లు క్వింటాకు ఇంత అని బోనస్ ప్రకటిస్తే రైతులకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. మిర్చి రైతుల నుంచి కిరాయి ఎక్కువ వసూలు చేసే లారీ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాను కొందరు తమ గుప్పెట్లో పెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించవద్దని అధికారులకు సూచించారు. మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసి మిర్చి టిక్కీలు కాటాలు వేసిన వెంటనే రైతుల ఫోన్లకు మెసేజ్‌లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్డ్ స్టోరేజీలో టిక్కీలు నిల్వ చేసుకున్న రైతులకు బాండ్ల ఆధారంగా రుణాలు ఇచ్చేలా త్వరలో బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గుంటూరులోని స్పైస్ పార్క్‌లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చిని కల్లాల్లో ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలపైనా అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన భూసార పరీక్షలు మళ్లీ ప్రవేశపెడతామని, తద్వారా నేల స్వభావాన్ని బట్టి రైతులు ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చునో తెలుసుకోవచ్చు అన్నారు. క్వింటా మిర్చిధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటే మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని ప్రతిపాదనలు ఉంచినట్లు సీఎం తెలిపారు. దీనికి కేంద్రం అంగీకారం తెలిపింది అన్నారు. దీనిలో 50 శాతం కేంద్రం భరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉందన్నారు. అయితే ఈ విధానం అమలు చేస్తే పక్క రాష్ట్రాల్లోని రైతులు, వ్యాపారులు ఏపీకి పంటను తెచ్చి అమ్ముకునే ప్రమాదం ఉందని, తద్వారా ఏపీ రైతులకు న్యాయం జరగదని రైతులు అభిప్రాయపడ్డారు. దీనిపై కేంద్రంతో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. 2017లో కూడా ధర పతనమైనప్పుడు వెంటనే తమ ప్రభుత్వం స్పందించి క్వింటాకు రూ.1500 చొప్పున అందించామని, అందుకు రూ.135 కోట్లు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి చర్చించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/ లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. ఈక్రాప్ ఆధారంగా రైతులకు సాయం ఈక్రాప్‌లో నమోదైన రైతుల వివరాలు, యార్డులో పంటను అమ్ముకుని రికార్డులో నమోదై ఉన్న వివరాలా ఆధారంగా రైతులకు సాయం చేసే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువగా మామిడి, మిర్చి సాగు ఉన్నందును బోర్డు ఏర్పాటుపైనా త్వరలో చర్చిస్తామని సిఎం అన్నారు. తక్షణమే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం, అధికారులతో మాట్లాడి మిర్చి కంటెయినర్‌ల రవాణాకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. వ్యవసాయమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర అంశంపై సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొనుగోళ్ళు, ఎగుమతులపై సమాచారాన్ని అప్డేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.

సమావేశానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మార్కెటింగ్ శాఖఅధికారులు హాజరయ్యారు.

# అసభ్య పోస్టులకు ఇక కళ్లెం!

>> కారణంతో వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగేలా అసభ్య పోస్టులు పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసారు.ఏది అసలైందో ఏది నకిలీనో గుర్తించలేకుండా ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్నారు. డీప్‌ఫేక్ ఫోటోలపైనా పోలీసులు దృష్టి పెట్టాలని సూచించింది. అసభ్య, అభ్యంతరకర పోస్టులను నిరోధించేందుకు ఇవపోలీసుల తరపున పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు. పిటిషనర్ల చర్యలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయి. తప్పుడు పోస్టులు పెట్టేందుకు తాడేపల్లిలోని వైకాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో 400 మందికి పైగా పనిచేశారు. అక్కడి నుంచి మార్ఫింగ్ చేసిన ఫోటోలు మెసేజ్‌లను జిల్లాస్థాయి సోషల్ మీడియా కన్వీనర్లకు పంపించేవారు. కోకన్వీనర్లు నిర్వహించే గ్రూపుల్లో 200-250 మంది సభ్యులుంటారు. ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన అసభ్య పోస్టులను ఫోటోలను వారు వివిధ గ్రూపుల్లో షేర్ చేసేవారు. అందుకు వారికి డబ్బులు చెల్లించేవారు. వైకాపా సోషల్ మీడియా నిర్వహణలో పిటిషనర్లది కీలకపాత్ర. సజ్జల భార్గవరెడ్డి సూచనల మేరకే అలాంటి పోస్టులు పెట్టామని నిందితులు వాంగ్మూలమిచ్చారు. నచ్చని ఏ వ్యక్తినీ ఏ వర్గాన్నీ వదిలిపెట్టకుండా వీరు పోస్టులు చేశారు. న్యాయమూర్తులను చివరకు దేవుళ్లనూ వదల్లేదు. ప్రతి ఒక్కరూ వీరి బాధితులే. పిటిషనర్లు నిరక్షరాస్యులేమి కాదు. బాగా చదువుకున్నవారు. వ్యక్తిత్వ హననం, ప్రతిష్ఠలను దెబ్బ తీయం, అపకీర్తి పాల్జేయడం, బెదిరించడంలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావేలేదు. నిందితులెవరూ దర్యాప్తునకు సహకరించడం లేదని వాదించారు. ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కేసు నమోదైన సందర్భంలో నిందితులు నేరుగా హైకోర్టును ఆశ్రయించడానికి వీల్లేదని సెక్షన్ 14ఏ ప్రకారం ముందుగా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని కోర్టు దృష్టికి తెచ్చారు.



రాజంపేట మండలం మందపల్లె రెవెన్యూ పొలంలోని ప్రభుత్వ భూములు

# రాజంపేట ఎమ్మెల్యే భూ ఆక్రమణపై నివేదిక కోరిన ప్రభుత్వం

## జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తి

## ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియాకు నివేదిక

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ విచారణ పూర్తి అయింది. జాయింట్ కలెక్టర్ జారీ చేసిన నోటిసులతో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించి ఎమ్మెల్యే తరపున న్యాయవాది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఫిర్యాదుదారుడు గన్నే సుబ్బ నర్స య్య నాయుడు కూడ జేసీ ఎదుట హాజరయ్యారు. అమర్‌నాథ్ రెడ్డి న్యాయవాదిని జాయింట్ కలెక్టర్ ఈ భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అమర్‌నాథ్ రెడ్డి అనుభవంలోనే చాలా కాలం నుంచి ఉన్నాయని పేర్కొనట్లు తెలిసింది. ఆ భూములు మీకెలా సంక్రమించాయని జేసీ ప్రశ్నించారు. భూములు ఎలా వచ్చాయో ఆధారాలు సమర్పించాలని జేసీ కోరారు. రాజంపేట కోర్టులో దీనికి సంబంధించి కేసు నడుస్తోందని న్యాయవాది చెప్పారు. మార్చి 4న వాయిదా ఉందని తెలియజేశారు. ఇప్పటికే చాలా గడువు ఇచ్చామని శనివారం సాయంత్రం 5గంటలలోగా భూములకు సంబంధించిన ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరారు. అయితే ఎలాంటి ఆధారాలు చూపనట్లు సమాచారం. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ న్యాయవాదిని పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. రాత్రికి రాత్రి రికార్డుల్లో ఎక్కిస్తే అమర్‌నాథ్ రెడ్డి భూములు ఎలా అవుతాయని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా విచా రణలో రాజంపేట తహసీల్దార్ పీర్‌మున్నీ, ఆకేపాడు, మందపల్లె, శేశమాంబాపురం గ్రామాల వీఆర్వోలు జేసీ కోర్టులో హాజరయ్యారు. అంతకుముందు పత్రికల్లో ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఆకేపాటి ఎస్టేట్‌లో ఉన్న ప్రభుత్వ భూములపై పత్రికల్లో వెలువడిన వార్తలపై ప్రభుత్వం నివేదిక కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) సిసోడియా ఎమ్మెల్యే భూముల ఆక్రమణపై సమగ్ర నివేదిక పంపాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు జేసీ విచారణ అనంతరం ప్రభుత్వానికి నివేదిక కూడ పంపినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆకేపాడు, మందపల్లె భూములే కాకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లతో శేశమాంబాపురం, శ్రీరంగరాజు పాళెంలో కూడ పెద్దఎత్తున భూములు ఉన్నాయని, రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో కూడ వివరాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు జాయింట్ కలెక్టర్ విచారణ సందర్భంగా వివరాలు అందజేసినట్లు తెలుస్తోంది.

జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తయిన నేపధ్యంలో ప్రభుత్వానికి నివేదిక ఆధారంగా ప్రభుత్వం ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే ఆక్రమించిన వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి ందే.

# మహిళల రక్షణకు సురక్ష యాప్: హోం మంత్రి అనిత

>> నిఘా చర్యలుంటాయన్నారు.నేర నియంత్రణలో సురక్ష టీములు చురుగ్గా వ్యవహరించాలన్నారు. పోలీసులు శాంతిభద్రతల అంశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎక్కడా సున్నిత పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నేర నియంత్రణకు సంబంధించి ప్రజలకు అత్యావసర సాయాన్ని అందించడానికి వీలుగా నిర్దేశించిన టోల్ నెంబర్లపై అవగాహన కల్పించాలన్నారు.

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

>> స్పీకర్, సీఎం వచ్చి వెళ్లే కారిడార్ లో ఇతరులకు అనుమతి లేదని స్పష్టం నాలుగో గేట్ గన్ పాయింట్ మినహా భద్రతా సిబ్బందిని అనుమతించేది లేదని వెల్లడి మంత్రులు, సభ్యుల పీఏలను అవసరం మేరకు మాత్రమే అనుమతి శాసనసభా వ్యవహారాలతో సంబంధం లేని ప్రభుత్వ సిబ్బందికి అనుమతి లేదని స్పష్టం శాసనసభ, మండలిలోకి సభ్యులు ఎవరూ ఆయుధాలతో రాకూడదని స్పష్టంఒక వేళ వచ్చినా ప్రాంగణంలో ఉన్న ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్‌లో డిపాజిట్ చేయాలని సూచన.

# అసెంబ్లీకి హాజరు కానున్న మాజీ సీఎం జగన్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌తో పాటు అసెంబ్లీకి హాజరు కానున్న వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు. ఈ నెల24న మొదటి రోజు గవర్నర్ ప్రసంగం రోజున అసెంబ్లీకి జగన్ వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.57
మూల సా.6.42
వర్జ్యం : తె.4.24-6.01
దు.సా.4.43-5.30
శుభసమయం : ఉ.7.00-8.00
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఊహించని సంఘటనలు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** సోదరులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకొంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** ముఖ్యమైన పనులలలో ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం.

**వృశ్చికం:** ఆకస్మిక ధనలాభం పొందుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** బంధువర్గం నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటా బయటా అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కుప్పకూలిన సొరంగం

### ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనుల్లో అపశ్రుతి

### లోపల చిక్కుకొన్న 8మంది

### 42 మంది సురక్షితంగా బయటకు

### వారిని రక్షించేందుకు రెస్క్యూటీం యత్నాలు




ప్రమాదం జరిగిన ఎస్ఎల్‌బిసి ఎడమగట్టు కాలువ టన్నెల్



శనివారం సంఘటనా ప్రాంతం వద్ద వివరాలు ఆరా తీస్తున్న తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ పనుల్లో అపశృతి చోటుచేసుకున్నది. బోరింగ్ పని మొదలుపెట్టిన వెంటనే టన్నెల్ పైభాగంలో ఒక్కసారిగా కుప్పకూలింది. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని దోమలపెంట సమీపంలో ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటరు వద్ద శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. లోపల సుమారు 50మంది వరకు కార్మికులు సిబ్బంది ఉండగా 42మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరి కొందరిని బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు మంత్రులు, అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. ఇప్పటికే మంత్రుల బృందం, కలెక్టర్, ఎస్పీలు, ఇంజినీర్లు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

**అసలేం జరిగింది..** దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపలికి నీరు, మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెబుతున్నారు. రోజువారీగా పని మొదలు పెట్టినట్లే ఈ ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన జరగడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు. 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో సుమారు 3మీటర్ల మేర పైకప్పు కూలిపడింది. ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ టీబీఎం, వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు, మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు, వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని, మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రమాదంపై ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్పందించారు. ప్రమాద సమయంలో 50మంది కార్మికులు ఉన్నారని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని తెలిపారు. గాయపడిన ముగ్గురిని ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎడమవైపు సొరంగం పనులు మొదలు పెట్టి నాలుగు రోజులు కావడం గమనార్హం.

**టన్నెల్‌లో చిక్కుకున్న వారి వివరాలు..**

1.మనోజ్ కుమార్ (పీఈ) ఉత్తర ప్రదేశ్
2.శ్రీనివాస్ (ఎఫ్ఈ) ఉత్తర ప్రదేశ్
3.సందీప్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
4.జటాక్స్ (కార్మికుడు)జార్ఖండ్
5.సంతోష్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
6.అనూజ్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
7.సన్నీ సింగ్ (కార్మికుడు)జమ్మూ కాశ్మీర్
8.గురుప్రీత్ సింగ్ (కార్మికుడు)పంజాబ్

### దురదృష్టకరం: తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వకాలలో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. సంఘటనా స్థలిని పరిశీలించడంతో పాటు లోపట చిక్కుకున్న వారిని కాపాడడం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు గాను దోమలపెంటలోని జే.పి గెస్ట్ హౌస్‌లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి తెలంగాణా అగ్నిమాపక, రిస్క్యూ టీం డి. జి నారాయణ రావు, ఐ. జి సత్యనారాయణ నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్‌తో పాటు రాబిన్ సంస్థ కు చెందిన లెన్ మైనార్డ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారుఅనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారుఅందు కోసం ఇప్పటికే సింగరేణి కి చెందిన రిస్క్యూ టీం లు రంగంలోకి దిగాయని, భారత ఆర్మీ కి చెందిన రిస్క్యూ టీంలతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. అంతే గాకుండా టన్నెల్ వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కుడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ మధ్య కాలంలో ఉత్తరఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీంను కుడా రంగంలోకి దింపనున్నట్లు ఆయన తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమిష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. అగ్నిమాపక డి.జి నారాయణ రావు ఆధ్వర్యంలో రీస్క్యూ టీం పనిచేస్తుండగా ఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. ఇప్పటికే వైద్య బృందం అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచామన్నారునీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. అయితే వెంటిలేషన్ కు ఇబ్బంది లేదన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్న దన్నారు. లోపల చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్ తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్క ర్లు ఉన్నారని ఆయన వివరించారువారి వివరాలను ఆయన మీడియా కందించారు.

# లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్‌ను నిర్వీర్యం చేసే కుట్ర

## - సంస్థ మాజీ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి ఆరోపించారు. అసత్యాలను ప్రచారం చేయడం ద్వారా సంస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఫైబర్ నెట్ ను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. చంద్రబాబు ఆదేశాలతో ఫైబర్ నెట్‌లో అవినీతిని చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయంపై న్యాయ,ప్రజా పోరాటం చేస్తామన్నారు. చంద్రబాబు ఫైబర్‌నెట్ విషయంలో చేస్తున్న అక్రమాలను చూస్తూ ఊరుకోమన్నారు.తమ ప్రభుత్వ హయంలో ఫైబర్ నెట్‌ను లాభాల బాటలోకి తెచ్చామన్నారు.. అలాంటి సంస్థను నాశనం చేసేందుకు యత్నిస్తున్నారని గౌతమ్ రెడ్డి విమర్శించారు. 2014- 19లోనే ఫైబర్ నెట్ లో చంద్రబాబు భారీ అవినీతి చేశారన్నారు. దీనిపై తమ హయాంలో విచారణ జరిపించామని తెలిపారు. చంద్రబాబు అవినీతి, అక్రమాలను సీఐడీ నిరూపించిందని చెప్పారు. ఫైబర్ నెట్ ప్రతి కాంట్రాక్టులో అవినీతి జరిగిందని అన్నారు. ఇప్పుడు సీఎం అయిన తర్వాత తన మీద ఉన్న కేసులను చంద్రబాబు మాఫీ చేయించుకుంటున్నారని తెలిపారు.



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహిస్తున్న దృశ్యం

# కన్నుల పండువగా కైలాసనాధుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా,కన్నుల పండుగా కైలాసనాధుని తిరునాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్సవాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్పవచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ అభిషేకగురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో వరదా గురుకుల్, వేదపండితులు,పౌరోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు, వరుణదేవుని కలశాల్ని ప్రతిష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఒ డి.బాపిరెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీ ధర్‌రెడ్డి,డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్,
ఎఇఒలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, వెంకటమునిరెడ్డి సుదర్శనం, ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షణలో, వారి సిబ్బంది పర్యవేక్షించారు. కాగా ఈ కార్యక్రమాలకు ఎంఎల్‌ఏ మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు
జి.విజయకుమార్,పట్టణ తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు సుమతి మల్లిశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సాగుతున్న తొక్కిసలాట కేసు విచారణ!

## - మలివిడత రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తి - బాధిత సాక్షుల విచారణతోనే వాస్తవాలు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టోకన్ల జారీలో జరిగిన తొక్కిసలాట కేసు మలివిడత విచారణ సాగుతోంది. తాజాగా గత జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటఘటనలో ప్రత్యక్ష సాక్షులైన తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పిలిచి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఈ కేసు దర్యాప్తు అధికారి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి కారణాలను రాబడుతున్నారు. అసలు ఈ తొక్కిసలాట ఎలా జరిగింది?ఎంతమంది ఒక్కసారిగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి ఉద్యానవనం నుండి రామానాయుడు పాఠశాల ఆవరణలోకి వెళ్ళేందుకు ప్రయత్నించారు, తొక్కిసలాట ఎలా జరిగిందంటూ ప్రత్యక్షసాక్షులు కొందరిని విచారణ చేయడానికి ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నారు. ఈ కేసులో మొదటి విడతలో టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, సిఐలు,ఎస్ఐలను కొందరిని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రత్యేక గదిలో విచారణ చేసి వారి నుండి వివరాలు సేకరించారు. ఇప్పుడుప్రత్యక్షసాక్షులను మాట్లాడించి వివరాలు రాబట్టేందుకు చూస్తున్నారు. దీనితరువాత అసలు కారకులు ఎవరనేది రానున్న వారంలో విశ్రాంత న్యాయమూర్తి నివేదికలు సిద్ధం చేయనున్నారనేది తెలుస్తోంది. దాదాపు 50మందికిపైగా క్షతగాత్రులు ఉన్నా వారిలో తీవ్రంగా గాయపడి కోలుకున్న వారిని మాత్రమే విచారణకు పిలిచి సమాచారం రాబట్టనున్నారు. జనవరి 8వతేదీ దేవుని దర్శనానికి వైకుంఠద్వార మోక్షమార్గానికి రమ్మని పిలిచి సరైన సౌకర్యాలు,భద్రత కల్పించలేకపోవడంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణంగా ఇప్పటికే సమాచారం ఉంది. మళ్ళీ రెండవ విడత న్యాయమూర్తి రావడంతో శనివారం నుండి ఈ కీలక విచారణ మొదలైంది. వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లుపై సంబంధిత పోలీసు, రెవెన్యూ, టిటిడి అధికారుల వ్యవహారంపై ప్రజల నుండి ఆధారాలు రాబట్టనున్నారు. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనం లో, శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంగణం లోపల, విష్ణునివాసంలో జరిగిన ఘటనలు విషాదకరమే. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులందరికీ తగిన ఆహారం, తాగునీరు,టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోవడంతోనే టోకెన్ల జారీ సమయంలో తొక్కిసలాట జరిగిందని కొందరు తెలిపినట్లు సమాచారం. ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగిందనేది వివరాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనలో గతంలోనే టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడిన విషయం విదితమే. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హారనాధరెడ్డి సస్పెన్షన్ చేశారు.

# ఉద్యోగుల బకాయిలు చెల్లించేలా బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి

## రాష్ట్ర విఆర్ఒ అసోసియేషన్

**విజయవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సోమవారం నుండి జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ఏపి ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పాతబకాయిలు, డిఏ, ఐఆర్, పిఆర్‌సి కమిటీపై నిర్ణయం తీసుకుని ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోగా నిర్ణయం తీసుకుంటామని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం రావడానికి కృషి చేసిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, సిపిఎస్ ఉద్యోగులకు పరిష్కారం చూపాలన్నారు.

# ఏడు వారాల నగలు: శివరాత్రి అలంకరణలో ప్రత్యేకాకర్షణలు



.విలువ కట్టలేని శెనగపూల దండ,
వజ్ర వైఢ్యూర్యాలు పొదిగిన స్వామి అమ్మవార్ల కిరీటాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఏడాది పొడవునా బ్యాంకు లాకర్లలో కునుకు తీసే స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలంటే వెలుగు చూస్తాయి. వాటితో అలంకరించటం విగ్రహాలకే ప్రత్యేకత సంతరించుకుంటుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కైలాసనాధునికి రాజులు చేయించిన విలుకట్టలలేని, కోట్ల రూపాయల విలువ కల్గిన నగలతో ముస్తాబు చేయనున్నారు.ఈ మేరకు ఆలయ ఇఒ బాపిరెడ్డి,బాధ్యులు రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్,అకౌంటెంట్ యుగంధర్, బాలాజి బ్యాంకులోంచి ఏడు వారాల నగల్ని బయటకు తీసారు. వాటిని అలంకార గురుకుల్స్‌కు అప్పగించారు. 1999లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి మొదటి సారి లాకర్లలోని నగల్ని బయటికి తీయించి భక్తులకు చూపించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి రాజులు పరిపాలించిన కాలంలో ఏడు వారాల నగలు విలువ కట్టలేనివి అందించారు. ఈ నగలు మిరాసి ఉన్నంత కాలం ఆలయ ప్రధానార్చకుల చేతుల్లో ఉండేవి. 1984 తరువాత ఈ నగల్ని దేవస్థానంకు అప్పగించారు.అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి సంబంధించి కూడా కోట్ల విలువ చేసే ఏడు వారాల నగల్ని రాజులు బహుకరించారు. అయితే మిరాసి విధానం రద్దు అయిన తరువాత వీటిని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచారు. 1998 వరకు ఈ నగలకు సంబంధించి భక్తులకు జనానికి తెలియదు. ఆ సంవత్సరం ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న కొండుగారి శ్రీరామమూర్తి చొరవ చూపి బ్యాంకు లాకర్లో మూలుగుతున్న కోట్ల విలువ చేసే బంగారు ఆభరనాల్ని బయటకు తీసారు. వాటిని స్వామి అమ్మవార్లకు అలంకరించి భక్తులకు కనువిందు చేశారు శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లకు రాజులు అందించిన ఏడు వారాల నగల్ని అలంకరించాలని ప్రస్తుత ఇఒ పి.బాపిరెడ్డి నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా భక్తులు స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలతో దర్శించుకోనున్నారు. శనివారం వెండిపల్లకీల్లో దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లు, ఏడు వారాల నగలఅలంకార భూషితులై కనువిందుచేశారు.

# కుంభమేళాలో పుణ్యస్నానం - ఆధ్యాత్మిక అనుభవం

## - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుతం యుపిలో కొనసాగుతున్న మహా కుంభమేళాలో పుణ్యస్నానం ద్వారా కలిగే అనుభవం అనిర్వచనీయమైనదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం నాడు ఆయన ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా సందర్భంగా పవిత్ర గంగానదిలో పుణ్యస్నానమాచరించారు. ఈ పవిత్ర స్నానం తనకు అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవంతో పులకింప చేసిందని ఆయన "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. ఈ స్నానం సందర్భంగా హైందవ సంస్కృతీ ప్రవాహం యొక్క విశిష్టతను అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ధనిక, పేద కుల, వ్యత్యాసాలకు అతీతంగా ఆధ్యాత్మిక వికాసానికి హిందూ ధర్మం చూపే విశ్వసనీయ మార్గానికి ఈ మహా కుంభమేళా సజీవ సాక్ష్యమని ఆయన అభివర్ణించారు. కోట్లాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రయాగ్ రాజ్ వద్ద పవిత్ర స్నానం చేయటానికి యుపి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను కొనసాగించాలి

## - సిఎంకు విజప్తి చేసిన రాష్ట్ర ఛాంబర్స్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిపాదిత వ్యవసాయ ఉద్యాన విశ్వవిద్యాలయాల విలీనాన్ని పునఃపరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది.సీఎం శనివారం ట్రెడర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఎపి ఛాంబర్స్ అద్యక్షుడు పొట్లూరి భాస్కరరావు రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో వ్యవసాయం, ఉద్యానవన విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను నొక్కిచెప్పారు. వారి ప్రత్యే సహకారాలను గుర్తిస్తూ ప్రత్యేక పరిశోదన కేంద్రీకృత విద్యరంగ నిర్దిష్ట ఆవిష్కరణలను నిర్ధారించడానికి వారి స్వతంత్ర హోదాను నిలుపుకోవాలని చాంబర్ గట్టిగా వాదించింది. వ్యవసాయం మరియు ఉద్యానవన రెండు విభిన్న విభాగాలు, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన సవాళ్లు మరియు అవకాశాలను కలిగి ఉన్నాయని ఎపి ఛాంబర్స్ పేర్కొంది. వ్యవసాయం పంటల ఉత్పత్తి నేల నిర్వహణ మరియు ఆహార భద్రతపై దృష్టి సారిస్తుండగా ఉద్యానవన పంటలు అధిక విలువైన పండ్లు కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు మరియు పూల పెంపకంలో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. ఇవి ఎగుమతులు మరియు గ్రామీణ ఉపాధికి గణనీయంగా దోహదం చేస్తాయి. ప్రత్యే విశ్వవిద్యాలయాలను నిర్వహించడం ద్వారా కేంద్రీకృత పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రత్యేక విద్య మరియు శిక్షణ, సమర్థవంతమైన రైతు ఔట్రీచ్ కార్యక్రమాలు మెరుగైన నిదులు మరియు పరిశ్రమలు సహకారం మరియు వ్యవసాయ ఆధారిత వృద్ధికి ప్రభుత్వ దృష్టికి మద్దతు లభిస్తుందని ఛాంబర్స్ అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక వృద్ధికి కీలకమైన ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, ఉద్యానవన కేంద్రీకృత సంస్థల నుంచి అంకితమైన పరిశోదన మరియు మద్దతు నుండి ఎంతో ప్రయోజనం పొందింది. గత 7-8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ భారతదేశం యొక్క ఉద్యానవన కేంద్రంగా ఉద్భవించింది. పండ్ల ఉత్పత్తిలో నంబర్ 1 మరియు కూరగాయలు ఎగుమతుల్లో నంబర్ 2 స్థానంలో ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2024-29 ప్రారంభించడంతో రాష్ట్రం ఉద్యాన అధారిత పరిశ్రమలు విలువ జోడింపు మరియు ఎగుమతి ప్రోత్సాహానికి తన నిబద్ధతను బలోపేతం చేసింది. రెండు విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను నిలుపుకోవడం ఈ దృక్పథానికి అనుగుణంగా ఉంటుందన్నారు.

# సీమ మీదుగా గుజరాత్ వెళ్లే రైలు సర్వీసుల వేళల్లో మార్పులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్,అహ్మదాబాద్‌లకు వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్ వెళ్లే నెంబర్ 20919ఏక్తా ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 18నుంచి ప్రతి శుక్రవారాల్లో మధ్యాహ్నం 3.50గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి రేణిగుంట 6-30/35, కడప రాత్రి 8-08/10, గుంతకల్లు 11-15/20,రాయచూర్ 1-18/20, వాడి 3-20/25, కలబురిగి(గుల్బర్గా) 3-57/04-00,షోలాపూర్ ఉదయం 6-35/40,పూణే 11-00/05,కళ్యాణ్ మధ్యాహ్నం 1-22/25,వైసాయి రోడ్డు 2-20/25,వాపి 3-43/45, వల్సద్ సాయంత్రం 4-05/07,సూరత్ 4-52-55,వడోదర(బరోడా) 6-25/45,ఏక్తా నగర్‌కు శనివారం రాత్రి 8-40గంటలకు చేరుకుంటుంది. అలాగే చెన్నై సెంట్రల్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 20953వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 20నుంచి ప్రతి ఆదివారాల్లో రాత్రి 10-40గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి అర్కోణం 11-38/40,రేణిగుంట 1-10/20,కోడూరు 1-54/55,కడప తెల్లవారుజామున 3-08/10, ఎర్రగుంట్ల 3-38/40, గుత్తి 5-19/20, గుంతకల్లు 5-50/06-00,ఆదోని ఉదయం 6-44/45,మంత్రాలయం 7-13/15, రాయచూరు 7-43/45,యాద్గీర్ 8-43/45, వాడి 10-10/15,కలబురిగి (గుల్బర్గా) 10-52/55, షోలాపూర్ మధ్యాహ్నం 12-20/25,పూణే సాయంత్రం 4-35/40,కళ్యాణ్ 7-27/30, వసాయి రాత్రి 8-25/30,బయిసర్ 9-08/10,వాపి 9-51/53,సూరత్ 11-19/22, వడోదర(బరోడా) అర్ధరాత్రి 12-58/1-03,ఆనంద్ 1-50/52,నదియాడ్ 2-07/09,అహ్మదాబాద్‌కు మంగళవారం తెల్లవారుజామున 3.20గంటలకు చేరుకుంటుంది.

# తిరుమల సమాచారం

## సర్వభూపాల వాహనంపై సిరులతల్లి



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యం లోని తమిళనాడు చెన్నైలో ఉన్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సర్వభూపాల వాహనంపై పార్థసారధిస్వామి అలంకారంలో పద్మావతి అభయమిచ్చారు. శ్రీవారి హృదయ పీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలిమేలుమంగ సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా జగదేకవీరుడైన శ్రీవారి అర్థాంగిని పద్మావతిని సేవించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ పార్థసారధి ,సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## మకరవాహనంపై కపిలేశ్వరుడు అభయం



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి శేషవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. తన శిరస్సుపై పరమేశ్వరుడు శేషుని పడగలు గొడుగూగా వహించి పూజలందుకుంటున్నారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి మకరవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరూవాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మకరం గంగాదేవికి నిత్యవాహనం. మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చును. మధ్యాహ్నం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## భక్తితో లక్ష్మీకాసులహారం ఊరేగింపు



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరింపజేసే లక్ష్మీకాసుల హారం చంద్రగిరి శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లోశనివారం రాత్రి గరుడసేవలో అలంకరించారు. స్వామివారికి ఎంతో అమూల్యమైన ,అపూర్వకానుక లక్ష్మీకాసులహారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు భక్తితో పూజలు చేసి తలపై పెట్టుకుని ఊరేగింపుగా కాలినడకన తీసుకెళ్ళారు. అక్కడ స్వామివారికి అలంకరించేందుకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు లక్ష్మీకాసులహారాన్ని అందజేశారు. స్థానిక ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవకు లక్ష్మీకాసుల హారం తిరుమల నుండి పంపి అలంకరింపజేయడం శాస్త్రోక్తం. టిటిడి నుండి మూడు లక్ష్మీకాసుల హారాలను స్వామివారికి అందించినట్లు అదనపు ఇఒ తెలిపారు. తిరుపతి నగరవీధుల్లో ఈ లక్ష్మీకాసుల హారం భక్తితో, కళాకారుల నృత్యాల నడుమ ఊరేగించారు.

## రాష్ట్రం ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాలని వేడుకున్నా

### - ఐదేళ్లలో పూర్తిగా విధ్వంసమైంది :యనమల




**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఆర్థికపరిస్థితి పూర్తిగా దారుణంగా ఉందని, గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో అడ్డదిడ్డంగా అనుకూలురుకు నిధులు కేటాయింపులతో అప్పులమయమైందని టిడిపి సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. గడ్డు పరిస్థితిని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబునాయుడు పూర్తిగా కష్టపడి పనిచేస్తున్నారన్నారు.గత ఐదేళ్ళలో దోచుకో దాచుకో అనేరీతిలో వైసిపి నాయకులు ఖజానా ఖాళీచేశారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆర్థికంగా కోలుకోవాలని, అందుకు అవసరమైన పూర్తిస్థాయి ఆశీస్సులు స్వామివారిని వేడుకున్నట్లు యనమల తెలిపారు. చాలారోజుల తరువాత తిరుమలకు వచ్చిన ఆయన శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. అంతా మంచిజరగాలని, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేసే శక్తిని ముఖ్యమంత్రికి ఇవ్వాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అలిపిరిలో వాహనాల తనిఖీలకు మరింత సాఫీ లైన్లు



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు రానున్న వేసవిలో భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉండటంతో ముందుగానే టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా తిరుమలకు ముఖ్యమైన ప్రవేశద్వారమైన అలిపిరి టోల్‌గేట్‌ప్రాంతంలో వాహనాలు రద్దీ పెరిగితే గంటల తరబడి నిరీక్షణ, తనిఖీలు అంతంతమాత్రమే. కొన్ని సార్లు నామమాత్రంగా తనిఖీలు చేసి కొండకు వచ్చేస్తుంటాయి. దీనివల్ల అన్యమత స్టిక్కర్లు వాహనాలు, నిషేధిత పదార్థాలు తిరుమలకు చేరుతున్నాయి. దీన్ని కట్టడిచేసి పూర్తిస్థాయిలో నియంత్రించడానికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇటీవల అలిపిరి తనిఖీకేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ వాహనాలు బారులు తీరకుండా, ప్రత్యేక వరుసలతో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలు పెద్దసంఖ్యలో చేరినా వరుసక్రమంలో రావడంతో వెంటనే తనిఖీలు చేసి పంపడంతో భక్తులు కూడా కొంతవరకు సంతృప్తి చెందారు.

# నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బడే ప్రభాకర్



**విజయవాడ, ఫిబ్రవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇండియా) న్యూఢిల్లీ సంఘ 202426 ద్వైవార్షిక ఎన్నికల్లో జాతీయ కార్యవర్గం ఎన్నిక 45మంది పాలకవర్గ సభ్యులుతో ఇటీవల ఏకగ్రీవంగా జరిగింది. మధ్యప్రదేశ్ కు చెందిన సురేష్ శర్మ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి బడే ప్రభాకర్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేత ప్రభాకర్ జాతీయ సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, సంఘనేతలు, అధికారులు హర్షం వ్యక్తంచేశారు.

# వరుస హత్యల కలకలం

డి.మురళీధర్ అమర్‌నాథ్

రాష్ట్రంలో వరుస బహిరంగ హత్యలు, కిరాతక హత్యలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. చట్టం అంటే భయం లేదు. పోలీసులంటే లెక్కలేదు. చిన్నపాటి తగాదాలు, భూ వివాదాలతో ప్రత్యర్థులను దారుణంగా అంతమొందించే విషసంస్కృతి వేళ్లానుకోవడం అన్నివర్గాలను షాక్‌కు గురి చేస్తోంది. ఇదే సమయంలో తమ వారిని చిన్నపాటి కారణాలతో దారుణంగా చంపుతున్న వ్యక్తుల దారుణ ఘటనలు సైతం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. హత్యల తరువాత తాపీగా పోలీసులకు లొంగిపోతున్న నిందితుల్లో కొందరు ఆ తరువాత కోర్టుల నుంచి బెయిలు పొందుతూ ఆనక దర్జాగా మళ్లీ నేరప్రవృత్తిలో కొనసాగుతున్నారు. వరుసహత్యల్లో కొన్ని సుపారి హత్యలు కూడా వుండడం గమనార్హం. హత్యలతో పాటు హత్యాయత్నం వంటి తీ వ్రమైన కేసుల్లో నిందితులకు సులభంగా బెయిలు లభిస్తుండడం ఒక ఎత్తయితే చాలా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు వేయించడంలో పోలీసులు విఫలమవుతుండడం కూడా ఈ తరహా నేరాల పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు. కొన్ని సందర్భాలలో హత్యల తరువాత నిందితులు రొమ్ము విరుస్తూ చేతులు పైకెత్తి మేమే గెలిచాం..హాహా...ఓహో... అంటూ మీడియా, పోలీసుల సమక్షంలో నినాదాలు చేయడం పైశాచిక ప్రవృత్తికి నిదర్శనంగా చెప్పాలి. రాష్ట్రంలో గత ఏడాది 856 హత్యలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇందులో హత్యలతో కూడిన బందిపోటు దోపిడీల సంఖ్య 83వున్నాయి. 2023లో 789 హత్యలు జరగగా బందిపోటు దోపిడీల సంఖ్య 59వున్నాయి.మొత్తం హత్యలలో 200వరకు జంట నగరాలు శివారు ప్రాంతాలలోనే జరుగుతున్నాయి.కాగా రాష్ట్రంలో జరుగుతున్న హత్యల్లో కీలకమైన కేసులు కొన్నింటిని మినహాయించి మెజారిటీ కేసుల్లో దోషులకు శిక్షలు పడడం లేదనే వాదన వుంది. నిపుణులు చెబుతున్న దానిప్రకారం 80 శాతం వరకు కేసులు కోర్టుల్లో నిలవడం లేదంటే పోలీసుల దర్యాప్తు ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. ఒకప్పుడు ఒకచోట హత్య జరిగిందంటే పోలీసులు తీవ్రంగా వ్యవహరించే వారు. కానీ నేడు హత్యలు సాధారణ నేరాలను మించిపోయాయంటే అతిశయోక్తి కాదు. ఒక మనిషిని కొందరు కలిసి చంపడం నీచంగా చెప్పాలి. ఈతరహా నేరాలకు పాల్పడే వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా నిందితులను పొరుగు రాష్ట్రాలలో ముఖ్యంగా కర్ణాటకసహా పలు రాష్ట్రాల్లో వున్నట్లుగా కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర పాటు జైల్లో నిర్బంధించలేకపోవడం ఇక్కడి పోలీసు వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు. ఒక రకంగా ఇదిచట్టాలలో వున్న లోపాలుగా వారంటున్నారు.



దీని కారణంగా హత్యలకు పాల్పడుతున్న నిందితులు రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే బెయిలుపై విడుదలవుతున్నారు. కొన్నిసార్లు నెలన్నరలోపే విడుదలవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇక హత్యలవంటి తీవ్రమైన కేసుల్లో నిందితులపై మోపుతున్న అభియోగాలు కోర్టుల్లో చాలా సందర్భాలలో నిలబడడంలేదు. ఈ కారణంగా నిందితులు నిర్దోషులుగా విడుదలవుతుండడం పోలీసు శాఖకు పెద్ద వెలితిగా మారింది. సరిగ్గా ఈ అంశాలే హత్యలకు బరితెగిస్తున్న వ్యక్తులకు ఊతంగా మారుతుందనే విమర్శలు వున్నాయి. ఇది ముమ్మాటికి నిజమని నిపుణులుంటున్నారు. హత్యలకు పాల్పడ్డ వారిపై కొంతకాలం పోలీసులు నిఘా వుంచి ఆ తరువాత తమ పనుల్లో బిజీగా వుండడంవల్ల వీరి గురించి మరచిపోతున్నారు. హత్యకేసులతోపాటు హత్యకు ప్రయత్నించిన కేసుల్లో నిందితులుగా వున్న వారిపై పోలీసులు వెంటనే రౌడీషీట్ తెరుస్తూ వారంతా కొన్ని రోజుల పాటు ప్రతి రోజు, మూడు నెలల తరువాత వారానికి ఒకసారి, చివరగా ఇంకొంత కాలం తరువాత నెలకోసారి పోలీసు స్టేషన్లకు వచ్చి తమ వివరాలు ఇవ్వాల్సి వుంది. అయితే చాలాచోట్ల ఈ ప్రక్రియ సవ్యంగా అమలవడం లేదనే ఆరోపణలున్నాయి. నిందితుల తరపున కొందరు బడా నేతలు పోలీసులకు నజరానాలు ఇస్తూ హత్య కేసుల్లో నిందితులు స్టేషన్లకు రాకుండా చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలా హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నిందితులుగా వున్న వారు బడానేతలతో కలిసి పోలీసులకు ఆమ్యామ్యాలు ఇస్తూ దర్జాగా తిరుగుతూ మళ్లీమళ్లీ నేరాలు చేస్తున్నారనే అభియోగాలు కూడా వున్నాయి. ఇక చాలాకేసులు కోర్టులో వీగిపోవడానికి పోలీసుల విచారణ సరిగ్గా సాగడం లేదనే ఆరోపణలువునా న్న అసలు విషయం మాత్రం కోర్టుల్లో దాఖలు చేస్తున్న ఛార్జిషీట్లు సవ్యంగా వుండడం లేదని న్యాయ నిపు ణులు అంటున్నారు. హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నింది తులుగా వున్నవారిపై పోలీసులు కోర్టులకు సమర్పించే ఛార్జిషీట్లు చాలావరకు సరిగ్గా వుండడంవల్ల నిందితులు అతి సుల భంగా తప్పించుకుంటున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవా దులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల వెలుగు చూసిన సంచలన హత్యల విషయానికి వస్తే భూపాలపల్లిలో మేడిగట్ట ప్రాజెక్టు సవ్యంగాలేదని మొదటగా పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తిని ప్రత్యర్థులు నడిరోడ్డుపై కిరాతకం గా కత్తులతో పొడిచి హత్యచేశారు. భూ వివాదం కారణంగా ఈ హత్య జరిగినట్లు చెబుతున్నా దీని వెనుక రాజకీయ కార ణాలున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ హత్యకు సంబంధించిన కేసువిచారణను సిఐడికి అప్పగించా రు. అంతకు ముందు మేడ్చల్‌లో ఉమేష్ అనే వ్యక్తిని అతని సోదరులే నడి రోడ్డుపై వెంటాడి కత్తులతో పొడిచి, గొడ్డలితో నరికి చంపారు. కుటుంబ కలహాల వల్ల ఈ హత్య జరిగినట్లు తేలింది. హత్య తరువాత నిందితులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం పట్టపగలు కుషాయిగూడలో ఒక యువకుడు ఆస్తి వివాదం కారణంతో తండ్రిని నడిరోడ్డుపై కత్తితో పొడిచి చంపాడు. ఈ మూడు హత్యలకు ముందు శివార్లలోని మీర్‌పేట్‌లో గురుమూర్తి అనే మాజీ సైనికుడు తన భార్యను కిరాతకంగా హత్యచేసి శవాన్ని ఇంట్లోనే ముక్కలు చేసి, వాటిని వేడినీళ్లలో వుంచి, గ్యాస్ స్టౌవ్‌పై మాడిపోయాలచేసి, ఆనక మాంసం ముద్దలు పౌడర్‌గా మారాక సమీపంలోని చెరువులో పడవేసిన వైనం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. అంతకు ముందు మీర్‌పేట్ లోనే రెండు కిరాతక హత్యలు జరిగాయి. మూడేళ్లక్రితం నిజామాబాద్‌లో న్యాయ వాద వృత్తిలో వున్న దంపతులను ప్రత్యర్థులు దారికాచిహత్య చేయడం సంచలనం రేపింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుం డగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేక దేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థ వుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యే కంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతో పాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అ నుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుం టున్నారని న్యాయ నిపుణుల తో పాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇక నైనా దృష్టి సారించాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడిన వారికి కర్ణాటకతోపాటు పలు ఉత్తరాదిరాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడా దిన్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చని న్యాయనిపుణులు అంటున్నారు. ●

ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుండగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేకదేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థవుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతోపాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అనుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుంటున్నారని న్యాయ నిపుణులతోపాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇకనైనా దృష్టి సారించాల్సిన అవ సరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యా యత్నా లకు పాల్పడిన వారికి కర్ణాటకతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడాది న్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చని న్యాయ నిపుణులు అంటున్నారు. ●

# గెలిచినట్లేనా?

ఎ.వి.వి ప్రసాద్

కర్ణాటక

నేరం చేయకపోవడం వేరు,నేరం చేశాడనే అభియోగానికి సాక్ష్యాధారాలు లేకపోవడం వేరు. కానీ కోర్టునుంచి ఈ రెండింటికి 'క్లీన్‌చిట్' అనేపదాన్నే ఉపయోగిస్తారు.'ముడా' కుంభకోణంలో చిక్కుకొన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య,ఆయన భార్య పార్వతి,కొందరు సమీపబంధువులకు అలాంటి 'క్లీన్‌చిట్' లభించడంతో ఆ కుంభకోణం నుంచి ముఖ్యమంత్రి బయటపడినట్లే అనే ప్రచారమే జరుగుతోంది.ఆరోపణలన్నీ తప్పనీ, కుంభకోణంతో సిద్దరామయ్యకుగానీ, ఆయన భార్యకు గానీ ఎలాంటి సంబంధంలేదనీ ఆయన అనుచరులు, కాంగ్రెస్ నేతలు పుంఖానుపుంఖాలుగా ప్రకటనలు చేస్తున్నారు. గత బుధవారం (19, ఫిబ్రవరి) లోకాయుక్త పోలీసులు ఇచ్చిన నివేదిక తర్వాత సిద్దరామయ్య అనుచరులు సంబరాలు కూడా ప్రారంభించారు. అయితే సిద్దరామయ్య గండంనుంచి గట్టెక్కినట్లేనా? అన్నది పెద్ద ధర్మ సందేహం. సామాజిక కార్యకర్త 'స్నేహమయి' కృష్ణ గతసంవత్సరం 'ముడా' కుంభకోణం గురించి చాలా అంశాలు బహిర్గతం చేస్తూ సిద్దరామయ్య, ఆయన భార్య ఏ మేరకు అక్రమంగా ప్లాట్లు తమవశం చేసుకొన్నారో వివరించారు. అప్పటి నుంచి కర్ణాటకలో మొదలైన రాజకీయ తుఫాన్ చివరికి ముఖ్యమంత్రి పదవికే ఎసరు పెట్టేలా మారింది.అదే అదనుగాఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ పావులు కదపడం ఆరంభించారనీ, సిద్దూ రాజీనామా తప్పదనీ వార్తలు వ్యాపించాయి. ఈ వేడి మరింత అధికమవుతున్న దశలో లోకాయుక్త నివేదిక విడుదల కావడం ముఖ్యమంత్రి,ఆయన కుటుంబ సభ్యులకుఊరట కలిగించినా,రాజకీయవర్గాలలో మాత్రంఅలజడిని రేపుతూనే ఉంది. దానికి ప్రధాన కారణం లోకాయుక్త నివేదికలో సిద్దూకి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలకు ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని చెప్పడమే. 'మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' నుంచి కోట్లాది రూపాయల విలువైన భూములను తనభార్య పార్వతికిలభించేలాముఖ్యమంత్రి కుట్రచేశారంటూ సమాచారహక్కు చట్టం కింద సామాజిక కార్యకర్తలు టిజె అబ్రహాం,ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈకేసుపై సమగ్రదర్యాప్తు జరిపించాలని కూడా వారు కోరారు. గవర్నర్ వెంటనే అనుమతి ఇవ్వటంతో దానిపై విచారణ మొదలయింది. ఆ తర్వాత కేసు అనేక మలుపులు తిరిగిందికూడా.ఈ కేసులో సిద్దరామయ్య, ఆయన భార్యతోపాటు బామమరిది మల్లికార్జున స్వామితోపాటు భూ యజమాని దేవరాజు కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గవర్నర్ తవర్ చంద్ గెహ్లాట్ తక్షణమే విచారణకు అనుమతించడం కూడా గతంలో సంచలనం కలిగించింది.



సిద్దరామయ్య

ముఖ్యమంత్రి వంటి కీలక నేతపై వచ్చిన ఆరోపణలపై విచారణకు అనుమతివ్వాలంటే కొంత 'ప్రాసెస్' జరగవలసిఉంటుంది. ఈలోగా సిఎం టెర్మ్ పూర్తయ్యే అవకాశం కూడా ఉంటుంది.కానీ ప్రభుత్వం కాంగ్రెస్‌ది కావడం వల్లనే గవర్నర్ అనుమతి వెంటనే లభించి ఉండవచ్చని కూడా రాజకీయవర్గాలలో భావించారు. ముఖ్యమంత్రి సతీమణి పార్వతికి మైసూరులోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. దానిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ 'బహుమతి'గా ఇచ్చారు. ఆ స్థలాన్నిఅభివృద్ధి చేయడానికి 'ముడా'తీసుకొంది. ఆ భూమిని స్వాధీనంచేసుకొన్నందుకు పరిహారంగా దక్షిణ మైసూరులోని విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. ఇదంతా2021లో జరిగింది. విజయనగర్‌లో కేటాయించిన ప్లాట్లు చాలా 'పోష్'కావడంతో ఆ కేటాయింపు వల్ల ప్రభుత్వానికి 45 కోట్ల వరకు నష్టం వచ్చినట్లుగా సమాచారం. సిద్దరామయ్య కుమారుడు ఎస్.యతీంద్ర, పలువురు 'ముడా' అధికారులకు కూడా ఈకుంభకోణంతోసంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో వారందరిని ఈ కేసులో చేర్చడంతో అతిపెద్ద కుంభకోణంగా మారింది.గతంలో అప్పటి ముఖ్యమంత్రియెడ్యూరప్పపై కూడా ఇటువంటి ఆరోపణలే రావడంతో ఆ కేసు విచారణ కూడా అప్పటి గవర్నర్ అనుమతి మంజూరు చేశారు. 2011 అక్టోబర్‌లోయెడ్యూరప్పను అరెస్టు చేశారు కూడా. దానితో ఆయన సిఎం పదవికి రాజీనామా చేసి23రోజులు జైలు శిక్ష కూడా అనుభవించారు. సిద్దరామయ్య కేసులో ఇడికూడా చర్యలు చేపట్టింది. భూకుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు కూడా నమోదుచేసింది. దానితో రకరకాల కేసులు మెడకు చుట్టుకోవడంచూసి తనకు 'ముడా' కేటాయించిన 14 ప్లాట్లను తిరిగి ఇచ్చివేస్తున్నట్లుగా పార్వతి ప్రకటించారు. ఆమేరకు 'ముడా' కమిషనర్‌కు ఓ లేఖపంపించారు.గవర్నర్ అనుమతిని కర్ణాటక హైకోర్టు సమర్థించడమేగాక లోకాయుక్త విచారణకు కూడా ఆదేశించింది. అయితే లోకాయుక్త విచారణ అనగానే కేసులో నిజానిజాలు బయటకు వస్తాయా? అనే సందేహం కూడా అందరిలో కలిగింది.లోకాయుక్త నుంచివచ్చే తీర్పులపై గతంలో చాలామంది అనుమానాలు వ్యక్తం చేసిన ఉదాహరణలు అనేకం.అధికార నేతల నుంచి ప్రయోజనాలు ఉంటాయనీ, అందువల్లనే లోకాయుక్త నుంచి నిష్పాక్షికమైన విచారణ జరగదనీ గతం లో ఆరోపణలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు సిద్దరామయ్య విషయంలో లోకాయుక్త ఇచ్చిన 'క్లీన్‌చిట్' నివేదిక విషయంలో కూడా అవే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంపి, ఎమ్మెల్యేల స్పెషల్ కోర్టుకు లోకాయుక్త నివేదిక సమర్పించడంతో ఒక అంశం పూర్తయింది కానీ తుది తీర్పు ఇంకా వెలువడవలసి ఉంది. ఈ కేసులోని ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవని మాత్రమే లోకాయుక్త చెప్పింది కానీ సిద్దరామయ్య 'నిర్దోషి'గా ప్రకటించలేదు గనుక దీనిపై తాము తిరిగి అప్పీలు చేస్తున్నామని కృష్ణ అంటున్నారు. అంటే కేసుకు ఇంకా తెరపడలేదనే అనుకోవాలి.కోర్టు ఎటువంటి తీర్పు చెబుతుందనే అంశంపై సిద్దరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈలోగా అన్ని సంబరాలెందుకో ఆయన అభిమానులు ఆలోచించుకోవాలి. ఈ నెలాఖరులో బహుశా కోర్టు తీర్పు వెలువడే అవకాశాలున్నాయంటున్నారు. ●

# కటకటాల్లో కొరియానేత!

గన్ని మోహన్

ద.కొరియా

పారిశ్రామికంగా సుసంపన్న దేశంగా భాసిల్లుతున్న దక్షిణ కొరియా రాజకీయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. దేశఅధ్యక్షుడు పదవీ చ్యుతిపొంది అరెస్టు అయి జైలుకు పోగా విచారణకు హాజరయ్యేందుకు సియోల్ వీధుల్లో జైలుగార్డుల భారీ భద్రతమధ్య కోర్టులకు వెళుతున్నాడు. ఈ వారాంతంలోనే ఆయన రెండు కేసుల్లో కోర్టుకు హాజరయ్యాడు. దక్షిణకొరియా ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రకటించారని ఒకటి, తనను అధ్యక్ష పదవినుంచి దించి వేసేందుకు కుట్రలు జరిగాయని విచారణల్లో సహకరించకపోగా తిరుగుబాటు చేసారని మరో అభియోగం ఆయనపై ఉన్నాయి. దక్షిణకొరియా చరిత్రలో పదవిలో ఉన్న అధ్యక్షుడు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. రెండింటిలో ఒకటి శిక్షార్హమైన నేరంకాగా మరోటి పదవీచ్యుతి. ఈ రెండూ కూడా గత ఏడాది డిసెంబరులో స్వల్ప కాలంపాటు ఆయన విధించిన మార్షల్ లా వల్లనే అన్నది తెలిసిందే. సియోల్ సెంట్రల్ జిల్లాకోర్టుకు భారీ భద్రత నడుమ ఆయన విచారణకు హాజరయ్యారు. కోర్టులో ముందు సాక్షుల వాంగ్మూలాలు, అనంతరం యూన్‌పై క్రిమినల్ విచారణ వంటి వాటిని నిర్ధారిస్తారు. మరోకేసులో ప్రాథమిక విచారణను మార్చికి వాయిదావేసారు. తమ క్లయింట్ యూన్‌ను ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసారని, వెంటనే ఆయన అరెస్టును రద్దుచేసి ఆయన్ను కస్టడీ నుంచి విడుదల చేయాలని వాదించారు. నేషనల్ అసెంబ్లీ ఇప్పటికే ఆయన్ను గద్దెదించింది. ప్రధాని హాన్‌డక్‌సూ ఒక సాక్షిగా కోర్టుహాలులోకి రావడంతో యూన్ అక్కడినుంచి పక్కకు వెళ్లిపోవడం వంటి సంఘటనలుచూస్తే ఆయన సొంతపార్టీలోనే ఆయనకు అసమ్మతి సెగలు పెరిగిపోయాయని తెలుస్తోంది. అధ్యక్షుడు, ప్రధాని ఒకేసారి కోర్టుహాలులో కనిపిస్తే దేశ ప్రజలకు తప్పుడు సంకేతాలు వెలువడతాయని అందువల్లనే వేరువేరుగా విచారణ చేయాలన్న ప్రతిపాదనతో ప్రధానిని కోర్టుహాలులో ఉంచి యూన్‌ను తాత్కాలికంగా బయటకు పంపించారు. మార్షల్‌లాను ప్రకటించేముందు కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలనుచర్చించాల్సి ఉండగా యూన్ ఆవిషయంలో పూర్తిగా విఫలం అయ్యారని ప్రధాని హ్యాన్‌డక్ వాదించారు. మార్షల్‌లా పరంగాయూన్ రాజ్యాంగ నిబంధనలు సైతంఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. కేబినెట్‌లో ఏఒక్క సభ్యుడు కూడా యూన్ మార్షల్‌లా ప్రకటనకు మద్దతివ్వలేదని అటువంటి పరిస్థితుల్లో మార్షల్‌లా ఎలా విధిస్తారని ఆయన కోర్టుకు నివేదించారు. ఉత్తరకొరియాకు సన్నిహితంగా మెలుగుతున్నారని, దేశద్రోహ చర్యలకు పాల్పడుతుండటంవల్లనే దేశాన్ని రక్షించడంకోసం



యూన్‌సుక్ ఇయోల్

తాను మార్షల్‌లా విధించాల్సి వచ్చిందని యూన్ సుక్ ఇయోల్ చెప్పిన సంగతి తెలిసిందే. తీవ్రస్థాయిలో వ్యతిరేకత రావడంతో వెనువెంటనే ఆయన మార్షల్‌లా విరమించుకున్నారు. అయితే పాలనలో యూన్ విఫలం అయ్యారంటూ ఆయన తక్షణమే గద్దెదిగిపోవాలని చట్టసభలో సభ్యులంతా ఏకమై తీర్మానం ప్రతిపాదించారు. యూన్‌కు వ్యతిరేకంగా ప్రధాని, నిఘా ఏజెన్సీ డిప్యూటీ డైరెక్టర్లు కూడా తమ వాదనలు వినిపించారు. కీలకమైన రాజ కీయ నాయకులందరినీ అదుపులోకి తీసుకోవాల ని ఆదేశించారని వారిలో స్పీకర్ వూవాన్‌షిక్‌తో పాటు ప్రతిపక్షనేత లీ.జాయ్ మ్యుంగ్ వంటి వారున్నట్లు ధర్మాసనం ముందు వివరించారు. గతనెల 26వ తేదీనే తిరుగుబాటు అభియోగాలపైయూన్‌ను అరెస్టు చేయాలని నిర్ణయించారు. ఈ అభియోగాలు రుజువైతే జీవితాంతం జైలు లేదా మరణ శిక్షకూడా విధించే అవకాశాలున్నాయి. దక్షిణ కొరియాలో అధ్యక్షులకు ఇలాంటి శిక్షలనుంచి కొంతమేర ఉపశమనం లభిస్తుంది. అయితే దేశద్రోహం,తిరుగుబాటు వంటి నేరాలపై మాత్రం ఎలాంటిమినహాయింపులు రావు. దేశంలో మార్షల్‌లా విధించడం అక్రమమని జాతీయ అసెంబ్లీని రద్దుచేసి రాజకీయ నాయకులు, ఎన్నికల అధికారులు అందరినీ అరెస్టులు చేయాలని భావించడం నియంతృత్వానికి దారితీస్తుందని ప్రభుత్వంలోని ఇతర పెద్దలందరూ కూడా ధర్మాసనం ముందు తమతమ వాంగ్మూలాలను ఇచ్చారు. వీటన్నింటినుంచి దేశాన్ని రక్షించేందుకే యూన్‌ను అధ్యక్ష అధికారాలను రద్దుచేసి ఆయన్ను పదవీచ్యుతి చేయాల్సివచ్చిందని జాతీయ అసెంబ్లీ ప్రతినిధులు కూడా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ముందే యూన్ తన భవిష్యత్తును పరీక్షించుకోవాల్సి వస్తోంది. మార్షల్‌లాను కేవలం ఆరుగంటల్లోనే యూన్ ఎత్తివేసారు. దేశంలో రాజకీయ దుమారం పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో తన నిర్ణయం నుంచి యూన్ వెనక్కితగ్గారు. యూన్‌కు మద్దతిస్తున్న కన్సర్వేటివ్‌లు, యూన్‌తరపు న్యాయవాదులు జిల్లాకోర్టు పరిధిని అతిక్రమించిందంటూ వాదించారు. అయినా కూడా యూన్‌ను అరెస్టు చేయాల్సిందేనన్న రూలింగ్‌తో ఇప్పుడు ఇటు జైళ్లలోను అటు కోర్టుల చుట్టూ యూన్‌సుక్ ఇయోల్ న్యాయం కోసం వెంపర్లాడాల్సి వచ్చింది.ఆయన అనాలోచిత నిర్ణయాలే ఆయనకు ఈ పరిస్థితిని తెచ్చిపెట్టాయని కన్సర్వేటివ్‌లు కూడా భావిస్తున్నారు.తిరుగుబాటు ఆరోపణలపైనే యూన్‌తో పాటు ఆనాడు రక్షణమంత్రిపోలీస్ చీఫ్, అనేక మంది మిలిటరీ కమాండర్లను కూడా అరెస్టుచేసారు. ఇప్పుడు శిక్షార్హమైన కేసులనుంచి బయటపడటం కంటే దక్షిణకొరియా అధ్యక్షుడికి రాజ్యాంగ ధర్మాసనం ముందు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు అలుముకున్నాయి. తన భవిష్యత్తుకాలమే నిర్ణయిస్తుందన్న ధైర్యంతో ఉన్న యూన్‌కు రాను రాను మద్దతు కూడా తగ్గుతుండటంతో కీలకమైన ఈ రెండు కేసులనుంచి బయటపడటం సాధ్యంకానిపనేఅని ఆయన సన్నిహితులు కూడా చేస్తున్న వాదనల్లో వాస్తవం లేకపోలేదు.మొత్తంగా చూస్తేయూన్‌సుక్ ఇయోల్ తొందరపాటు నిర్ణయాలే ఆయన భవిష్యత్తుకు గండికొట్టాయని చెప్పాల్సి ఉంది.ఇప్పుడు భారం అంతా కోర్టులపైనే వేసి న్యాయం కోసం యూన్ కాలక్షేపం చేయకపత్వదు. ●

# డీ లిమిటేషన్ దక్షిణాదికి శాపమా?



సుంకవల్లి సత్తిరాజు

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గాల డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్ల బిల్లు అమలు, జమిలీ ఎన్నికలు కీలకాంశాలుగా మారబోతున్నాయి. లోక్‌సభలో బిజెపికి తగినంత మెజారిటీ లేని దృష్ట్యా జమిలీ ఎన్నికలు జరుగుతాయా? లేదా? అనే సంశయం నెలకొంది. మహిళల రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే ఆమోదం పొందిన దృష్ట్యా, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగవచ్చు. జనగణన జరిగి, నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత మాత్రమే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఈ సంవత్సరం జనగణన జరగవచ్చనే సూచనలు కనిపిస్తున్నా యి. ఏకారణం చేతనైనా జనగణన చేపట్టకపోతే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు సంబంధించి నియోజకవర్గాల పునర్వి భజన కూడా వాయిదా పడుతుందని చెప్పవచ్చు. ప్రస్తుతం వెలువడుతున్న కథనాల ప్రకారం ఈ ఏడాది జనగణన జరుగుతుందని, వచ్చేఏడాది డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కావచ్చనే సమాచారముంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల ప్రక్రియకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. 1950జనవరి 25వ తేదీన ఏర్పడిన స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమీషన్ ఎన్నికల వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టింది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు సీట్ల సంఖ్యను నిర్ణయించడానికి రాష్ట్రపతి ఉత్తర్వులతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తుంది. 1971లో జరిగిన జనగణన ఆధారంగా డీలిమిటేషన్ కమీషన్ లోక్‌సభ స్థానాలను నిర్ణయించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే హక్కు ఎవరికీ ఉండదు. డీలిమిటేషన్ కమిటీ నిర్ణయాలను లోక్‌సభ, శాసనసభలకు తెలియ చేస్తారు. ఈ నిర్ణయాలపై న్యాయస్థానాలకు వెళ్లే అధికారం ఉండదు. 1952, 1963, 1973, 2002వ సంవత్సరాల్లో నాలుగు పర్యాయాలు జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల సీట్ల సంఖ్యను పెంచడానికి డీలిమిటేషన్ కమిటీలు ఏర్పడ్డాయి. భారతరాజ్యాంగం 1950 లో అమల్లోకి వచ్చింది. 1951-52 సంవత్సరాల మధ్య సుమారు నాలుగు నెలలపాటు మొదటి లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పటి దేశ జనాభా సుమారు 36కోట్లు. 499లోక్‌సభ సీట్లకుగాను 489 సీట్లకు అప్పట్లో ఎన్నికలు జరిగాయి. అప్పటి ఓటర్ల సంఖ్య సుమారు 17 కోట్లు. 1952 ఏప్రిల్ 17న మొదటి లోక్‌సభ ఏర్పడింది. ప్రస్తుత పార్లమెంటు దిగువ సభలోగల 543 మంది సభ్యులు 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి లోక్‌సభ,రాష్ట్ర శాసన సభల్లో ఆంగ్లో ఇండియన్‌లకు రిజర్వేషన్లు ఇవ్వబడ్డాయి. కేవలం పది సంవత్సరాలపాటు ఈ రిజర్వేషన్ల ఉనికి అమల్లోఉండాలి. అయితే రాజ్యాంగసవరణల ద్వారా2020 వరకు ఆంగ్లో ఇండియన్ల రిజర్వేషన్లు కొనసాగాయి. చట్ట సవరణ ద్వారా 2020లో ఈ రిజర్వేషన్లను రద్దు చేసారు. దేశంలో ప్రతీ పది సంవత్సరాల కొకసారి జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 2011 వ సంవత్సరంలో దేశంలో జనగణన జరిగింది. 2021లో జరగవలసిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదాపడింది. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశాలున్నాయి. జనగణన ప్రక్రియ సుమారు సంవత్సరం పాటు కొనసాగుతుంది. 2026లో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో సీట్లసంఖ్య పెంచడానికి డీ లిమిటేషన్ కమీషన్ ఏర్పాటు చేయబడుతుందని తెలుస్తున్నది. అనధికార అంచనాల ప్రకారం ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య మరో 300వరకు పెరగవచ్చనే అంచనా ఉంది. డీ లిమిటేషన్ జరిగితే కొన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందనే అభ్యంతరాలతో అప్పట్లో ఇందిరా గాంధీ,వాజ్ పేయ్ ప్రభుత్వాలు డీలిమిటేషన్ ప్రక్రియకు విరామం ప్రకటించాయి.




రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై పడకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా,నియోజకవర్గాల సంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై ప్రభావం చూపకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా, నియోజకవర్గాలసంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. అయితే ఈసంవత్సరం జనగణన ప్రారంభమైతే, 2026లో డీలిమిటేషన్ కమీషన్ ఏర్పాటుచేసే అవకాశముంది. జనాభా ప్రాతిపదికన ప్రస్తుతమున్న 543లోక్‌సభ సీట్ల సంఖ్య753 నుండి 848 వరకు పెరగవచ్చునని ఒక ప్రచారం వ్యాప్తిలో ఉంది. 2023, 2024 అనధికారిక అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల నుండి పెరిగే లోక్‌సభ సీట్ల సంఖ్య ఎలా ఉండబోతుందో స్థూలంగా ఒక నిర్ధారణకు రావచ్చు. జనగణన జరిగే వరకు లోక్‌సభలో ఏఏ రాష్ట్రాలకు ఎన్ని సీట్లు పెరుగుతాయే ఖచ్చితంగా ఒక నిర్ధారణకు రాలేము. కొన్ని అంచనాల ప్రకారందేశంలో అతి పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య 80నుండి 128కి, బీహార్‌లో 40నుండి 70వరకు, రాజస్థాన్‌లో 25నుండి 44 వరకు, మహారాష్ట్రలో 48నుండి 68వరకు, మధ్యప్రదేశ్‌లో 29నుండి 47వరకు లోక్‌సభ సీట్లసంఖ్య పెరగవచ్చుననే అంచనా ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కేవలం మూడుచొప్పున లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, తమిళనాడులో రెండు సీట్లు పెరుగుతాయని, కర్ణాటకలో28నుండి 36కు పెరగవచ్చు.కేరళలో ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 20నుంచి19కి పడిపోయే అవకాశముంది. 2026 నాటికి జనగణన పూర్తయి,ప్రస్తుతమున్న 543 లోక్‌సభ సీట్లను అలాగే ఉంచి, జనాభా ప్రాతిపదికన లోక్‌సభలో సీట్లను కేటాయిస్తే యు.పిలో 11 సీట్లు,బీహార్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 4,రాజస్థాన్‌లో 6సీట్లుపెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలైన ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రస్తుతమున్న సీట్లలో 8సీట్లు కోల్పోవచ్చు. కర్ణాటక, కేరళ రాష్ట్రాలు 2సీట్ల చొప్పు న కోల్పోవచ్చు. జనాభా సంఖ్య ఆధారంగా లోక్‌సభ సీట్లు 848కి పెంచితే యు.పిలో లోక్‌సభ సీట్లు ప్రస్తుతమున్న సీట్ల సంఖ్యకంటే 63 పెరుగుతాయి. బీహార్‌లో 39,మధ్య ప్రదేశ్‌లో 23, రాజస్థాన్‌లో 25,తమిళనాడులో 10,తెలుగు రాష్ట్రాల్లో 12, కర్ణాటకలో 13 సీట్లు పెరిగే అవకాశముంది. లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా ఉంచి, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియచేపట్టినా, తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. సీట్ల సంఖ్యను 848 పెంచినా ఈరాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు పెద్దగా పెరిగేదేమీ లేదు.1991 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్ జరగలేదు. 2001 లో జనగణన జరిగినా లోక్‌సభ సీట్ల సంఖ్యనుపెంచలేదు. మహిళల రిజర్వేషన్ల బిల్లును అమలు చేస్తే 19వ లోక్‌సభలో మహిళా సభ్యుల సంఖ్య181కి పెరగవచ్చు.అధికజనాభాగల ఉత్తరాది రాష్ట్రాలు తక్కువ జనాభా కలిగి, కేంద్రానికి అధికపన్నులు చెల్లిస్తున్న దక్షి ణాది రాష్ట్రాలను కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వాలు చులకనగా చేస్తూ, బడ్జెట్‌లో అరకొర నిధులను కేటాయిస్తున్నదనే అపప్రథ ఇప్పటికే ఉంది. కేంద్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్నా దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదనే భావన ప్రజల్లో నెలకొని ఉన్న నేపథ్యంలో డీలిమిటేషన్ అంశం ఉత్తరాది రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాలమధ్య పెను రాజకీయ వివాదాలకు కారణమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.కేంద్రప్రభుత్వనిర్ణయాలకు అనుగుణంగా దక్షి ణాదిరాష్ట్రాలన్నీ చాలావరకు జనాభాను నియంత్రణలో పెట్టాయి.అక్షరాస్యత విషయంలోను, అవగాహన విషయంలోను,అభివృద్ధిలోను ఉత్తరాది రాష్ట్రాల ను వెనుకకు నెట్టిదక్షిణాది రాష్ట్రాలు స్వాతంత్ర్యానంతరం అనేకరంగాల్లో ముందుకు దూసు కుపోతున్నాయి. ఆదాయం లోను, కేంద్రానికి చెల్లించే పన్నుల్లోను దక్షిణాది రాష్ట్రాలదే సింహభాగం. కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి జనాభాపెరుగుదలను అరికట్టి,దక్షిణాది రాష్ట్రాలు తమకున్న వనరులను సద్వి నియోగంచేసుకుని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి, అభివృద్ధిపరంగా ఉత్తరభారతదేశానికి దక్షిణభారతదేశం ఆదర్శప్రాయంగా నిలిచింది.పలు ఉత్తరాది రాష్ట్రాలు ఈనాటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఉత్తరాది రాష్ట్రాలు ప్రవేశపెట్టలేకపోయాయి.కేంద్రప్రభుత్వం దక్షి ణాది కి నష్టం కలగని రీతిలోసముచిత నిర్ణయం తీసుకోవాలి. ●

# నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడురోజులపాటు మూడురాష్ట్రాల్లో పర్యటిస్తారు. మధ్యప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాల్లో 23నుంచి 25వరకూ ఆయన పర్యటన కొనసాగిస్తారు. మధ్యప్రదేశ్‌లో భాగేశ్వర్‌ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు మోడీ శంకుస్థాపనచేస్తారు. ఇన్వెస్టర్స్ సదస్సును సోమవారం ప్రారంభిస్తారు. అసోంలో జుమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొంటారు. టీ పరిశ్రమ, పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయినసందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అసోం ప్రభుత్వం నిర్వహిస్తోంది. పీఎం పర్యటన వివరాల ప్రకారం 23వ తేదీ మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు భాగే శ్వర్ మెడికల్ సంస్థకు శంకుస్థాపన 24వతేదీ భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును ప్రారంభిస్తారు. 60దేశాలకు సంబంధించిన ప్రతినిదులు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, ఇండియాలోని 300 మందికిపైగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ ఇన్వెస్టర్ల సద స్సులో పాల్గొంటారు. అలాగే బీహార్‌లో 24వ తేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్‌చేరతారు. పిఎంకిసాన్‌స్కీమ్ 19వ విడతను విడుదలచేస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితంచేస్తారు. ప్రధాని 24వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు గౌహతి చేరుకుంటారు. మెఘా ఝుమోయిర్ 2025లో పాల్గొంటారు. ఉదయం 1045 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రా సదస్సులో పాల్గొంటారు. వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు విధాన నిర్ణేతలు పరిశ్రమల నిపుణులు స్టార్టప్స్ విద్యార్థులు ఇతరులు పాల్గొంటారు.

# రాజస్థాన్ సిఎంను హత్య చేస్తామని బెదిరింపులు

**జైపూర్, ఫిబ్రవరి 22:** రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మను హత్యచేస్తామన్న బెదిరింపులు వచ్చాయి. దౌసా జైలులో ఉన్న ఓ ఖైదీ సీఎంను చంపేస్తానంటూ ఫోన్‌ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనితో అప్రమత్తం అయిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. కాగా రింకు అనే వ్యక్తి పలుకేసుల్లో ఖైదీగా దౌసా జైలులో



శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే ఆతడు జైలు నుంచి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసాడు. సీఎంను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు రాష్ట్ర హోంమంత్రి జవహర్‌సింగ్ బేధమ్ తెలిపారు. అప్రమత్తం అయిన పోలీసులు ఈఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. జైలులో ఉన్న ఆతడికి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై దర్యాప్తుచేపట్టినట్లు చెప్పారు. ఈ ఘటనలో జైలులో మరో అధికారి ప్రమేయం ఉన్నట్లుప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి తెలిపారు.



## ప్రపంచ కుబేరుడు మస్క్ కుమారుడి అల్లరి కారణం!

# 145 యేళ్ల డెస్క్‌ను మార్చిన ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇటీవల తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో వీరిద్దరూ మీడియా సమావేశంలో పాల్గొనగా మస్క్ కుమారుడి అల్లరి నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, ఆ చిన్నారి వల్ల ట్రంప్ ఇప్పుడు తన డెస్క్‌ను మార్చుకోవాల్సి వచ్చిందట. ఓవల్ ఆఫీస్‌లో 145 యేళ్ల పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించిన ట్రంప్ దాని స్థానంలో సిఅండ్ఓ డెస్క్‌ను పెట్టించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ట్రూత్ ఖాతాలో పంచుకున్నారు. అయితే, ఇది తాత్కాలిక మార్పేనని ఆయన పేర్కొన్నారు. మస్క్ కుమారుడు ఆ టేబుల్‌పై చేతులు పెట్టడం, రుద్దడం వంటి పనులు చేశాడు. బ్యాక్టీరియా భయంతో అతిశుభ్రతను పాటించే ట్రంప్ చిన్నారి చేష్టలకారణంగానే టేబుల్‌ను మార్చినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ మార్పుపై ట్రంప్‌పోస్ట్ చేస్తూ శ్వేత సౌధం లోని 7డెస్కుల్లో ఏదో ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుంది. ఈ సిఅండ్ఓ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు ఓవల్ ఆఫీస్‌లు వినియోగించారు. ఇప్పటివరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించాం. అది చాలా అత్యవసరం' అని రాసుకొచ్చారు. ఈ రెజల్యూట్ డెస్క్‌ను 1880లో అప్పటి బ్రిటన్‌రాణి క్వీన్ విక్టోరియా, నాటి అమెరికా అధ్యక్షుడు రూథర్‌ఫోర్డ్‌కు కానుకగా ఇచ్చారు. దీని బ్రిటిష్ రాయల్ నేవీలో సేవలందించి వైదొలిగిన హెచ్‌ఎంఎస్ రెజల్యూట్ అనే నౌక చెక్కతో తయారుచేశారు. గతవారం మస్క్ శ్వేత సౌధానికి వచ్చి అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశ మయ్యారు. ఆ సమయంలో కుమారుడు ఎక్స్ ఎఇఎ-12కూడా వెంటే ఉన్నాడు. మస్క్ మీడియాతో మాట్లాడుతుండగా ఈ పిల్లాడు చేసిన అల్లరి అంతా ఇంతాకాదు. తండ్రితలపై ఎక్కికూర్చున్న దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# పోప్ ఫ్రాన్సిస్‌కు న్యుమోనియా

## డ్రగ్‌థెరఫీని మార్చిన రోమ్ వైద్యులు

### ఇప్పటికీ ఆసుపత్రిలోనే క్యాథలిక్ మతపెద్ద



**వాటికన్‌సిటీ, ఫిబ్రవరి 22:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రాన్సిస్‌కు వృద్ధాప్యసమస్యలు పెరగడంతో ఆయన ఆసుపత్రిలోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారు. 88 ఏళ్ల పోప్‌ఫ్రాన్సిస్ వారం రోజులుగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంటే గతవారం రోమ్‌లోని ఆసుపత్రికి తరలించారు. అప్పటినుంచి పోప్ పరిస్థితి ఆందోలనగానే ఉంది. పోప్ ఛాతీని స్కాన్‌చేయగా ఆయన రెండు ఊపిరితిత్తులలో న్యుమోనియా కనిపించిందని ఇందుకు అదనపు చికిత్స అవసరమని తెలిపింది. పోప్ రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను వైద్యులు పరిశీలించారని ఆయన ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడిందని వాటికన్ తెలిపింది. పోప్ ఉత్సాహంగానే ఉన్నారని, చదువుతూ విశ్రాంతి తీసుకుంటూ ప్రార్థనలు చేస్తూ రోజంతా గడిపినట్లు వాటికన్‌సిటీ వివరించింది. న్యుమోనియా వల్ల ఊపిరితిత్తుల్లో మంటను తెస్తుంది. ఛాతీనొప్పికి కారణం అయి శ్వాసను మరింత కష్టతరంచేస్తుందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇటలీప్రధాని జార్జియా మెలోని పోప్‌ను పరామర్శించారు. పోప్ స్పందిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. ఆయనలో హాస్యచతురత తగ్గలేదని మెలోని అన్నారు. పోప్ సత్వరమే కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. పోప్ చాలాకాలంగా బ్రాంకైటిస్ లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. కార్యక్రమాల్లో పోప్ రాసిన ప్రసంగాలను అధికారులు చదివేవారు. 2025 క్యాథలిక్ హోలీ ఇయర్‌కోసం జరిగే పలు కార్యక్రమాలకు పోప్ నాయకత్వం వహించాల్సి ఉంది. 2026 జనవరివరకూ జరగాల్సి ఉంది. పోప్ షెడ్యూలులోని అన్ని పబ్లిక్ ఈవెంట్‌లు ఆదివారం వరకూ రద్దుచేసారు. పోప్ ఆసుపత్రిలోచేరడంతో వైద్యులు ఆయనకు మరోసారి డ్రగ్ థెరపీ మార్చారని వాటికన్‌సిటీ తెలిపింది. 21 ఏళ్ల వయసులో ఉండగానే పోప్‌కు ప్లూరిసీ డెవలప్ అయింది. ఇయనకు 21 ఏళ్లలోనే ఊపిరితిత్తుల్లో కొంతభాగం తొలగిం చారు. అర్జంటీనాకు చెందిన పోప్‌ఫ్రాన్సిస్ గడచిన 12 ఏళ్లనుంచి రోమన్‌క్యాథలిక్ చర్చ్‌కు నేతృత్వం వహిస్తున్నారు. ఇటీవలికాలంలో పోప్ చాలాసార్లు ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో భాగంగానే 2023 మార్చిలో బ్రాంకైటిస్‌తో మూడు రోజులు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది.

# ఉనికిలో లేని శాఖకు పంజాబ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ మంత్రి!

## అక్కడ పాలన ఒక జోక్ అంటూ ఎద్దేవా చేసిన బిజెపి

**చండీగఢ్, ఫిబ్రవరి 22:** ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించారట. ఈ విషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడయింది. దీనిపై బిజెపి తీవ్ర విమర్శలు చేసింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై బిజెపి విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది.

# నాకు విరిగిన సీటిస్తారా?

## ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ఆగ్రహం: క్షమాపణలు చెప్పిన సంస్థ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా పై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మండిపడ్డారు. ఇటీవల భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన సందర్భంలో తనకు విరిగిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని, కానీ అది తన అపోహ మాత్రమేనని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించింది. ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారు అని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టం లేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నరపాటు కూర్చొని ప్రయాణించానని అన్నారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా భగవద్గీతపై ప్రమాణంచేసిన కాష్‌పటేల్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అత్యున్నత దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాష్‌పటేల్ ప్రమాణంచేసారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానంటూ భగవద్గీతపై ప్రమాణం చేసారు. వైట్‌హౌస్ ఆవరణలో ఉన్న ఐసన్‌హోవర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ భవనంలోని ఇండియన్ ట్రీటీ రూమ్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పటేల్ స్నేహితురాలు, ఆయన కుటుంబసభ్యులు హాజరయ్యారు. అమెరికా అటార్నీజనరల్ పామ్ బాండీ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇకపై ఎఫ్‌బిఐ లోపల, వెలుపల జవాబుదారీతనం ఉంటుందని ఆయన అన్నారు. కాష్‌పటేల్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పొగడ్తలతో ముంచెత్తారు. కాష్ కఠినమైన బలమైన వ్యక్తి అని ప్రశంసించారు. ఎఫ్‌బిఐ ఏజెంట్లను ఆయన ఎంతో గౌరవిస్తారని, కాష్‌ను ఎంపికచేయడానికి ఇదికూడా ఒక కారణం అన్నారు. ఈ పదవినిచేపట్టిన అత్యుత్తమ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని వెల్లడించారు. ఆయన నియామకంకోసం చాలా సులువుగా ఏకాభిప్రాయం సాధించగలిగానని తెలిపారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదో డైరెక్టర్‌గా పటేల్‌నియమితులయ్యారు. అమెరికన్‌సెనేట్ ఆయన నియామకాన్ని ఆమోదించింది. పటేల్‌కు అనుకూలంగా 51, వ్యతిరేకంగా 49 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు ఆయనకు వ్యతిరేకంగా ఓట్లువేసారు. పటేల్ అమెరికాలోనిన్యూయార్క్‌లోనిగార్డెన్‌సిటీకి చెందిన వ్యక్తి అయినా ఆయన తల్లితండ్రులు గుజరాత్‌కు చెందినవారు. కాష్ తల్లితండ్రులు తొలుత ఉగాండాకు వెళ్లి అక్కడ జాతివివక్ష కారణంగా కెనడాకు వెళ్లారు. కాష్‌తండ్రి విమానయాన సంస్థ ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. కాష్ పటేల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడనే పేరుంది. కాష్ రిచ్‌మండ్‌యూనివర్సిటీనుంచి హిస్టరీ, క్రిమినల్ జస్టిస్‌లో డిగ్రీపొందారు. పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లానుంచి డిగ్రీకూడా పొందారు. గతంలో అమెరికా అధ్యక్షుడికి డిప్యూటీ అసిస్టెంట్‌గా, ఎన్‌ఎస్‌సిలో ఉగ్రవాద నిరోధక విభాగానికి సీనియర్ డైరెక్టర్‌గా పనిచేసారు.

# లంచం ఇస్తేనే భోజనం పెట్టారు..

## ఉగాండా జైలు కష్టాలు వెల్లడించిన స్విట్జర్లాండ్ వ్యాపారవేత్త కూతురు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** స్విట్జర్లాండ్‌లో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరు గడించిన భారత సంతతికి చెందిన పంకజ్ ఓస్వాల్ కుమార్తె వసుంధర గతేడాది అక్టోబర్‌లో ఉగాండాలో అరెస్టయ్యారు. కిడ్నాప్, హత్య అభియోగాలపై ఆమెను అరెస్టు చేసిన పోలీసులు కొన్నాళ్లపాటు నిర్బంధంలో ఉంచారు. ఆ సమయంలో పోలీసులు తనతో చాలా దారుణంగా వ్యవహరించారని వసుంధర వెల్లడించారు. లంచం ఇస్తేనే తనకు ఆహారం, నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన దాదాపు నాలుగు నెలల తర్వాత తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ రోజు పోలీసులు మా ఇంటికి వచ్చి వారెంట్ లేకుండా సోదాలు చేశారు. సెర్చ్ వారెంట్ అడిగితే ఇది యూరప్ కాదంటూ ఇష్టానుసారంగా మాట్లాడారు. ఇంటర్‌పోల్ డైరెక్టర్‌ను కలవాలంటూ బలవంతంగా నన్ను బయటకు తీసుకొచ్చారు. ఓ పురుష అధికారి నన్ను లాక్కెళ్లి వ్యాన్‌లో పడేశారు. ఆ తర్వాత అయిదు రోజుల పాటు నిర్బంధించారు. అనంతరం మరో రెండు వారాలు జైలుకు పంపించారు. ఆ సమయంలో నా ప్రాథమిక హక్కులకు తీవ్రంగా భంగం కలిగించారు. స్నానం చేయనివ్వలేదు. తిండి పెట్టలేదు. కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదు. నాకు భోజనం, ఇతర కనీస సౌకర్యాలు కల్పించేందుకు నా తల్లి దండ్రులు పోలీసులకు లంచం ఇవ్వాల్సి వచ్చింది. ఒక దశలో నన్ను వాష్‌రూమ్‌కు కూడా వెళ్లనివ్వలేదు. క్రిమినల్ లాయర్‌ను అనుమతించకుండానే బలవంతంగా నాతో వాంగ్మూలం రాయించుకున్నారు.

# మరో ఆరుగురు బందీల విడుదలకు హమాస్ సిద్ధం

## వారిలో ఇద్దరు రెడ్‌క్రాస్ సంస్థ అధికారులకు అప్పగింత




**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 22:** గాజాలో శాంతి స్థాపన కోసం ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దీంతో 15 నెలలకుపైగా జరుగుతున్న భీకర పోరాటాన్ని పక్కనపెట్టి.. బందీలను, ఖైదీలను విడుదల ప్రక్రియను ప్రారంభించాయి. హమాస్ తమ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడతల వారీగా విడుదల చేస్తోంది. తాజాగా మరో ఆరుగురికి విముక్తి కల్పించేందుకు సిద్ధమైంది. ఆ ఆరుగురు బందీల వివరాలిలా ఉన్నాయి. ఎలియా కోహెన్, ఒమెర్ షెమ్‌టోవ్, ఒమెర్ వెంకెర్ట్, హిషం అల్ సయీద్, టాల్ షోహమ్, అవెరు మెంగిస్తు. కాగా, వారిలో ఇద్దరు ఇజ్రాయెలీ బందీలను రెడ్‌క్రాస్ వారికి హమాస్ అప్పగించింది. రెడ్‌క్రాస్ అధికారులకు అప్పగించే ముందు టాల్ షోహమ్, అవెరు మెంగిస్తులను చూపించారు. అయితే, వారిని ఎప్పుడు బయటకు పంపిస్తారన్న దానిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు.

**ఆ మృతదేహం ఆమెదే:** మరోవైపు.. ఇటీవల హమాస్ పంపించిన ఒక మృతదేహం తమ దేశానికి చెందిన మహిళది కాదని ఇజ్రాయెల్ ఆరోపించింది. దీనిపై తీవ్రదుమారం రేగింది. అయితే, ఆ మృతదేహం తమ కుమార్తెదేనంటూ మృతురాలి కుటుంబం తాజాగా ధ్రువీకరించడం గమనార్హం. షిరిబిబాస్ అనే మహిళ, తన ఇద్దరు చిన్నారులు హమాస్ చెరలో ఇన్నాళ్లూ బందీగా ఉన్నారు. యుద్ధం కారణంగా మహిళతోపాటు చిన్నారులు కూడా మృతి చెందారు. ఇటీవల ఆమె మృతదేహాన్ని ఇజ్రాయెల్‌కు పంపించారు. అయితే, అది అసలు తమ దేశ పౌరురాలిది కాదని.. ఫోరెన్సిక్ అధికారులు ధ్రువీకరించారని ఇజ్రాయెల్ తెలిపింది. నిజానికి అది పాలస్తీనాకు చెందిన మహిళ శవంగా గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన తప్పిదానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు.

**దీనిపై స్పందించిన హమాస్:** బందీలు ఉన్న ప్రాంతంపై ఐడీఎఫ్ దాడులు చేయడంతో చనిపోయిన వారి మృతదేహాలు చెల్లాచెదుర్యాయని దాని వల్లే అవశేషాలు కలిసిపోయి ఉండొచ్చంటూ వ్యాఖ్యానించింది. అయినప్పటికీ దీనిపై మరోసారి సమీక్ష జరుపుతామని తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో షిరి బిబాస్ కుటుంబం స్పందిస్తూ అది ఆమె మృతదేహమేనని తెలిపింది.

# మ్యాచ్ మాదే.. దేశమూ మాదే

## డొనాల్డ్ ట్రంప్‌కు కెనడా పిఎం ట్రూడో చురక





**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి పొరుగు దేశం కెనడాతో కయ్యానికి కాలుదువ్వుతున్న సంగతి విదితమే. ఆ దేశంపై సుంకాలతో విరుచుకుపడటంతోపాటు కెనడాను 51వ అమెరికా రాష్ట్రంగా అభివర్ణిస్తూ వివాదానికి తెర లేపారు. ఈ పరిణామాల వేళ తాజాగా రెండు దేశాల మధ్య ఓ మ్యాచ్ జరిగింది. అందులో తమ దేశ జట్టు నెగ్గడంతో అమెరికా అధ్యక్షుడిపై ట్రూడో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బోస్టన్ వేదికగా 4 నేషన్స్ ఫేస్-ఆఫ్ ఐస్ హాకీ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో అమెరికా-కెనడా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు ముందు ట్రంప్ దీనిపై స్పందిస్తూ 'త్వరలోనే మన 51వ రాష్ట్రంగా మారే కెనడాపై గ్రేట్ అమెరికా హాకీ జట్టు విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నా' అని రాసుకొచ్చారు. అయితే, ఫైనల్ పోరులో కెనడా చేతిలో అగ్రరాజ్య జట్టు ఓటమి పాలైంది. దీంతో ట్రంప్ వ్యాఖ్యలకు ట్రూడో దీటుగా బదులి చ్చారు. మ్యాచ్ అనంతరం తన ఎక్స్ ఖాతాలో 'మీరు మా దేశాన్ని తీసుకోలేరు.. మా గేమ్‌ను తీసుకోలేరు' అని కౌంటర్ ఇచ్చారు.

కెనడాపై అధిక సుంకాలు విధిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం నుంచే హెచ్చరిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతానని అన్నారు. అంతేగాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడాను చేర్చుకుంటానని హెచ్చరించారు. ఈ క్రమంలోనే 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కెనడాపై 25 శాతం సుంకాలను విధించారు. ఫిబ్రవరి 1 నుంచి అమ లులోకి వస్తాయని తెలిపారు. దీనికి ప్రతిగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై తాము కూడా 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. తర్వాత ఇద్దరి మధ్య చర్చలు జరగడంతో ప్రతిపాదిత టారిఫ్‌లను కనీసం 30 రోజులపాటు నిలిపి వేసేందుకు అంగీకారం కుదిరింది.



# రేపు కొలువుదీరనున్న ఢిల్లీ కొత్త అసెంబ్లీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీలో కొత్తప్రభుత్వం ప్రమాణంచేసిన తర్వాత కొత్త అసెంబ్లీ తొలిసారి ఈనెల 24వ తేదీ సమావేశం అవుతోంది. సమావేశాలుప్రారంభంకాగానే ముందుప్రొటెమ్ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలనుంచి కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారాలు జరుగుతాయి. ఆ తర్వాత లంచ్ బ్రేక్ ఉంటుంది. తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్‌ను ఎన్నుకుంటారు. సమావేశాల రెండోరోజు 25న అసెంబ్లీలో లెఫ్టినెంట్‌గవర్నర్ వికె సక్సేనా ప్రసంగిస్తారు. గవర్నర్‌ప్రసంగం ముగియగానే ప్రభుత్వం కాగ్ నివేదికను అసెంబ్లీలోప్రవేశపెడుతుంది. మూడోరోజు 27వ తేదీ ఉదయం నుంచి గవర్నర్‌ప్రసంగంపై చర్చ జరుగుతుంది. చర్చ ముగిసిన తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. తర్వాత అసెంబ్లీ సమావేశాలనునిరవదికంగా వాయిదావేస్తారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీస్థానాల్లో బిజెపి 48స్థానాలుగెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఆప్ కేవలం 22 స్థానాలు మాత్రమే గెలిచి ప్రతిపక్షానికే పరిమితం అయింది.


# 20యేళ్ల క్రితమే వచ్చి ఉంటే మరోలా ఉండేది!

## ఎంఎన్‌ఎం అధినేత కమల్ హాసన్



**చెన్నై, ఫిబ్రవరి 22:** రెండుదశాబ్దాలుముందే రాజకీయ ప్రవేశంచేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నటుడు మక్కల్ నీది మెయ్యం అధినేత కమల్‌హాసన్ అన్నారు. రాజకీయంగా తానెంతో ఉన్నతస్థానంలో ఉండేవాడినన్నారు అప్పట్లో రాజకీయాల్లోకి రాకుండా వెనుకంజవేయటమే తన మొదటి ఓటమి అని అన్నారు. తనపార్టీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఆళ్వార్‌పేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేసారు. తన రాజకీయ పయనంలో అభిమానులు వేరు, ఓటర్లువేరు అనే విషయాన్ని గ్రహించానన్నారు. పార్టీకి చివరి ఓటరు ఉన్నంతవరకూ తమ పార్టీ సేవలు కొనసాగిస్తామన్నారు. 20 ఏళ్లక్రితం తాను రాజకీయ ప్రవేశం చేసి ఉండాలని అప్పట్లో తగునిర్ణయం తీసుకుని ఉంటే తాను రాజకీయాల్లో ఉన్నతస్థితిలో ఉండేవాడినని కమల్‌హాసన్ అన్నారు. ఇక తమిళభాషపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరినీ సమైక్యపరిచేది తమిళభాషేనని తాను ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకు పోతుండటానికి కారణం తమిళ ప్రజలేనని కమల్ చెప్పారు. ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన తమిళ భాషను ఎవరూ కిందకు దించలేరని అన్నారు. అలాగే ఈ ఏడాదిపార్లమెంటులో తొలిసారి పార్టీ వాణి వినిపించనున్నదన్నారు. తమిళనాడులోని కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ముందుచేసుకున్న ఒప్పందం ప్రకారం అధికార డిఎంకె కమల్‌పార్టీకి రెండు ఎంపిస్థానాలు కేటాయించనున్నది. కమల్‌హాసన్‌తోపాటు ఆయన పార్టీకి చెందిన మరోవ్యక్తి రాజ్యసభకు వెళ్లనున్నారు. వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీలోకూడా పార్టీ సభ్యులు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారు. పార్టీ శ్రేణులంతా తోచినట్లుగా ప్రజలకు సేవచేయాలని అప్పుడేపార్టీకి బంగారుభవిష్యత్తు ఉంటుందని కమల్‌హాసన్ అన్నారు.

# ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శిగా శక్తికాంతదాస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంతదాస్ నియమితులయ్యారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఈమేరకు నోటిఫికేషన్ విడుదలచేసింది. శక్తికాంతదాస్ పదవీకాలం నరేంద్రమోడీ ప్రధానిగా ఉన్నంతవరకూ లేదంటే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ ఏది ముందైతే అప్పటివరకూ ఉంటుందని కేంద్ర కేబినెట్ నియామకాలకమిటీ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. శక్తికాంతదాస్ గతంలో ఆర్థికశాఖలో కూడాపనిచేసారు. అనంతరం ఆయన్ను ఆర్‌బిఐ గవర్నర్‌గా ఎన్డీయే ప్రభుత్వం నియమించింది. పదవీవిరమణ తర్వాత ఆయనకు మళ్లీ పీఎంఒలో కీలక పోస్టు లభించింది. అదేవిధంగా నీతి ఆయోగ్ సిఇఒ బివి ఆర్‌సుబ్రహ్మణ్యం పదవీకాలం కూడా ఒక ఏడాదిపాటు పొడిగిం చారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం 2025 ఫిబ్రవరి24తోముగు స్తుండగా ఈ పొడిగింపువల్ల ఆయన2026 ఫిబ్రవరి 24వరకూ కొనసాగుతారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన సుబ్రహ్మణ్యం 1987 బ్యాచ్‌కు చెందిన అధికారి రెండేళ్ల పదవీకాలానికి ఆయనను 2023 ఫిబ్రవరిలో నీతి ఆయోగ్ సిఇఒగా నియమించారు.

# దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు - వివరాలు వెల్లడించిన డీఎస్పీ విశ్వన్యాద్



**తణుకు, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త):**
రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లలో వాహనాల కోసం ఎదురుచూస్తున్న వారిని నమ్మించి బైక్‌లపై లిఫ్టులు ఇస్తామని ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతాలకు తీసికెళ్లి వారిని ఆయుధాలతో చంపేస్తామని బెదిరించి వారి వద్ద నగదు, బంగారం, సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను శనివారం తణుకు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం తణుకు రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వన్యాద్ వివరాలు వెల్లడించారు. తణుకు మండలం పైడిపర్రుకు చెందిన ఏలూరి ప్రేమ్‌కుమార్, కాపా సుభాకర్‌లను అరెస్టు చేసి వారి వద్ద రూ. 2.87 లక్షల విలువైన 41 గ్రాముల బంగారం, 2 సెల్‌ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ విశ్వన్యాద్ వెల్లడించారు. ఈ సమావేశంలో తణుకు రూరల్ సీఐ బి.కృష్ణకుమార్, రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి ,సంక్షేమం....

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం గెలుపు చారిత్రాత్మక అవసరం-మంత్రి రామానాయుడు



**ప్రభాతవార్త... పాలకొల్లు :**
రాష్ట్ర భవిష్యత్తుతో పాటు భావితరాలు, భవిష్యత్ తరాల కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల మేలు కలయికను సమర్థించేందుకు ఎమ్మెల్సీ గెలుపు చారిత్రాత్మక అవసరమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపును కోరుతూ స్థానిక ఆదిత్య విద్యాసంస్థల కళాశాలలో గ్రాడ్యుయేట్లను కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్. వి. రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, టిడిపి పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాజశేఖర్ గెలుపుకు మొదట ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కోరారు. గత జగన్ ఐదేళ్ల రాక్షస, నియంతృత్వ, కక్షలు, వేధింపులు వంటి పాలన నుంచి విముక్తి పొంది నేడు చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రం పరుగులు పెడుతుందన్నారు. ప్రధానంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పునర్నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల, రైల్వే జోన్ వంటివి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతున్నాయి అన్నారు. మరోపక్క వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెంచిన పెన్షన్ సొమ్ముతోపాటు అన్న క్యాంటీన్ లో పునరుద్ధరణ, మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితం, ప్రతినెల ఒకటో తేదీన జీతాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు డీఎస్సీ పై తొలి సంతకం చేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ నియమకాలు చేపడతామని లోకేష్ తెలిపినట్లు చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరానికి ముందుగానే తల్లికి వందనం అమలు చెయ్యబోతున్నామన్నారు. ఈ మే నెల నుండి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు పెట్టుబడి సాయంగా అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే మళ్లీ జగన్ రాడనే గ్యారెంటీ ఇవ్వమని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారని చెప్పారు. ప్రతిపక్షంగా గుర్తిస్తేనే అసెంబ్లీకి వస్తానంటే అది ప్రజలు ఇచ్చేది తప్ప, కోర్టులు, స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. చిన్న పిల్లవాడు ఒక చాక్లెట్ అడిగినట్లుగా ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే అసెంబ్లీకి రాను అంటున్న జగన్ ప్రజాస్వామ్యంలో అనర్హుడని మంత్రి రామానాయుడు తెలిపారు. నాడు జగన్ ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన ఉద్యోగుల బకాయిలు, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు,ధాన్యం బకాయిలు , కాంట్రాక్టర్లు బకాయిలు నేడు చంద్రబాబు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పొట్నూరి శ్రీనివాస్, జగ్గురోతు రాంబాబు, ధనాన్ని సూర్య ప్రకాష్, వట్టం గణేష్, కొండ ప్రసాద్, విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలనే లక్ష్యంగా పెట్టుకోవాలి

- రైతులను సైనికులను ఎప్పుడూ గౌరవించాలి
- మన సంస్కృతే... మన సంస్కారం
- న్యాయమూర్తి గంగరాజు

**ప్రభాతవార్త నరసాపురం :**
ఉన్నత లక్ష్యాలు ఉంటే సరిపోదని అందుకు తగ్గ పరిశ్రమ కృషి పట్టుదల అవసరం అని తల్లిదండ్రులను గౌరవిస్తూ గురువు పట్ల భయభక్తులతో ఉంటూ అలవర్చుకున్న విద్యను ఉన్నత శిఖరాలకు వెళ్లేలా మలుచుకున్నప్పుడే కన్న కలలు నెరవేరతాయని కన్నవారికి సంతృప్తిని కలిగిస్తాయని నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి జి గంగరాజు అన్నారు. స్థానిక సూర్య కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రైతులను సైనికులను గౌరవించాలని వారే దేశానికి రెండు కళ్ళు వంటి వారన్నారు. మన సంస్కృతి మన సంస్కారాన్ని నేర్పించిందని అందుకే చక్కటి నాగరికతలో ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. విద్యార్థి లోకం చుట్టూ పేరుకు పోతున్న విష వలయాలను ఛదించుకుంటూ ముందుకు వెళితేనే విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించగలడని పట్టుదల కటోర పరిశ్రమ ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. మంచి పుస్తక పఠనం మస్తిష్కానికి మేలు చేస్తుందని విజ్ఞానాన్ని పెంచుతుంది అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సమాజం గౌరవించే స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మజీ అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి గంగరాజుల ప్రతి ఒక్కరూ స్ఫూర్తివంతంగా ముందడుగు వేయాలని అభిలషించారు. తమ విద్యాసంస్థల్లో చదువుకున్న వారు వేలాదిమంది నేడు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఆ చిన్న స్థాయిలో ఉండడం గర్వకారణం అన్నారు. ఏ పోటీ పరీక్షల్లోనూ సూర్య విద్యార్థులు ఏ సంస్థతోనూ తీసిపోని విధంగా క్రాంతి దర్శుల్లా ముందుకు వెళ్లడం గర్వకారణం అన్నారు. కళాశాల చైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ మాట్లాడారు.



ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్ర రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డా. ఏ అర్ ఎస్ కుమార్, డా కసా జానకి రామ్, డా MD. ఫాజిల్, డా అర్ సతీష్, డిగ్రీ ప్రిన్సిపాల్ పులపర్తి పుల్లారావు, జూనియర్ కలశాల ప్రిన్సిపాల్ ఉండమట్ల లక్ష్మీకాంత్, డిగ్రీ అకాడమిక్ ప్రిన్సిపాల్ తుంపుడి గుప్తా మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గున్నారు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి గంగరాజును కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు.

# బాబోయ్!కరెంటు కోతలు! ప్రజల కష్టాలు మొదలు

**వేలేరుపాడు, ప్రభాత వార్త :**
వేసవికాలం మొదలుకాకుండానే ప్రజలకు కరెంటు కోతలు బెంబేలెత్తిస్తున్నాయి. ఉక్కపోతలు వేడి తీవ్రతతో కరెంటు కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పోయిన కరెంటు ఎప్పుడు తిరిగి వస్తుందో వచ్చిన గాని అది ఎంతవరకు ఉంటుందో అర్థంకాక తలలు పటుకుంటున్నారు. ఇంకా వస్తది ఇంకా వస్తదని గంటల తరబడి ఎదురు చూస్తూ విసుగు చెందుతున్నారు. గత సంవత్సరంలో ఇలాగే కరెంటు కోతలు వల్ల ప్రజలు



ఇబ్బందులకు గురయ్యారు. లోవోల్టేజ్ వలన ఫ్యాన్లు పనిచేయక, కూలర్లు పనిచేయక చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇలా కరెంటు పోతూ ఉండటం చేత పోయిన సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా నానా ఇబ్బందులు పడాల్సివస్తుందేమో అని తలుచుకొని కూటమి ప్రభుత్వంలోనైనా కరెంటు కోతలు! లోవోల్టేజ్ సమస్యలు!ప్రజల కష్టాలు!తీరేనా అంటూ వాపోయారు. "బాబోయ్ కరెంటు కష్టాలు" అంటూ నిట్టూర్చారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

**ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఎమ్మెల్యే బడేటి చంటి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి శనివారం ఏలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు సీ.ఆర్.రెడ్డి విద్యాసంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించి ఓట్ల అభ్యర్థించారు. అనంతరం ఏలూరులోని అతిధి హెూటల్ లో ఏ.పీ.పీ.యూ.ఎస్.ఎం.ఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యావంతుల సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు ఆచంట సునీతతో కలసి ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా 8 నెలల కాలంలో రాష్ట్రానికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని ఎంపీ వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. అనంతరం నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ



చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే బడేటి చంటి, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్, పరిశీలకురాలు ఆచంట సునీత, తదితరులు మాట్లాడారు.

# కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను, నిరుద్యోగులను ఎప్పుడూ గౌరవిస్తుంది

**చింతలపూడి... ప్రభాత వార్త :**
చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్,ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ల ఆదేశాల మేరకు చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో చింతలపూడిలోని హైస్కూల్స్, ప్రవేట్ డిగ్రీ కాలేజీలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ కాలేజీ లలో ఉన్న పట్టబద్రులను కలిసి ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాభత్తుల రాజశేఖరంకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు ఉపాధ్యాయులు మద్దతుగా నిలవాలని మంచి వ్యక్తిని శాసనమండలిలోకి పంపితే ప్రజలకు మేలు జరుగుతుందని టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం పేర్కొన్నారు.ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, లెక్చరర్స్ కలిసి కూటమి పార్టీల తరపున ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలిపించాలని అనీష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గుమ్మిశెట్టి భారతి, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు పొదిలి రాయప్ప, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడిదేసి ఏసు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టోకూరి ఏబు, నాయకులు గంట నాగభూషణం తదితరులు



పాల్గొన్నారు

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## చాక్లెట్లు తిని విద్యార్థినిలకు అస్వస్థత -సుంకొల్లులో విషాదం

నూజివీడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:చాక్లెట్లు తిని పదిమందికి పై విద్యార్థినీలు అస్వస్థకు గురైన సంఘటన నూజివీడు మండలం సుంకొల్లు గ్రామంలో శుక్రవారం జరిగింది. తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం నూజివీడు మండలం సుంకొల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో చాక్లెట్లు తిని విద్యార్థినీలు అస్వస్థత కు గురికాగా వారు నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి మెరుగైన వైద్య చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఏ విధమైన ప్రాణాపాయ స్థితి లేదని పరిస్థితి నిలకడగా ఉందన్నారు.



# ఇద్దరు దొంగలు పై కేసు నమోదు

## చోరీ సొత్తు స్వాధీనం

**పోడూరు, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త:**
పెనుగొండ సర్కిల్ పోలీసులు ఇద్దరు దొంగలపై కేసు నమోదు చేసి రూ. 25.00 లక్షల విలువ గల సొత్తును రికవరీ చేశారు. వివరాలు ప్రకారం పెనుగొండ గ్రామానికి చెందిన గుబ్బల లక్ష్మీనారాయణ ఇంట్లో ఈ నెల 21వ తేదీ రాత్రి సమయంలో చోరీ చోటు చేసుకుంది. ఈ క్రమంలో లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది నేపథ్యంలో పెనుగొండకు చెందిన కోసూరి పోతురాజు, బండారు గణేష్ (జువైనల్) ఇద్దరు దొంగలను గుర్తించారు. వీరిలో పోతురాజుల అరెస్టు చేయగా, బండారు గణేష్ పరారీలో ఉన్నాడు. అరెస్టు కాబడిన పోతురాజుని విచారించి 49 కాసుల బంగారాన్ని, బంగారం విలువ రూ. 25.00 లక్షలు సొత్తు ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును పెనుగొండ సీఐ రాయుడు విజయ్ కుమార్ సారథ్యంలో పెనుగొండ ఎస్సై కే గంగాధర్ రావు, పెనుమంట్ర ఎస్సై కే స్వామి,




ఆచంట ఎస్సై కెవి రమణ, సిబ్బంది కేసును చాకచక్యంగా చేదించారు. వీరంతా ఎస్పి నుండి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా పెనుగొండ రాయుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను వెంటనే చేదించవచ్చని తెలిపారు.

# 24, 25అడ్వకేట్ నిరసన

**నరసాపురం ప్రభాతవార్త :**
రాష్ట్రంలో పలు బారు అసోసియేషన్లు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వకేట్ బిల్లును నిరసిస్తూ రెండు రోజులపాటు విధులకు హాజరు కాలేమని తెలిపారు. కోర్టు పనులకు బాయ్ కట్టు ప్రకటించారు. నరసాపురం లో కూడా 24, 25 తేదీల్లో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ ప్రధాన కార్యదర్శి రంప పుల్లాజీ తెలిపారు. దీంతో వసుగా మూడు రోజులు పాటు కోర్టు పనులకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ నెల 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సెలవు ఉంది.


# భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:**
మండలంలోని గుర్వాయిగూడెం లోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయానికి శనివారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి,స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. శ్రీ స్వామివారి ధర్శనంకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ పర్యవేక్షకులు జువ్వాది కృష్ణ,కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారని కార్య నిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.



# అసత్య ప్రచారాలపై పోలీసులకు ఫిర్యాదు

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:**
వాట్సాప్ లో అసత్య ప్రచారాలపైన జంగారెడ్డిగూడెం పోలీసు స్టేషన్ లో శనివారం జర్నలిస్టుల యూనియన్ వారు ఎస్ ఐ జాబీర్ కు ఫిర్యాదు చేశారు.ఏలూరు స్పా సెంటర్ వ్యవహారంలో నిందితులతో కలిసి వ్యవహరిస్తున్నారని నిరాధార ప్రచారం నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్ పి శివ కిషోర్ ప్రతాప్ కుమార్ కు ఎన్ టి వి స్టాఫ్ రిపోర్టర్ ఫిర్యాదు చేశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎస్టీవీ రిపోర్టర్ నాగరాజు, సాక్షి రిపోర్టర్ కంచర్ల శ్రీనివాస్



,బిగ్ టీవీ బి.మోహన్ ఎలక్ట్రానిక్ మరియు ప్రెసిడెంట్ దుర్గ ,ఆర్ టి వి రిపోర్టర్ సత్య, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలి

**టి నర్సాపురం, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త:**
మండలంలోని బొరంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి నర్సాపురం పోలీసుల శనివారం బాలికలకు శనివారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జయబాబు మాట్లాడుతూ పిల్లలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫేక్ లోని యాప్స్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్థిక నేరాలు జరగకుండా చూడా చూసుకోవాలన్నారు. జాగ్రత్త పడాలన్నారు దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్స్ ప్రతి ఒక్క బాల బాలికలు తెలుసుకోవాలన్నారు 1930 ,112, 10 98 నంబర్స్ కు ఫోన్ చేసి తెలపవచ్చుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభయ టీము పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపిలోకి 50 మంది వైఎస్ఆర్సిపి యువత చేరిక

**ద్వారకా తిరుమల ప్రభాతవార్త:**
మండలం లోని పి కన్నాపురం గ్రామానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్సిపి యువత,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సమక్షం లో శనివారం నల్లజర్ల లో పార్టీ కార్యాలయం లో తెలుగుదేశంపార్టీ లో జాయిన్ అయ్యారు.వారికి ఎంఎల్ఏ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్య క్రమం లో మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్య,మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్,గ్రామపార్టీ అధ్యక్షులు కూరపాటి రమేష్,బాదిన వండు,శివ,బత్తిన శ్రీను, శ్యామ్,తుంగ శివ,అంబటి ఏడుకొండలు,సత్తిబాబుత దితరులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించాలి

**ద్వారకా తిరుమల ప్రభాతవార్త :**
మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం ఉదయం మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ పోలిన శ్రీను గ్రామ సచివాలయ ఉద్యోగులను కలిసి రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# స్వామి మైత్రేయ జీవన వికాస శిక్షణ

ఏలూరు టౌన్,ఫిబ్రవరి 22, ప్రభాత వార్త: మన నిత్యజీవితంలో ధ్యానం చాలా ప్రాధాన్యమైనదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రాచీన భారతీయ ఆధ్యాత్మిక, యోగ, ధ్యానం గురుపరంపర లో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన స్వామి మైత్రేయ అన్నారు. శనివారం ఏలూరు గోసంరక్షణ సమితిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహనం,కరుణ వంటి గుణాలు ధ్యాన సాధన ద్వారా అలవడతాయ న్నారు. ధ్యాన యోగ సాధన ల ద్వారా ఆరోగ్యం పట్ల అవగాహన ఏర్పడి మానవుడు పరిపూర్ణం గా అనారోగ్య రహిత జీవిత మాధుర్యాన్ని పొందగలడన్నారు.స్వామి మైత్రేయ గారి జీవన వికాస శిక్షణ కార్యక్రమాన్ని ఏలూరు లో ప్రేమాలయం అనుబంధ సంస్థ 'సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ 'ఏర్పాటు చేసింది. ఈ నెల 23 వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఏలూరులోని పెరుగుచెట్టు సెంటర్ లోని పి.ఎస్.ఆర్.కన్వెనషన్ సెంటర్ లో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు, ఆరోగ్యాభిలాషులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ప్రేమాలయం నిర్వాహక కమిటీ అధ్యక్షులు వెంకటేష్ గురూజీ వివరించారు. ఈ నెల 24 వ తేదీ నుంచి మార్చి 5



వ తేదీ వరకూ ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఉదయం 6 గంటల నుండి 9గంటల వరకూ పి ఎస్సార్ కన్వెన్షన్ సెంటర్ లోనూ, సాయంత్రం 5గంటల నుంచి 8గంటల వరకూ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ కాన్ఫరెన్స్ హాలులోనూ ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ :జిల్లా జడ్జి సోమశేఖర్

భీమవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి నెల 8వ తేదీన భీమవరం కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం ఎ సోమశేఖర్ అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు, చెక్కు బాకీ కేసులు, మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులు, మనోవర్తి కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్, బి ఎస్ ఎన్ ఎల్ మొండి బాకీ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చని అన్నారు. సివిల్ కేసులు రాజీ చేసుకుంటే అప్పటికే కట్టిన కోర్టు ఫీజు వాపసు వస్తుందన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం ఏ కోర్టు కేసులు ఆ కోర్టులోనే రాజీ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేసుకొనుటకు ఈ జాతీయ లోక్ అదాలత్ చక్కటి



అవకాశమన్నారు. ప్రతిరోజూ ప్రీ లోక్ అదాలత్ సిట్టింగులు ఏర్పాటు చేసి ఇరు పార్టీలకు కౌన్సిలింగ్ ఇప్పించి కేసులను రాజీ చేస్తున్నా మన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ అంతిమ తీర్పు కాబట్టి అప్పీలు చేసుకునే అవకాశం కూడా లేదన్నారు. రాజీ మార్గం రాజ మార్గం కాబట్టి కక్షిదారులు ఇటువంటి చక్కటి అవకాశాన్ని వినియోగించుకుని కోర్టుల్లో ఏళ్ళ తరబడి పెండింగ్ ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్ కు రప్పించుకుని రాజీ చేసుకోవడం ద్వారా తమ విలువైన సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవలసిందిగా న్యాయమూర్తి విజ్ఞప్తి చేసారు. న్యాయవాదులను, పోలీసు అధికారులను జాతీయ లోక్ అదాలత్ పై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కుటమి నాయకులు.



లింగపాలెం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.......ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి శ్రీ పేరా భక్తుల రాజశేఖరం గారి గెలుపును కోరుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధర్మాజీగూడెం గ్రామంలోని స్కూల్లో కాలేజీలు మరియు ప్రభుత్వ కార్యాలయాలు లో ఉన్న ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొనడం జరిగినది

# మోటార్ సైకిళ్ళు దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

పోడూరు, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: మోటార్ సైకిళ్ళు దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు పశ్చిమ పోలీసులు తెలిపారు. వివరాలు ప్రకారం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన కారేపల్లి ఏసురత్నం పాలకొల్లు రూరల్, పెనుమంట్ర మరియు పోడూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ళి మోటారు సైకిళ్ళను దొంగతనం చేసినట్లు చెప్పగా అతని వద్ద నుండి చోరీకి గురైన మోటారు సైకిళ్ళను రికవరీ చేయడం జరిగింది. అరెస్టు కాబడిన కారేపల్లి ఏసురత్నం పై అంతకు ముందు నరసాపురం టౌన్, నరసాపురం రూరల్, పాలకొల్లు టౌన్, భీమవరం 2-టౌన్, అత్తిలి మరియు మొగల్తూరు పోలీస్ స్టేషన్ల లో 10 మోటారు సైకిల్ దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చా కచాక్యంగా వ్యవహరించి, నిందితుడిని పట్టుకున్న పాలకొల్లు రూరల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, పాలకొల్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్, బి. సురేంద్ర



కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ళు బి బాలాజీ, కె ప్రసాద్ బాబు, బి.వెంకటేశ్వరరావు జిల్లా ఎస్పీ అభినందించారు.

# పంట కాలువ కాలుష్యం పై న్యాయమూర్తుల స్పందన

భీమవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : డి ఎన్ ఆర్ కాలేజీ రోడ్డును ఆనుకుని ప్రవహిస్తున్న పంట కాలువలో ప్లాస్టిక్ కవర్లు, ఆహార వ్యర్థాలు, చెత్త పదార్థాలు వేసి కాలువను అపరిశుభ్ర పరుస్తున్నందున దానిని నివారించుటకు తీసుకోవలసిన చర్యల గురించి స్థానిక మునిసిపల్ కమీషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో శనివారం 3 వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ .బి .లక్ష్మి నారాయణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పంట కాలువ నీరు క్రింది గ్రామాలకు త్రాగు నీరు అయినందున, నీటిని అపరిశు



భ్రం చేస్తే ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. నీటిలో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అర్థమయ్యే పద్దతుల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించడం, ర్యాలీ నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు స్పందిస్తూ తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుని నెల రోజుల్లో నివేదికను అందజేస్తామన్నారు.

# కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థికే మీ మొదటి ప్రాధాన్యత ఇవ్వండి.



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 22: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల్లో కూటమి పార్టీ ఆధ్వర్యంలో బలపరిచిన పెర బత్తుల రాజశేఖర్ కు తమ విలువైన ఓటును వేసి గెలిపించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘూలాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, బాలుర ఉన్నత పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల టీచర్ల వద్ద ఆమె శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘులాదేవి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పేర బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఆమె కోరారు. తమకు ఏ సమస్యలు ఉన్నా తన ద్వారా వాటిని పరిష్కరించడానికి ముందుంటానని ఆమె తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఎమ్మెల్సీ కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులకు వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన తర్వాత ఓటు వేయాలంటే మొదటి గుర్తు అయినటువంటి పేర బత్తుల రాజశేఖర్ కు ఒకటి అంకె వేసి అఖండ మెజారిటీతో ఆయనను గెలిపించాలని అభివృద్ధికి తమ వంతు కృషి తమ విలువైన ఓటేనని ఆమె పేర్కొన్నారు. ఈమె వెంట కొత్త రమ , పార్టీ నాయకులు ఉన్నారు.

# రీ సర్వే సక్రమంగా నిర్వహించండి

## - సబ్ కలెక్టర్ స్మరణ రాజ్



చాట్రాయి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : రీ సర్వే సక్రమంగా పటిష్టంగా నిర్వహించాలని నూజివీడు సబ్ కలెక్టర్ స్వరణ్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం చాట్రాయి తాహసిల్దార్ కార్యాలయంలో చిన్నంపేట గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని చిన్నంపేటలో రీ సర్వే చేస్తున్నందున ఎటువంటి తప్పులు తడకలు లేకుండా రికార్డు తయారు చేయాలని చెప్పారు. గతంలో జరిగిన తప్పులు ఎవరైనా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సరిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ రీసర్వే వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు చెన్నంపేట గ్రామంలో రి సర్వే ఎంతవరకు వచ్చిందని విషయంపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా చాట్రాయి తాహసిల్దార్ కార్యాలయానికి కొత్తగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతులు సబ్ కలెక్టర్ ను కలిశారు. గతంలో రీ సర్వే వల్ల తమ గ్రామంలో రికార్డులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని దీనివల్ల రుణాలు కూడా పొందలేకపోతున్నామని దీనిపై విచారణ జరిపించాలని వేడుకున్నారు. త్వరలోనే రికార్డులను పరిశీలన చేయించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి ప్రశాంతి, సర్వేయర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులుగా బొగ్గవరపు బాబురావు నియామకం



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 22: ఇటీవల కాలంలో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అడ్డుకోవడానికి కృషి చేస్తా అని నూతనంగా ఎన్నికైన పాస్టర్స్ రైట్స్ ప్రొడక్షన్ ఫారం అధ్యక్షులు బొగ్గవరపు బాబురావు తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో తారక రామా నగర్ లో జరిగిన పాస్టర్స్ సమావేశంలో అధ్యక్షుడిగా బాబురావు, గౌరవ అధ్యక్షులుగా హెూప్ మినిస్ట్రీ అధినేత బి.సామ్యూల్, చీఫ్ అడ్వైజర్ బి. బర్నబాస్, అడ్వైజర్ గా తియోలా ఫిలిప్స్, లీగల్ అడ్వైజర్ టిఎన్. స్నేహన్, వైస్ ప్రెసిడెంట్ గా పి .పాల్ సుధాకర్, సెక్రటరీగా కోటిపల్లి బెంజిమెన్, జాయింట్ సెక్రటరీగా పి. జాన్ చారి, ట్రెజరర్ గా ఇ . రత్న వరప్రసాద్, సభ్యులుగా జే. కృపావరం, యు. జీవన్, బొబ్బర .జోసెఫ్ లను నియమించినట్లు బాబురావు తెలిపారు. క్రైస్తవులంతా ఒకటవ్వాలని ఆయన పేర్కొన్నారు.

# రెండు కేసులు నమోదు

పోడూరు, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: ఆచంటలో ఓ వ్యక్తి విశ్రాంతి తీసుకుంటూ ఉండగా తన ద్విచక్ర వాహనం దొంగలించబడిందని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే విధంగా మద్దెంశెట్టి సత్యనారాయణ (79) అనే వ్యక్తి కనిపించడం లేదని ఫిర్యాదులు అందినట్లు స్థానిక ఎస్సై కె. సుధాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ రెండు కేసులు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రతిభ పాఠశాలలో ఘనంగా కవలల దినోత్సవం

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త. స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం కవలల దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. కవలలు చాలా అపురూపంగా ఉంటారని అంతేకాకుండా ఒకే రూపంలో ఉండే కవలలు మరింతగా కనువిందు చేస్తారని ప్రతిభా పాఠశాల డైరెక్టర్ కాసర సుభాష్ రెడ్డి అన్నారు. కవలల విశిష్టతను గురించి ప్రిన్సిపల్ సరోజా రెడ్డి వివరిస్తూ టీచర్స్ కూడా కవలలను ఎవరెవరో పోల్చుకోలేక తికమక పడిపోతూ ఉంటారని మురిపెంగా చెప్పారు. తన పాఠశాలలో 14 జతల కవలలు ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. కవలలు అందరూ కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో



ప్రతిభ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహనా సదస్సు

ప్రభాతవార్త.. నర్సాపురం :నరసాపురం మండలం, సీతారామపురంలో గల స్వర్ణాంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో విధ్యార్ధులకు ఆర్టిఫిషియల్ టెక్నాలజీ మీద అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జర్మని సంస్థ క్రేవావి టెక్నాలజీ వ్యవస్థాపకులు డా.సచిన్ శివావి విచ్చేసినారు. ఈయన విద్యార్థులకు కావలసిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అడ్వాన్స్ డ్ మొబైల్ టెక్నాలజీ ల గురించి వివరించినారు మరియు ప్రస్తుత పోటీ ప్రపంచములో ఉద్యోగ అవకాశములు పొందుటకు కావలసిన నైపుణ్యము మరియు ఆధునిక టెక్నాలజీ గురించి వివరించినారు. ఈ కార్యక్రమమునకు ఇసిఇ విభాగ అధిపతి డా.బి.ఎస్.రావు, ఆద్యాపకులు రవి కుమార్, జి.క్రిస్టిన, జె.ఇ.ఎన్.అభిలాష్ నిర్వహించినారు. ఈ కార్యక్రమములో కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కె.వి.స్వామి, డైరెక్టర్స్ అద్దాల శ్రీహరి, పాలకవర్గ సభ్యులు పులపర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.ఏ.గోపి చంద్,




ఏఐఎమ్ ఎల్ విభాగ అధిపతి బొమ్మ రామకృష్ణ మరియు వివిధ విభాగముల ఆద్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కవలల దినోత్సవం



అత్తిలి – ఫిబ్రవరి 22 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు మదన గోపాల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదివే కవలలను ఒకే వేదికపైకి తీసుకు వచ్చి వారికీ బహుమతులను అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు -అభివృద్ధికి మలుపు

కైకలూరు,ఫిబ్రవరి-22(ప్రభాతవార్త) మాజీమంత్రి,కూటమి బలపరిచిన గుంటూరు కృష్ణ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు అభివృద్ధికి మలుపు అని జనసేన నాయకులు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. శనివారం కైకలూరు మండలం ఆటపాక గ్రామంలోని శ్రీ చైతన్య స్కూల్లోని ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ వెంకటరమణ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మరియు కూటమి నాయకులు కలిసి కరపత్రాలు పంపిణీ చేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్ కు గ్రాడ్యుయేట్స్ అందరూ మీ అమూల్యమైన ఓటును వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ కు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి



ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వివరించారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, కూటమి అభ్యర్థి రాజేంద్రప్రసాద్ కు ఘన విజయం చేకూర్చాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసిహారెడ్డి వర్ధంతి

పెనుమంట్ర, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం మరియు పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ లో ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసిహారెడ్డి వర్ధంతి సభ శనివారం పరిశోధనా స్థానం ఎ.డి.ఆర్. డా. టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు నరసింహా రెడ్డి జీవిత చరిత్ర మరియు వారి పోరాట పటిమ వంటి అనేక విషయాలపై ప్రసంగించారు. అనంతరం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలూ, ఇతర సిబ్బంది ప్రసంగించారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఇతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### పిప్పర లో కూటమి అభ్యర్థి కోసం ప్రచారం



అత్తిలి– ఫిబ్రవరి 22 ( ప్రభాత వార్త ):గణపవరం మండలం పిప్పర జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్స్ , జి ఎస్ ఆర్ విద్య సంస్థలులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థి పేరాబత్తుల రాజ శేఖరం తరుపున ప్రచారం చేశారు. నియోజకవర్గ పరిశీలకులు మాజీ ప్రభుత్వ మాజీ విప్ అంగర రామమోహనరావు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట.మహేష్ యాదవ్ , ఎమ్మెల్యే ప త్స మ ట్ల ధర్మరాజు , మాజీ ఎమ్మెల్యే జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు , జడ్పీ చైర్మన్ గంట. పద్మశ్రీ , పరిశీలికలు మూర్తి యాదవ్ ,కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 2 అభ్యర్థుల పట్ల ప్రభుత్వం సానుకూలం

తణుకు, ఫిబ్రవరి 22(ప్రభాత వార్త): గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను అభ్యర్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం జరగాల్సిన గ్రూవ్-2 పరీక్షల్లో రోస్టర్ విధానంలో లోపాలున్నాయంటూ అభ్యర్థులు చేసిన విన్నపాలను పరిగణనలోకి తీసుకుని పరీక్షలు వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లేఖ రాసినట్లు చెప్పారు. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోరుతూ శనివారం తణుకు పట్టణంలోని 11 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన



చేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చిన ప్రజలు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరచిన అభ్యర్థికే తమ ఓటు వేస్తామని ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు

# ముగిసిన సబ్ జోన్ బాలికల ఆటల పోటీలు.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 22 ప్రభాకర్ :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగిరిపల్లి లో సబ్జోన్ బాలికలఆటల పోటీలు విజయవంతంగానిర్వహించామని ప్రధానో పాధ్యాయిని పి. పుష్పలత తెలిపారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఆగిరిపల్లి మండల ఇన్‌ఛార్జి శివ నాగేంద్రరావు మాట్లాడుతూ వాలీబాల్ విన్నర్స్‌గుడిపాడు జిల్లా పరిషత్ స్కూల్, రన్నర్స్‌ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్. త్రోబాల్ విన్నర్స్ మర్ల పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, రన్నర్స్ ముసునూరు జిల్లా పరిషత్ హైనస్కూల్. ఖో ఖో విన్నర్స్ ఈదులగూడెం , రన్నర్స్ సూరవరం. కబడ్డివిన్నర్స్ నూజివీడు బాలికోన్నత పాఠశాల, రన్నర్స్ త్రివిధ స్కూల్ నూజివీడు. వ్యాయామ ఉపాధ్యాయులు శివ నాగేంద్రరావు, సుగుణ రావు, ఉమా ఉహేశ్వరి,నాగరాజు, రవీంద్ర,నాగేశ్వర రావు,



సతీష్, సుధాకర్, ప్రభాకర్, సతీష్,హర్ష, లక్ష్మి, వనజ, అన్నా మణి సుధాకర్ నాగమణి,అలీఖాన్, రాజేంద్ర ప్రసాద్, సుకు మార్, నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అత్తిలి లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



. అత్తిలి – ఫిబ్రవరి 21 ( ప్రభాత వార్త ): శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం కు ఓటు వేయాలని కోరుతూ అత్తిలి లో కూటమి నాయకులు ప్రచారం చేసారు. పట్టభద్రులను కలసి వోటువేయాలని కోరారు . మండల టీడీపీ కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు, దాసరి నాగరాజు , కొరిపల్లి ప్రసాద్ , నల్లూరి సురేష్ కుమార్ , చేకూరి రవి , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

లింగపాలెం కామవరపుకోట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.....ఆడమిల్లి డిగ్రీ కాలేజ్, పవర్ గ్రిడ్, పంచాయతీ సచివాలయం, మరియు తడికలపూడి గ్రామంలో, హై స్కూల్, యూపీ స్కూల్, గ్రామ సచివాలయం, అలాగే హర్షిత స్కూల్, మరియు కామవరపుకోట గ్రామంలో సెంట్ మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉన్న, గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ను కలిసి, తమ తొలి ప్రాధాన్యత ఓటును ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గారికి, బ్యాలెట్ లో ఉన్న రాజశేఖర్ గారి ఫోటో కి ఎదురుగా ఉన్న గడిలో ఒకటో నెంబర్ ని ఎలక్షన్ ఆఫీసర్ ఇచ్చిన పెన్నుతో వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కాంక్షిస్తూ, చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ గారి పిలుపుమేరకు ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్ లో పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మన నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్



పారేపల్లి.రామారావు గారు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ , మాజీ సొసైటీ అధ్యక్షులు ఘంటా. సత్యం బాబు గ, జనసేన మండల అధ్యక్షులు షేక్ వలి, బిజెపి అధ్యక్షులు బాలవర్ధన్ రాజు మరియు ఆడమిల్లి సర్పంచ్ కేశవరావు ,జుజ్జూరి.బాబ్జీ , మున్నంగి శ్రీనివాస్ కుమార్, నందూరి భాను , వజీర్ గారు,రామకృష్ణ మణి,మరియు ఇతర కూటమి సభ్యులు పాల్గొనడం జరిగినది.

# డంపింగ్ యార్డ్ ల మారిన వారతిప్ప వంతెన వద్ద ప్రధాన రహదారి

మొగల్తూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త. మొగల్తూరు మండలం ముత్యాలపల్లి పంచాయతీ సమీపంలో వార తిప్ప వంతెన వద్ద డంపింగ్ యార్డుల తయారైన ప్రధాన రహదారి ఈ రహదారి ముత్యాలపల్లి వారతిప్ప వెంప భీమవరం పలు గ్రామాలను కలుపుతూ ఉన్న ప్రధాన రహదారి శనివారం ఈ రహదారి లో రోజు అనేక వాహనములు వెళ్తుంటాయి పంచాయతీ వారు వ్యర్థాలను ఈ ప్రధాన రహదారి పక్కన పడేయడం వల్ల అవి తినడానికి వచ్చిన ఆవులు వాహనాలు ఢీకొని ప్రాణాలు పోతున్నాయి ఈ మార్గంలో నడిచి వెళుతున్న పాదచారులు వ్యర్థాలతో కూడిన వాసనలు భరించలేక అనారోగ్యం పాలవుతున్నామని దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతి అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని రోడ్లపై ఉంటున్న ఆవులను కట్టడి చేయాలని స్థానికులు ప్రజలు వాహనదారులు ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## మొగల్తూర్ పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ డిఎస్పి డాక్టర్ కె మానస ఆకస్మిక తనిఖీ

మొగల్తూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త. మొగల్తూరు మండలం మొగల్తూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఉదయం 10 గంటలకు మొగల్తూరు పోలీస్ స్టేషన్ కు ట్రైనింగ్ డిఎస్పి డాక్టర్ కె మానస ట్రైనింగ్ లో భాగంగా మొగల్తూరు స్టేషన్ కు వచ్చి రిపోర్ట్స్ తనిఖీ చేసినారు వారితో పాటుగా నర్సాపురం రూరల్ సిఐ దుర్గాప్రసాద్ మొగల్తూర్ ఎస్సై జి వాసు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## 'భైరవం' థీమ్ సాంగ్ లాంచ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమెండస్ రెస్పాన్స్‌తో భైరవం మూవీపై హ్యూజ్ బజ్ నెల కొంది. విజయ్ కనకమేడల దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు, పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భైరవం థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 26 రానున్న మహా శివ రాత్రి శుభ సంద ర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరి పోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈపాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్పశక్తిని నింపింది. బెల్లం కొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, శివుని ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. అతని ఎక్స్ ప్రెస్షన్స్, మూమెంట్స్ డివైన్ ఎనర్జీని అందించాయి. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. క్యారెక్టర్ఇంటెన్స్ పవర్ అద్భుతంగా వుంది. ఒక ఆలయం ముందు చిత్రీకరించబడిన విజువల్స్ అద్భుతంగా వున్నాయి. పాటకు ఆధ్యాత్మికతని జోడి స్తాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభ మవుతున్నందున, ఈ పాట భైరవం పై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రంలో నారా రోహిత్, మనోజ్ మంచు, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ హరి కె వేదాంతం, ఎడిటింగ్ చోటా కె ప్రసాద్. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. భైరవం సమ్మర్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. తారా గణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శ కత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్, సమర్పణ: డాక్టర్ జయంతి లాల్ గడ (పెన్ స్టూడియోస్) సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాం తం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి.



## 'మజాకా' నుంచి సొమ్మసిల్లి పోతున్నావే సాంగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకా, త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది. టీజర్, విడుదలైన పాటలు ఇప్పటికే అంచనాలను రేకెత్తించాయి, ప్రేక్షకులను అలరించే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతు న్నాయని ప్రామిస్ చేశాయి. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సల్ నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోక్ సాంగ్ సోమ్మసిల్లి పోతున్నావే రిలీజ్ చేశారు. ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా తొలిసారిగా ప్రజాదరణ పొందిన సొమ్మసిల్లి పోతున్నావే ఇప్పుడు న్యూ జనరేషన్ శ్రోతలను అలరించడానికి రీఇన్వెంట్ చేశారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని సాధించిన ఈ జానపద పాటకు కొత్త ట్విస్ట్ ఇస్తూ హై ఎనర్జీ చార్మ్‌ని తిరిగి పరిచయం చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్, మోడరన్ బీట్‌లను సాంప్రదాయ జానపద సౌండ్స్ బ్లెండ్ చేసి, ప్రేక్షకులను అలరిస్తుంది. పవర్ ఫుల్ రీమిక్స్ ఎనర్జీని పెంచుతుంది, ప్రతి ఒక్కరినీ కదిలించేలా వైరల్ సాంగ్‌గా మారింది. రాము రాథోడ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాట సాహిత్యం రస్టిక్ పదాలతో ఆకట్టుకుంది. రేవంత్ హై ఎనర్జీ వోకల్స్ పాటను మరింత ఎక్సయిటింగ్‌గా మార్చాయి. సాంగ్ అందరూ పాడుకునే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. సందీప్ కిషన్, రీతు వర్మ సాంప్రదాయ దుస్తులలో అద్భుతంగా కనిపించారు. విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి. మోయిన్ మాస్టర్ కొరియోగ్రఫీతో, డైనమిక్ డ్యాన్స్ మూవ్‌లు పాటకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యాయి. ఈ సెన్సేషనల్ ఫోక్ సాంగ్ ఈ సంవత్సరం అత్యుత్తమ పాటగా నిలుస్తుంది. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టుల లో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృథ్వీ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 26న మజాకా థియేటర్లలోకి రానుంది. తారాగణం: సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాతలు: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా.



## మార్చి 14న 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ కోర్ట్. స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌కి మూవీ ప్రెజంటర్ నేచరల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ప్రెస్ మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, వీళ్ళందరితో కోర్టు సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి.(నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్‌గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్ లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి అన్నారు.




## అనిల్ రావిపూడికి 'విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డు'

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసు కోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతు న్నాను అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. శ్రుతిలయ సీల్ వెల్ కార్పోరేషన్ కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయ నిర్మల జయంతి సందర్భంగా ప్రముఖ రచ యిత దర్శకులు జంధ్యాల 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణతో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహుకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిధిగా జహరయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్‌తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు. విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, సభకు నమస్కారం. జంధ్యాల గారి పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకో వడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్ ధన్యవాదాలు. నరేష్ గ్రేట్ సన్, వారి అమ్మ పేరు మీద ఈ అవార్డ్‌ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాలకి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. ఈ రోజు నేను కామెడీ పండిస్తు న్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలకి దక్కుతుంది. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025 లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతోదేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చారు. నరేష్ గ్రేట్ పర్సన్. ఆయనతో సంక్రాంతికి వస్తున్నాంసినిమా చేయ డం ఆనందంగా వుంది.అందరికీ థాంక్ యూ అన్నారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె మాట్లా డుతూ, సభకు నమస్కారం. ఒక ఆలయానికి ధ్వజ స్తంభం వుంటుంది. అది సూపర్ స్టార్ కృష్ణ. ఆయన నా జీవితానికి దేవుడు. నాకు ఇద్దరు గురువులు.. అమ్మ విజయ నిర్మల, జంధ్యాల. లవ్ స్టోరీ రైట్స్ తీసుకొని నాతో సినిమా చేయా లని అమ్మ, కృష్ణ భావిస్తుంటే.. జంధ్యాల గారు నరేష్‌ని నాకు ఇవ్వండని అడిగితే వాళ్ళు సినిమాని పక్కన పెట్టి నన్ను జంధ్యాల గారి చేతిలో పెట్టారు.



## 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్

తెలుగు సినిమాపై, ఆ మాటకొస్తే భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేసిన హీరో మెగాస్టార్ చిరంజీవి. చిత్రసీమలోకి రావడానికి ఎంతో మందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారు. అటువంటి స్ఫూర్తిప్రదాత చేతుల మీదుగా మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ సెకండ్ ఎడిషన్ లాంచ్ జరిగింది. ప్రపంచ సినిమాపై తన దైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ పేరుతో సీనియర్‌జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. డిసెంబర్ 18న ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు.తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవిపాడి మరిన్ని సంకల్పించాలి అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్‌లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు.



## అమైరా దస్తూర్ నయా లుక్



## 'నారి' ట్రైలర్ సూపర్

ఆమని, వికాస్ వశిష్ఠ, మోనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్ తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ, మహిళల గురించి ఒక మంచి కథతో "నారి" సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని మావి చిగురు, శుభలగ్నం లాంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. అలాగే మా సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కళ్యాణం మూవీస్‌లో నటించారు. "నారి" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్‌కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ, మా"నారి" సినిమా ట్రైలర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వాళ్ల బ్యానర్‌లో నేను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ మూవీస్ చేశాను. అప్పటి నుంచి బిజీగానే ఉంటున్నాను. వారి బ్యానర్‌లో మరిన్ని మూవీస్ చేయాలని అనుకుంటున్నా. "నారి" సినిమా మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి రూపొందించారు. ఈ మూవీలో ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది. మహిళ జీవితంలో పుట్టినప్పటి నుంచి అన్నీ కష్టాలే. అది అర్థం చేసుకున్న వాళ్లు కొద్దిమందే ఉంటారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తుందీ మూవీ. నేను ఈ క్యారెక్టర్‌లో ఎంతో ఇన్వాల్వ్ అయి నటించాను. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ అవుతున్న మా "నారి" సినిమాను మీరంతా థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ, మా "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్ కోసం అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ దిల్ రాజుకి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా, టీమ్ తీసుకుని మా ఈవెంట్‌కు రావడం సంతోషంగా ఉంది. మహిళలకు రక్షణ కావాలి, మహిళల్ని గౌరవించాలి అనే కాన్సెప్ట్‌తో "నారి" సినిమాను రూపొందించాను.




## 'లెవెన్' నుంచి సాంగ్ రిలీజ్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్ లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్ చిత్రంలో నటించిన రేయా హరి కథా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీ నటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం – లోకేశ్ అజ్ల్స్ బ్యానర్ – ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాత – అజ్మల్ ఖాన్ అండ్ రేయా హరి, సంగీతం – డి.ఇమ్మాన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ – ప్రభు సాలమన్, సహ నిర్మాత – గోపాలకృష్ణ.ఎం డీవోపీ – కార్తీక్ అశోక్ ఎడిటర్ – శ్రీకాంత్.ఎన్.బి ఆర్ట్ డైరెక్టర్ – పి.ఎల్. సుబెంథర్.



## పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్'

యంగ్ స్టార్ సూపర్ హీరో తేజ సజ్జా దేశంలో సూపర్ హీరో స్టయిల్ రీడిఫైన్ లక్ష్యంతో ఉన్నారు. హనుమాన్ సినిమా పాన్ ఇండియా అఖండ విజయంతో దూసుకుపోతున్న తేజ, తన నెక్స్ట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో మరోసారి అందరినీ అలరించబోతున్నారు. ఈ పాన్ఇండియా యాక్షన్అడ్వెంచర్ చిత్రంలో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నాడు, ఈ పాత్ర సూపర్ హీరో స్టయిల్‌లో ఎక్సయిటింగ్, డైనమిక్‌గా వుండబోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు దగ్గరగా వస్తున్నందున మిరాయ్ ఫెస్టివల్ స్పిరిట్‌ని కేపిటలైజ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, తేజ సజ్జా మంచు పర్వత శిఖరాల మధ్య నిలబడి, ఒక కర్రను పట్టుకుని, ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ ఒక్క పోస్టర్‌లోనే సినిమా గ్రాండియర్ స్పష్టంగా కనిపిస్తుంది. మిరాయ్‌లో అద్భుతమైన తారాగణం వుంది, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర మెమరబుల్‌గా వుండబోతోంది. తేజ సజ్జా సరసన రితికా నాయక్ కథానాయికగా నటించింది. తేజ సజ్జా అంకితభావం, కృషి ఈ చిత్రం ప్రోమోలలో స్పష్టంగా కనిపిస్తాయి. సూపర్ యోధ పాత్రకు ప్రాణం పోసేందుకు తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రంగా మలుస్తున్నారు. స్క్రీన్‌పై పూర్తిగా కొత్త ప్రపంచాన్ని సృష్టించారని ప్రమోషనల్ మెటీరియల్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీని అందించడంతో పాటు డైలాగ్స్ రాస్తున్న మణిబాబు కరణంతో కలసి స్క్రీన్‌ప్లే రాశారు. గౌరహరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, సాంకేతిక సిబ్బంది:, దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్ అండ్ కృతి ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



# అమ్మాయిలూ అతి వద్దు !



**పాతికేళ్ల అమ్మాయి. చక్కటి రంగు, గుండ్రటి ముఖంతో చూడ్డానికి కుందనపు బొమ్మలా ఉంటుంది.** అయినా సరే, మరింత బాగా కనిపించాలని ఏవేవో ప్రయత్నాలు చేస్తుంది. ఎప్పుడూ కొత్త క్రీములు, చికిత్సలు చేయించు కుంటూనే ఉంటుంది. చిన్న మొటిమే కనిపించినా ప్రపంచ ప్రళయమే వచ్చినట్లు హడావుడి చేస్తుంది. ఏం తిన్నా లెక్కలేసు కున్నాకే నోట్లో పెట్టుకుంటుంది శ్రావ్య. పండగో, పబ్బమో వచ్చి... ఒక్కరోజు అమ్మ బలవంతంగా ఏదైనా తినిపిస్తే ఇక, తరవాత నుంచి లావైపోతున్నా అంటూ నెలరోజులైనా కడుపు మాడ్చేసుకుంటుంది. మరో ప్రపంచ మంతా ఫోన్, తరచూ ఫొటోలు తీసు కోవడం, ఎడిటింగ్ చేసి వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతోనే సమయం గడిపేస్తుంది. ఆన్‌లైన్‌లో అపరిచిత స్నేహాలు చేస్తూ... తనని పొగిడుకుంటూ సంతృప్తి పడిపోతుంది. ఎవరైనా కాస్త ఎత్తు తక్కువనో, ఛాయలేదనో అంటే చాలు... గది నుంచి ఇక బయటకి రాదు. ఈ దృశ్యాలు చూస్తుంటే.. మీకూ ఇలాంటివారు మరికొంతమంది గుర్తొస్తున్నారు కదూ! అవును ఇది వీళ్ల సమస్య మాత్రమే కాదు... ఈతరం యువత అందరిదీ సైకియాట్రిస్టులు అంటారు. దీన్నే బ్యూటీ అబ్సెషన్ సిండ్రోమ్గా చెబుతారు. బాడీ స్మార్ఫిక్ డిజార్డర్ అని పిలుస్తారు. అందంగా కనిపించాలన్న తపన ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, అది మితిమీరితేనే సమస్య. ఈ మధ్యకాలంలో యువత శారీరక సౌందర్యం కోసం అతిగా ఆలోచించ డానికి ప్రధానకారణం మాత్రం సోషల్మీడియానే అంటారు నిపుణులు. దీనివల్లే అందానికి ప్రమాణాలు, కొలతలు, స్టైల్ స్టేట్మెంట్లు అత్యంత వేగంగా మారి పోతున్నాయట. దీనికి తోడు ఈ వేదికల మీద ఫ్యాషన్, సౌందర్య ఉత్పత్తుల వాణిజ్య ప్రచారాలు వారిని తప్పుదోవ పట్టిస్తున్నాయి. దీంతో యువత వాటి వెనుక పరుగులెడుతోంది. ఇలా దీర్ఘకాలం సాగితే మానసిక, శారీరక, ఆర్థిక దుష్ప్రభావాల బారినపడే ప్రమాదం తప్పకపోవచ్చు.. మునుగేయొద్దు...సామాజిక మాధ్యమాలన్నీ వినియోగ దారులకు ఎడిట్ చేసిన ఫొటోలను షేర్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. దీంతో తమలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి రకరకాల ఫిల్టర్లు వాడి తమ ముఖాలకే కాదు... మనసులకూ ముసుగేసు కుంటోంది యువత. మరో విషయం... ఇంటర్నే షనల్ సొసైటీ ఆఫ్ ఈస్థటిక్ ప్లాస్టిక్ సర్జరీ (ఐఎస్ఏపీఎస్) 2023 సర్వే ప్రకారం సోషల్మీడియా ఇన్ఫ్లుయెన్స్ ప్రపంచవ్యాప్తంగా కాస్మెటిక్ సర్జరీలు చేయించుకునే వారు గత మూడేళ్లలో సుమారు పదిహేను శాతం పెరిగారట. తరవాతా దాని ప్రభావం ఎక్కువగానే ఉందట.

బయటపడేదెలా? అందం, తీరైన శరీరాకృతికోసం అతిగా ఆలోచించడం అనేది మొదట చిన్నగా కనిపించినా... దీన్నుంచి త్వరగా బయట పడలేకపోతే మాత్రం మానసికంగానే కాదు... సామాజికంగానూ ఆర్థికంగానూ ఇబ్బందులు పడాల్సి వస్తుందంటారు నిపుణులు. ఎందుకంటే, ఈ మూడు అంశాలు ఒకదానిపై మరొకటి ప్రభావం చూపిస్తాయి. అదెలాగంటారా? తరచూ తమని ఇతరులతో పోల్చుకోవడం, సోషల్మీడియా బ్యూటీ స్టాండర్డ్స్ తగ్గట్లు మనం లేమే అని బాధ ఉండటం □

# వీళ్ల సాహసం అనన్య సామాన్యం




కనుచూపుమేర నీళ్లు, ఉవ్వెత్తున ఎగిసిపడే రాకాసి అలలు, బలంగా వీచే గాలులు.. సాహసమే శ్వాసగా భావించే ఈ ఇద్దరమ్మాయిల్ని ఇవి భయపెట్టలేదు. కొత్త అనుభూతిని, సరికొత్త చరిత్రను లిఖించేందుకు కావాల్సిన ప్రేరణను అందించాయి. అందుకే... పసిఫిక్ మహా సముద్రంలో కనీవినీ ఎరుగని సాహసం చేశారీ ఇద్దరు వనితలు. 'ఐఎన్ఎస్వీ 'తరిణి' సెయిలింగ్ నౌకలో ఏకంగా **40** వేల దూరం ప్రయాణించి 'పాయింట్ నెమో'ను చేరుకున్నారు. అంతరిక్ష నౌకల, ఉపగ్రహాల మరుభూమిగా చెప్పుకొనే ఈ సమయంలో వెళ్లడానికి అంతగా ఎవరూ సాహసించరు. అలాంటి ప్రమాదకరమైన చోటుకు చేరుకొని.. మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారీ అమ్మాయిలు, అందుకే భారత స్త్రీశక్తిని, ఇటు నౌకాదళం శక్తి సామర్థ్యాలను చాటారు. ఆడ, మగ అనే తేడా లేకుండా.. తలచుకుంటే ఎవరికైనా ఏదైనా సాధ్యమే అని నిరూపించిన ఈ ఇద్దరు డేరింగ్ ఆఫీసర్స్ సాహస యాత్ర గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..

**అదో మరుభూమి...** సముద్రంలో ఉద్యోగమంటే ప్రతి రోజూ సవాలే అయినా సరే.. అలాంటి సాహసోపేతమైన ఉద్యోగంలోనే చేరాలనుకున్నారు నేవీ ఆఫీసర్లు మిల్నా. రూప ప్రస్తుతం భారత నావికా దళంలో లెఫ్టినెంట్ కమాండర్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఈ ద్వయం.. తమ వృత్తిలో భాగంగా ఎలాంటి సాహసానికైనా సై అంటుంటారు. మొక్కవోని దీక్ష, చెక్కుచెదరని గుండె ధైర్యంతో సాహస వనితలుగా పేరు తెచ్చుకున్న వీరిద్దరూ.. ఇటీవలే ఓ సాహసం చేసి వార్తల్లోకెక్కాడు. 'పరిక్రమ' మిషన్‌లో భాగంగా భారత నావికా దళం కొంతమంది మహిళల బృందాలను మహా సముద్రాల అన్వేషణకు పంపుతుంది. అలా ఈసారి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న 'పాయింట్ నెమో'కు వెళ్లాలన్న లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందుకు ఈ ఇద్దరు నేవీ ఆఫీసర్లను ఎంపిక చేసింది. నిజానికి ఇదెంతో ప్రమాదకరమైన ప్రదేశం. అంతగా ఎవరూ వెళ్లేందుకు సాహసించని ఇలాంటి ప్రమాదకరమైన ప్రదేశానికి నేవీ అయితే అడుగడుగునా సవాలుతో కూడిన ప్రయాణమే అయినా... ఈ జర్నీని ఎంతో ఆస్వాదించామంటూ తమ ప్రయాణపు అనుభవాన్ని పంచుకున్నారు.

**మూడు దశలుగా..** నిత్యం తుఫాన్లు, వాయుగుండాలు ఏర్పడే పసిఫిక్ మహా సముద్రంలో ప్రయాణమనగానే ఒకింత బ్రిట్గా ఫీలయ్యాం. ఎందుకంటే ఇలాంటి సాహసాలు చేసినప్పుడే మనమేంటో నిరూపించుకోగలుగుతాం. అందుకే జనావాసాలకు, భూభాగానికి దాదాపు 2,688 చోట్ల దూరంగా ఉన్న పాయింట్ నెమోకు వెళ్లాలని నిర్ణయించు కున్నాం. ఇది చాలా భయంకరమైన ప్రదేశం, అయినా మేము ఈ యాత్రతో ప్రపంచానికి మన నావికా దళం ఏంటో చాటాలనుకున్నాం ప్రమాదం అక్టోబర్ 2న గోవాలో మా ప్రయాణం చూసేం దుకు. మూడు దశలుగా అక్కడికి చేరుకోవాలనుకున్న మేము డిసెంబర్ 22న న్యూజిలాండ్ లోని తీరానికి చేరుకున్నాము. ఆ తర్వాత సుమారు 10,371 కిలోమీటర్లు సెయిలింగ్ చేస్తూ ఫాల్క్‌ల్యాండ్ ద్వీపాల్‌లోని పోర్ట్ స్టాన్లీలో అడుగుపెట్టాం. అదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ జనవరి 30న ఉదయం 12:30 గంటలకు పాయింట్ నెమో వద్దకు చేరుకున్నాం. ఆ క్షణం మా ఆనందానికి అవధులేవు. మహిళా శక్తి, భారత నేవీ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటేలా మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాం.. అంటూ తమ యాత్ర విశేషాలను పంచుకున్నారు. మిల్నా, రూప. ఈ అరుదైన సాహసంతో వార్తల్లోకెక్కిన ఈ ఇద్దరు నేవీ అధికారులను ప్రస్తుతం ప్రపంచమంతా కొనియాడుతోంది. భారత నేవీ కూడా వీళ్ల సాహసాలను ప్రశంసించింది. పసిఫిక్ మహా సముద్రంలో.. ప్రపంచానికి దూరంగా




విసిరేసినట్టున్న పాయింట్ నెమో కనిపించిన ఐఎన్ఎస్వీ తరిణి చేరుకుంది. కమాండర్లు రూపం, మిల్నా సముద్రంలోని కల్లోల వాతావరణ పరిస్థితులు, పలు సవాళ్లను దాటి లక్ష్యాన్ని చేరుకున్నాయి. ఇది మన దేశ నావికాదళం ధైర్యసాహసాలకు, స్త్రీశక్తికి ప్రతీక. తమ సాహసయాత్రను విజయవంతంగా పూర్తిచేసిన ఈ ఇద్దరు అధికారులు పాయింట్ నెమో ప్రాంతంలోని నీళ్లను తమ వెంట తీసుకొస్తున్నారు. ఆ నీటిని 'జాతీయ సముద్ర అధ్యయన సంస్థ' పరీక్షి ంచనుంది. ఆ నీళ్లలో ఏమేం లవణాలు ఉన్నాయా? ఆ ప్రాంతంలో జీవిస్తోన్న జలచరలేంటి? వాటి మనుగడ ఎలా సాగుతోంది?.. వంటి విషయాలెన్నో ఈ యాత్ర ఎంతో ఉపయోగపడుతుంది.. అంటూ భారత నావికా దళం ఎక్స్‌లో పట్టింది.

**ఆరో ప్రయత్నంలో..** కలల కొలువు సాధించాలంటే కష్టపడాల్సి ందే.. ఓటమి చెక్కిరించినా పట్టు వదలకుండా.. ప్రయత్నించాల్సి ందీ అప్పుడే గెలుపు తలుపు తెరుచుకుంటుంది. మిల్నా విషయంలో అచ్చం ఇలానే జరిగింది. త్రివిధ దళాల్లో ఒకటైన నావికా దళంలో చేరాలనుకున్న తనకు ఐదు ప్రయత్నాల్లోనూ నిరాశే మిగిలిందంటోంది డేరింగ్ ఉమన్ మాది కేరళలోని కోజికోడ్ నాన్న దేవదాసన్ సైన్యంలో పని చేసేవారు. ఆయన వార సత్వాన్ని కొనసాగిస్తూ నేనూ, దేశ రక్షణలో భాగమవ్వాలను కున్నా ఐదుసార్లు పరీక్ష రాశాను కానీ అర్హత సాధించలేక పోయా. అయినా సరే వెనకడుగు వేయలేదు. ఆరో ప్రయ త్నంలో మరింత పక్కాగా పరీక్షకు సన్నద్ధమయ్యాను అనుకు న్నట్టే 2014లో నా కలల కొలువైన నేవీలో ఉద్యోగం వచ్చింది. తన డ్రీమ్ జాబ్ సంగతులు పంచుకుందీ కేరళ కుట్టి .

**నాన్న ప్రోత్సాహంతో..** పాండిచ్చేరికి చెందిన రూపది కూడా మిల్నాలాంటి కథే. ఈమె తండ్రి భారత వాయు సేనలో ఆఫీసర్‌గా పనిచేసేవారు. ఆయన ప్రోత్సాహంతో తాను కూడా దేశ సేవలో నిమగ్నమవ్వాలనుకుంది. "మాది సముద్రపు ఒడ్డున ఉండే పాండిచ్చేరి. చిన్నప్పుడు తరచూ బీడీలు పడే దాన్ని. అలగిరిస్వామి ఎయిర్‌ఫోర్స్‌లో ఆఫీసర్‌గా, ఆయన్ను ఆ యూనిఫాంలో చూస్తూ నేను పెద్దయ్యాక త్రివిధ దళాల్లోకి వెళ్లాలనుకున్నాను. నాన్న కూడా నన్ను ఇదే దిశగా అక్కడికి తీసుకెళ్లాలని సూచించారు. 2017లో నా ఆసక్తితో కలిసి పనిలో పనిలో పనిగా, నా ఆసక్తికి తోడుగా దొరికిపోయాను బాధాకరం! అంటూ ఎమోషనల్ అవుతోంది డేరింగ్ ఆఫీసర్. □

## తెలుసుకుందాం..



**శిశువుల్లో మోకాలిచిప్పలు** మృదువుగా ఉంటాయి కదా! అవి మృదులాస్థితో తయారై ఉంటాయి. మెత్తగా, ఫ్లెక్సీబుల్గా ఉంటే ఈ మృదులాస్థి వల్లనే... పిల్లలు పాకడం, నడవడం పిల్లలకు నేర్పు కోవడంలో ఇబ్బందులు తలెత్తకుండా 26ఏళ్ళు వచ్చేసరికి అది ఎముకగా మారట. □

## సృజనాత్మకతతో దూసుకుపోతూ..



**మేం ట్రెండ్ ఫాలో అవ్వం... సెట్ చేస్తాం అంటూ ఇప్పటికే చాలా మార్పులు తీసుకొచ్చారు. జెన్‌జీలు. ఆహారం, ఆరోగ్యం, ఆదాయం, అలవాట్లు, అభిరుచులు ఇలా అన్నింట్లోనూ తమదైన సృజనాత్మకతతో దూసుకు పోతున్నారు.** పనిచేస్తున్న ప్రదేశాలూ, వేళలూ ఇందుకు అతీతం కాదు. వీటిలో భాగంగానే మరో నయా ట్రెండ్ తెరపైకి వచ్చింది... అదే మైక్రో రిటైర్మెంట్ పని... పొదుపు... విరమణ... ఇది పాతపద్ధతి. దీన్ని అనుసరించి వ్యక్తిగత జీవితానికి దూరమవ్వలేం అంటున్నారు వీళ్ల విరామాలు తీసుకునే వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను కోరుకుంటున్నారు. అంటే.. సంప్రదాయ పని విధానంలో 60 ఏళ్లకు రిటైర్మెంట్ వస్తోంది అప్పుడు విరామం తీసుకుని చేసేదే ముంది. మేం మధ్యలో, మాకు ఇష్టమైనప్పుడు తీసుకుంటాం అంటున్నారు. అదికూడా పక్కా ప్రణాళికతో ఉదాహరణకు... ఒక ఐదేళ్ల ఉద్యోగం చేసి, కొంత ఉంటే పొదుపు చేస్తారు. తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటారన్న మాట. ప్రపంచాన్ని చుట్టి రావడానికి, నైపుణ్యాలను సానడానికీ, ముఖ్యంగా కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి ఈ సమయాన్ని వినియో గించుకుంటారట. ఫలానా సమయం వరకు ఈ విరామం అన్నదీ లేదు. నెల, సంవత్సరం... ఉండవచ్చుట. తర్వాత, పాత లేదా వారికి నచ్చిన రంగంలో ఉద్యోగంలో చేరిపోతారట. దీనివల్ల మానసిక, శారీరక సమస్యలు తగ్గుతాయి అంటున్నారు. □

# చేప, రొయ్యల రుచులు

చేపలు, రొయ్యలు సమృద్ధిగా దొరుకుతున్నాయి. ఊరకనే ఉంటామా? ఈ నాన్‌వెజ్ రుచులని ఓ పట్టు పట్టేద్దాం.

## ఫిష్ బిర్యానీ

**కావాల్సినవి :** వైట్ పాంప్లెట్-కేజీ, ఉల్లిపాయలు-అరకేజీ, పచ్చిమిర్చి-50గ్రా, అల్లం, వెల్లుల్లి పేస్ట్-50గ్రా. నిమ్మకాయలు-2, కొత్తిమీర తరుగు-కప్పు, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, బియ్యం-కేజీ, నెయ్యి-4 చెంచాలు, నూనె-అరకప్పు, టొమాటో-అరకిలో, పసుపు-అర చెంచా, జీడిపప్పులు-10, ఎండు ద్రాక్షలు-2 చెంచాలు, నీళ్లు-బియ్యానికి తగ్గట్టు, యాలకులు-3, లవంగాలు-3, దాల్చినచెక్క-చిన్నది, గరంమసాలా-అరచెంచా.



**తయారీ :** బాణలిలో అరకప్పు నూనె వేసి వేడయ్యాక జీడిపప్పు, కిస్మిస్‌లను వేయించి పక్కన పెట్టాలి. అదే నూనెలో రెండు ఉల్లిపాయల్ని సన్నగా తరిగి ఎర్రగా వేయించి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో చేప ముకనకల్ని చేయించి అవీ పక్కన పెట్టాలి. మిగిలిన ఉల్లిపాయల్ని బ్లెండర్లో మెత్తగా రుబ్బాలి. అడుగు మందంగా ఉండే పాత్రలో నూనె వేసి. ఉల్లిపాయ పేస్ట్‌ని బాగా వేయించాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి మరో 3 నిమిషాలు వేపాక పచ్చిమిర్చి టొమాటో ముక్కలు, పెరుగు ఉప్పు, పసుపు వేసి బాగా కలిపి నీరు ఆవిరయ్యే వరకు ఉడికించాలి. దానిలో వేయించి పెట్టుకున్న చేపముక్కలు, కొత్తిమీర, నిమ్మకాయ రసం వేసి నెమ్మదిగా కలపాలి. వేరొక గిన్నెలో 2 చెంచాల నెయ్యి వేసి.. దాంట్లో యాలకులు, దాల్చినచెక్క వేసి వేయించాలి. కడిగిన బియ్యాన్ని ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నె తీసుకుని..ముందు ఒక పొర ఉడికించిన అన్నాన్ని వేయాలి. తర్వాత తయారు చేసి పెట్టుకునన చేపముక్కలు, కొనినన వేయించిన ఉల్లి పాయలు, జీడిపప్పు, ఎండుద్రాక్షలు మళ్లీ అన్నం వేసుకుని పైనుంచి కొత్తిమీర, కొద్దిగా రోజ్ వాటర్, 2 చెంచాల నెయ్యి వేసుకొని పాత్రకు మూతపెట్టి 30 నిమిషాలు సన్న సెగ మీద బిర్యానీ దమ్‌లో ఉంచాలి. అంతే వేడి వేడి ఫిష్ బిర్యానీ సిద్ధం.

## రొయ్యల మసాలా ఫ్రై ..



**కావాల్సినవి :** శుభ్రం చేసి రోయ్యలు-250 గ్రా, పసుపు-పావు చెంచా, ఉల్లిపాయ పేస్ట్ కోసం: ఉల్లి పాయలు- 2, పచ్చి మిర్చి-4, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు -8 మసాలా కోసం: నూనె-పావుకప్పు, కరివేపాకు-రెండు రెబ్బలు, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచా, జీలకర్రపొడి-చెంచా, ఉప్పు-తగినంత, తరంమసాలా- అరచెంచా.

**తయారీ :** శుభ్రం చేసిన రొయ్యల్లో ఉప్పు, పసుపు వేసి అరగంట పక్కన పెట్టేయాలి. ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని కొద్దిగా నూనె పోసి.. రొయ్యలని నీరు పోయేంత వరకూ సగం ఉడకనిచ్చి పక్కన పెట్టుకోవాలి. ఈసారి పాన్‌లో కొద్దిగా ఎక్కువ నూనె పోసి కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి, నూనె పైకి తేలే వరకు సన్న సెగ మీద వేయించాలి. తర్వాత కారం, ధనియాలపొడి, జీలకర్ర పొడి, ఉప్పు, అవసరమైన నీళ్లు పోసి ఉడికించుకోవాలి. ఈ గ్రేవీలో వేయించిన రొయ్యలను వేసి చికనకబడనివ్వాలి., చివరిగా గరంమసాలా, కొత్తిమీరతో గార్నిష్ చేసుకుంటే మసాలా ఫ్రై సిద్ధం.

## బోన్లెస్ ఫిష్ ఫ్రై ..

**కావాల్సినవి :** బోన్లెస్ చేప-400 గ్రా, నిమ్మరసం-చెంచా, అల్లం వెల్లుల్లి పేస్ట్ - చెంచా, కొత్తిమీర పొడి- ముప్పావు చెంచా, గరం మసాలా-అరచెంచా, కారం-చెంచా, పసుపు- అరచెంచా, సెనగపిండి-నాలుగు చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, నీళ్లు-నాలుగు చెంచాలు, నూనె- వేయించడానికి సరిపడ.



**తయారీ :** నూనె తప్పించి చేపముక్కలకి తక్కిన పదార్థాలని బాగా పట్టించి ఓ గంట నానబెట్టాలి. మూకుడులో నూనె పోసుకొని వేడయ్యాక నూనెలో చేపముక్కలు వేసి సనననమంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి తీసుకోవాలి. చేప ముక్కలు పుదీనా చట్నీ లేదా టొమాటో చట్నీతో చాలా రుచిగా ఉంటుంది.


## ఎండు రొయ్యలు, టొమాటో పచ్చడి..

**కావాల్సినవి :** ఎండు రొయ్య పొట్టు-కప్పు, వెల్లులి-పది, టొమాటోలు-పావుకిలో, ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిర్చి-నాలుగు, ఎండు మిర్చి-5, ఆవాలు- చెంచా, మినపప్పు-చెంచా, పసుపు-పావుచెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, ఉప్పు-రుచికి సరిపడ, కరివేపాకు-రెండు రెబ్బలు, నూనె-ముప్పావుకప్పు.



**తయారీ :** రొయ్య పొట్టుని మూకుడులో వేసి మీడియం ఫ్లేమ్ మీద కలుపుతూ 2-3 నిమిషాలు సెగ తగిలేలా వేపితే రొయ్యకి ఉండే సన్నని పొట్టు ఊడుతుంది. ఆ రొయ్యలని జల్లెడలో వేసి నీళ్ళు పోసి కడగాలి. వెల్లుల్లిని దంచుకోవాలి. కడిగిన రొయ్యల్లో నూనె, ఉప్పు, దంచిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. రొయ్యలు పాన్‌లో వేసి పొయ్యి మీద పెట్టి 3-4 నిమిషాలు కలువుతూ వేపి పక్కన పెట్టుకోవాలి.కడాయిలో నూనెపోసి అందులో టొమాటోలు వేసి మూతపెట్టి సన్నమంట మీద మధ్యమధ్యన కలుపుతూ మగ్గించుకోవాలి. అందులో మిగిలిన నూనె వేసి వేడెక్కాక ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి వేసి ఆ తాలింపులో.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మెత్తగా మగ్గనివ్వాలి. ఉప్పు, ధనియాలపొడి, కారం, టొమాటో గుజ్జు వేసి నూనె పైకి తేలేదాక మూతపెట్టి మీడియం ఫ్లేమ్ మీద మగ్గనివ్వాలి. నూనె పైకి తేలాక వేపిన రొయ్య పొట్టు వేసి బాగా కలిపి మూత పెట్టుకోవాలి. నూనెపైకి తేలితే పచ్చడి సిద్ధం. ఇది కనీసం వారం రోజులు నిల్వ ఉంటుంది.

## చేపల పులుసు ...



**కావాల్సినవి :** చేప మసాలా కోసం: ధనియాలు-చెంచా, ఎండుమిర్చి-10, మెంతులు-అరచెంచా, వెల్లుల్లి-10, పులుసు కోసం : చేప ముక్కలు (కొరమీను)-500గ్రా, నూనె-అరకప్పు కరివేపాకు-రెండు రెబ్బలు, ఉల్లి పాయలు-2, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, కారం-కెంచా, ధనియాల పొడి-చెంచా, టొమాటో ముక్కలు- పావుకప్పు, నీళ్లు-అర లీటర్, చింతపండు రసం-200 ఎం.ఎల్ కొత్తిమీర చిన్న కట్ట

**తయారీ :** మసాలా పొడి కోసం... సన్న సెగ మీద పదార్థాలని సువాసన వచ్చేదాకా వేపి మెత్తగా పొడి చేసుకోవాలి. మిక్సీలో ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. మూకుడులో నూనె వేసైఇ అందులో కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి బంగారు రంగు వచ్చేంతవరకూ వేపాలి. ఉప్పు, అల్లం వెల్లులి ముదనద కూడా వేసి వేపాలి. తర్వాత పసుపు, ధనియాలపొడి, కారం కూడా వేసి వేగాక.. చింతపండు రసం, నీళ్లుపోసి మరగనివ్వాలి. అందులో చేప ముకనకల్ని సరినద సన్నని సెగ మీద నూనె పైకి తేలేదాకా మరగనివ్వాలి. 10 నిమిషాలకి పులుసైఉ చిక్కబడి నూనె తేలుతుంది. అప్పుడు కొత్తిమీర, మసాలా పొడి వేసి ముక్క చెదఉరకుండా మరో 5 నిమిషాలు మరిగిస్తే చేపల పులుసు తయార్. □


## చెలి చిట్కా



ముఖంపై మొటిమలా? శుభ్రమైన ముఖానికి తాజా కొబ్బరి నీటిని పూసి, కొద్ది సేపు వదిలేయండి. అరిన తర్వాత చల్లని నీటితో కడిగేస్తే సరి. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు మొటిమలను దూరం చేస్తాయి. □

## శ్రమల్లోనే సువార్త వ్యాపిస్తుంది..

అంతర్వాణి



**'లోకములో మీకు శ్రమ కలుగును, అయినను ధైర్యము తెచ్చుకొనుడి,** నేను లోకమును జయించి యున్నానని' (16:33). 'ఆయన (యేసు) శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు..' (అపొ 1:3). ఈలోకంలో మనకు శ్రమలు ఉన్నాయి అని యేసుక్రీస్తు తాను భూమిమీద జీవించిన సమయంలోనే మనల్ని హెచ్చరించాడు. అంతేకాదు, ఆయన ఆ హింసగుండా పయనించి, చివరికి మరణించాడు. ఇదంతా ఎందుకంటే ఇటీవల కాలంలో మనదేశంలో క్రైస్తవులపై దాడులు, హింసలు అధికం అవుతున్నాయి. రానున్న దినాల్లో ఇంకా ఇంకా దాడులు జరగవచ్చు. ఇప్పటికే చాలారాష్ట్రాల్లో 'మతవ్యతిరేక' చట్టాలు అమల్లో వున్నాయి. బలవంతపు మతమార్పిడిలకు పాల్పడుతున్నారని, క్రైస్తవులను హింసించే సంఘాలు, సంస్థలు పెరిగిపోతున్నాయి. దీనికి సోషల్‌మీడియా కూడా వారికి తోడైంది. ప్రత్యేకంగా ఉత్తర భారతదేశంలో ఈ హింసలు పెరిగి పోతున్నాయి. మణిపూర్ చక్కటి ఉదాహరణ. అయినా మనం దాడికి ప్రతిదాడులకు పూనుకోనుండా, వారి గురించి మౌనంగా ప్రార్థించాలి. యేసుక్రీస్తు మరణించిన తర్వాత అపొస్తలులు కూడా సువార్తను ప్రకటించినప్పుడు వారు మనకంటే అధికంగా హింసించబడ్డారు. అనేకులు ప్రభువు నామం నిమిత్తం హతసాక్షులుగా మారారు. రోమాచక్రవర్తులు 'యేసుక్రీస్తు' నామాన్ని ప్రకటించకూడదని నిబంధనలు తీసుకొచ్చారు. అయినా ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ్యం విస్తరించకుండా ఆగిపోలేదు. హింసలు పెరిగేకొద్దీ ఈ సత్యసువార్త వ్యాపిస్తూనే ఉంటుంది. దీన్ని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదు. కొంతవరకే బెదిరించగలరు. చట్టాల వల్ల జైల్లో పెట్టగలరు. లేదా హతమార్చవచ్చు. దేవుడి కోసం శ్రమలు అనుభవించి, మరణించడం ధన్యకరమని మనం భావించాలి. దేశక్షేమం కోసం మనం నిరంతరం ప్రార్థిస్తూనే ఉండాలి. ఎలాంటి ఉద్యమాలకు మనం పాల్పడకూడదు. దేవుడే తగిన సమయంలో మనకు సాయం చేస్తాడు. ఆయన సాయం కోసం మనం విశ్వాసంతో నిరీక్షిస్తూ, విశ్వాసయాత్రలో బలంగా ముందుకు సాగిపోదాం..

-పి.వాణిపుష్ప

## హాకీ ప్రో లీగ్‌లో భారత్‌కు మరో విజయం

### 3-1తో ఐర్లాండ్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య ప్రొలీగ్‌లో భారత పురుషుల జట్టుకు మరో విజయం లభించింది. భువనేశ్వర్‌లో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా 3-1 గోల్స్ తేడాతో ఐర్లాండ్ జట్టును ఓడించింది. భారత్ తరఫున మన్దీప్ సింగ్ (22వ నిమిషంలో), జర్మన్‌ప్రీత్ సింగ్ (45వ నిమిషంలో), సుఖ్జీత్ సింగ్ (58వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. ఐర్లాండ్ జట్టుకు జెరెమీ డంకన్ (8వ నిమిషంలో) ఒక గోల్ అందించాడు. మరోవైపు జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 0-4 గోల్స్ తేడాతో పరాజయం పాలైంది.

## కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో.. హర్యానా శుభారంభం

### తెలంగాణ, ఆంధ్ర జట్లు ఓటమి



**న్యూఢిల్లీ:** సీనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హరియాణా శుభారంభం చేసింది. కటక్‌లో ప్రారంభమైన ఈ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తొలి విజయం హరియాణా దక్కించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లకు ఓటమి ఎదురవగా, హరియాణాతో పాటు రైల్వేస్, మధ్యప్రదేశ్ జట్లు కూడా భారీ విజయాలతో టోర్నీని ఆరంభించాయి. పూల్ ఎ లో హరియాణా 50-20 స్కోరుతో తెలంగాణ జట్టును ఓడించింది. పూల్ డి లో మధ్యప్రదేశ్ 59-35తో ఆంధ్రప్రదేశ్ ఘనవిజయం సాధించింది. ఇదే పూల్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో చండీగఢ్ 40-24తో గుజరాత్‌పై గెలిచింది. అలాగే పూల్ బి లో రైల్వేస్ 59-17తో మణిపూర్‌పై ఏకపక్ష విజయం సాధించగా, పూల్ ఎఫ్ లో ఒడిశా 57-28తో విదర్భపై జయభేరి మోగించింది. ఇక పూల్ సి లో మహారాష్ట్ర 39-35తో కేరళపై పోరాడి గెలిచింది. కాగా జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ బరిలో ఉన్న 30 జట్లను ఎనిమిది పూల్స్‌గా విభజించారు. ఆయా జట్లతో ముందుగా ప్రిలిమినరీ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు. ఒక్కో పూల్ నుంచి రెండేసి జట్ల చొప్పున నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి.

## టాప్స్ నుండి వినేశ్, భజరంగ్, శ్రీకాంత్ ఔట్

### జాబితాలో తెలంగాణ అమ్మాయి నిఖత్



**న్యూఢిల్లీ:** మెగా ఈవెంట్స్‌లో పతక విజేతల్ని తయారు చేయడమే లక్ష్యంగా అమలు చేస్తున్న టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) జాబితాను కేంద్ర క్రీడా శాఖ కుదించింది. క్రీడాకారుల ప్రదర్శన ఆధారంగా పారదర్శకంగా ఈ జాబితాను రూపొందించామని, కేవలం ప్రతిభే ప్రామాణికంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతంలో 179 మందికి టాప్స్ కింద ఆర్థిక అండదండలు అందించిన కేంద్రం తాజాగా 94 మందికే చేయూత ఇవ్వనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందిన క్రీడాకారుల ప్రదప్రర్శనను సమీక్షించిన క్రీడాశాఖ దాదాపు సగం మందికి కోత పెట్టింది. ఈ 94 మంది జాబితాలో 42 మంది రెగ్యులర్ అథ్లెట్లు కాగా, 52 మంది పారా అథ్లెట్లు ఉన్నారు. పారిస్ పారాలింపిక్స్‌లో విశేష ప్రతిభ కనబరిచిన పారా అథ్లెట్లు 7 స్వర్ణాలు సహా 29 పతకాలు సాధించారు. దీంతో క్రీడా శాఖ దివ్యాంగ అథ్లెట్లకు టాప్స్‌లో పెద్దపీట వేసింది. గతంలో 78 మం దితో ఉన్న రెగ్యులర్ అథ్లెట్లలో చాలా మందిని తప్పించింది. ఇక గోల్ఫ్, స్విమ్మింగ్, టెన్నిస్‌లలో ఏ ఒక్కరికి టాప్స్‌లో చోటు దక్కలేదు. మేటి రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పూనియాలను టాప్స్ నుంచి పక్కకు తప్పించింది. రెజ్లింగ్ నుంచి వీడ్కోలు తీసుకున్న వినేశ్ రాజకీయాల్లోకి వచ్చి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచింది. అలాగే డోప్ టెస్టులకు గైర్హాజరు అయ్యాడనే కారణంగా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) బజరంగ్‌పై 4ఏళ్ల నిషేధం విధించింది. అథ్లెటిక్స్‌లో నిరాశజనక ప్రదర్శన వల్ల 30 మందిలో ఇప్పుడు ముగ్గురితో సరిపెట్టింది. చాంపియన్ జావెలిన్ త్రోయర్, స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా, స్టీపుల్‌చేజర్ అవినాశ్ సాబ్లే, లాంగ్ జంపర్ శ్రీశంకర్‌లకు మాత్రమే టాప్స్‌లో చోటు దక్కింది. కాగా తెలంగాణ రైజింగ్ స్టార్, ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య విజేత లవ్లీనా బొర్గొహైన్‌లు ఇద్దరూ మహిళా బాక్సర్లకే టాప్స్‌లో లబ్ధి చేకూరనుంది. గతంలో 8 మంది బాక్సర్లుండగా ఈసారి కేవలం ఇద్దరే ఇద్దరికి చోటు దక్కింది. షట్లర్లలో కిడాంబి శ్రీకాంత్, డబుల్స్ స్పెషలిస్ట్ అశ్విని పొన్నప్పలను పక్కన బెట్టిన క్రీడాశాఖ సింధు, ప్రణయ్, లక్ష్యసేన్, డబుల్స్ అగ్రశ్రేణి జోడీసాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టిలను జాబితాలో కొనసాగించింది.

## నేడే హై ఓల్టేజ్ మ్యాచ్

### భారత్ v/s పాక్




**న్యూఢిల్లీ:** ఐసీసీ నిర్వహించే ఏ టోర్నమెంట్‌లో అయినా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే హైప్ వేరు. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కోసం ఈ రెండు జట్ల అభిమానులే కాదు, వరల్డ్ వైడ్‌గా క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. తాజాగా దాయాది దేశాలు మరో సమరానికి సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ నేడు కీలక మ్యాచ్ ఆడనుంది. దుబాయ్ వేదికగా ఈ నెల 23న జరిగే ఈ మ్యాచ్‌లో భారత్, పాక్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. 2017 ఫైనల్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై నెగ్గిన టీమిండియా అదే జోష్‌తో పాకిస్తాన్‌తో సమరానికి రెడీ అవుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ టచ్‌లోకి రాగా, శుభ్‌మన్ గిల్ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. పాకిస్తాన్‌పై మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లీ ఈసారి కూడా చెలరేగితే భారీ స్కోర్ ఖాయం. ఇక బౌలింగ్ దళం మరోసారి రాణిస్తే టీమిండియాకు తిరుగు ఉండదు. మరోపక్క ఈ మ్యాచ్‌లో టీమిండియాలో ఓ కీలక మార్పు చేయాలనే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన హర్షిత్ రాణాను పక్కన పెట్టే విషయమై తర్జన భర్జన పడుతోంది. రాణా స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనేదానిపై చర్చ సాగుతోంది. బంగ్లాతో మ్యాచ్‌లో పేసర్లే అధికంగా వికెట్లు తీసినప్పటికీ, స్పిన్నర్లు టీమిండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు. అలాగే షమీకి జతగా హార్దిక్ పాండ్యాను రెండో పేసర్గా వినియోగించుకునే అవకాశం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లో పేసర్ల కంటే స్పిన్నర్లే పొదుపుగా బౌలింగ్ చేసిన విషయాన్ని గమనంలో పెట్టుకుంటోంది. వీటిని దృష్టిలో ఉంచుకునే భారత్ కీలకమైన పాకిస్తాన్ మ్యాచ్‌లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దించితే ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలిస్తోంది. ఇదే సమయంలో పాకిస్తాన్ పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ మ్యాచ్ పాక్‌కు చావో రేవో కానుంది. ఈ మ్యాచ్‌లో పాక్ ఓడితే ఇక అంతే. తాజాగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని భారత్ ఇప్పటికే విజయంతో ప్రారంభించగా, పాకిస్తాన్‌కు తొలి మ్యాచ్‌లో ఓటమి ఎదురైంది. ఈ బాధలో ఉండగానే స్టార్ బ్యాటర్ ఫకర్ జమాన్ దూరమయ్యాడు. ఈ పరిస్థితుల్లో బలమైన భారత్‌ను ఢీ కొట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడితే ఇర టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టాల్సిందే. దీంతో భారత్‌ను ఓడించేందుకు టీమ్ సభ్యులను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సమాయుత్తం చేస్తోంది.





## గెలిచే మ్యాచ్‌లో ఓడిన రాయల్ ఛాలెంజర్స్

### మహిళల ప్రీమియర్ లీగ్: ముంబయి ఇండియన్స్ గెలుపు



**న్యూఢిల్లీ:** వుమెన్స్ ప్రీమియర్ లీగ్-2025లో ముంబై ఇండియన్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓటమిపాలైంది. వరుసగా రెండు విజయాల తర్వాత బెంగుళూరుకు తొలి ఓటమి ఎదురైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50) అద్భుత ప్రదర్శనతో జట్టును నడిపించగా, అమన్‌జోత్ కౌర్ చివర్లో మెరుపు షాట్లతో మ్యాచ్‌ను ముగించింది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆఖరి వరకు పోరాడినప్పటికీ, చివరి బంతికి ముందే ముంబై లక్ష్యాన్ని చేరుకొని 4 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఎల్లిస్ పెర్రీ (81 పరుగులు, 43 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) అద్భుత హాఫ్ సెంచరీతో చెలరేగింది. రిచా ఘోష్ (28 పరుగులు, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (26 పరుగులు, 13 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన స్టార్ట్ ఇచ్చినప్పటికీ, చివర్లో భారీ స్కోరు చేయడంలో జట్టు విఫలమైంది. ముంబై బౌలర్లలో అమన్‌జోత్ కౌర్ (3/22) అద్భుత బౌలింగ్‌తో మూడు కీలక వికెట్లు పడగొట్టింది. షబ్నిమ్ ఇస్మాయిల్, నాట్ సీవర్ బ్రంట్, హేలీ మాథ్యూస్, సాంస్కృత్ గుప్తా తలో వికెట్ తీసి బెంగుళూరు స్కోరును పరిమితం చేశారు. ఇక 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 19.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50 పరుగులు, 38 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో జట్టును నడిపించింది. నాట్ సీవర్ బ్రంట్ (42 పరుగులు, 21 బంతుల్లో 9 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. చివర్లో అమన్‌జోత్ కౌర్ (34 నాటౌట్, 27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలకంగా రాణించింది. రాయల్ ఛాలెంజర్స్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్ (3/21) మూడు వికెట్లు తీయగా, కిమ్ గార్త్ (2/30) రెండు వికెట్లు తీసింది. ఆఖరి ఓవర్‌కు ముంబైకి 6 పరుగులే అవసరమయ్యాయి. బెంగుళూరు బౌలర్ ఎక్తా బిస్త్ తొలి నాలుగు బంతుల్లో కేవలం 4 పరుగులే ఇచ్చింది. కానీ కమలి ఐదో బంతిని బౌండరీకి తరలించి ముంబై విజయాన్ని ఖరారు చేసింది.

# వాణిజ్యం

## లక్ష కోట్లపైనే ఎఫ్‌పిఐ విక్రయాలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్‌ను గత కొన్నాళ్లుగా వరుస నష్టాలు వెంటాడుతున్నాయి. మధ్యలో లాభాల్లోకి వచ్చినా, మెజారిటీ సెషన్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది. దీనికి కారణమేంటని అడిగితే వెంటనే గుర్తుకొచ్చేది విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) విక్రయాలు. కొత్త యేడాదిలో ఇప్పటికే రూ.లక్ష కోట్ల పైనే నిధులను వీరు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబరులో దేశీయ ఈక్విటీ మార్కెట్లో రూ.15,446 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌పిఐలు, ఈ యేడాది జనవరిలో రూ.78,027 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు రూ.23,710 కోట్ల విలువైన షేర్ల విక్రయాలు జరిపారు. మొత్తంగా రూ.1.01 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌డిఎల్) వెల్లడించింది. గతవారం ఈ అమ్మకాల విలువ రూ.2,437.04 కోట్లుగా ఉండగా, అంతకు ముందు వారం ఈ మొత్తం రూ.13,930.48 కోట్లుగా ఉంది. గత వారం ఎఫ్‌పిఐల అమ్మకాలు తగ్గడం వెనుక ఎయిర్‌టెల్ బ్లాక్ డీల్ కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. విదేశీ ఇన్వెస్టర్లు తరలిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలరన్న విశ్వాసం కూడా నెలకొనడం భారత్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్ల నుంచి ఎఫ్‌పిఐలు తరలిపోవడానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. ఒకసారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కనిపిస్తేనే ఎఫ్‌పిఐల పునరాగమనం సాధ్యమవుతుందని అనలిస్టులు చెబుతున్నారు. అప్పటి వరకు స్టాక్ మార్కెట్ల నుంచి నిధులు ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.




## తరిగిపోతున్న అదానీ, అంబానీ సంపద!

**ముంబై, ఫిబ్రవరి 22:** కొంతకాలంగా స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోతున్నాయి. ఈ తరుణంలో దిగ్గజ పారిశ్రామిక వేత్తలు భారీగా నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వారి కంపెనీల షేర్లు పతనం అవుతుండడమే దీనికి కారణం. 2025లో ఇప్పటి వరకు ఎక్కువగా నష్టపోయిన వారిలో భారత్‌కు చెందిన గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ఏకంగా రూ.3 లక్షల కోట్లు నష్టపోయాడు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ 2025లో ఇప్పటి వరకు అంటే దాదాపు 50 రోజుల వ్యవధిలో 11.9 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. భారత కరెన్సీలో చూస్తే సుమారు లక్ష కోట్లుగా ఉంటుంది. ఇప్పుడు ఆయన మొత్తం సంపద రూ.5.75 లక్షల కోట్లకు పరిమితం అయ్యింది. ప్రస్తుత సంవత్సరంలో అత్యధికంగా సంపదను కోల్పోయిన వారిలో అదానీరెండోస్థానంలో ఉన్నట్లు బిలియనీర్స్ ఇండెక్స్ తెలి పింది. ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ ఏకంగా 23వస్థానానికి పడిపోయారు. 2023లో హిండెన్ బర్గ్ రిపోర్ట్ వెలువడక ముందు అదానీ ఒక దశలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఏకంగా రెండవ స్థానానికి కూడా చేరారు. రిపోర్టు తర్వాత ఒకదశలో టాప్ 30అవతలికి చేరారు. ఆ తర్వాత క్రమంగా పుంజుకుంటూ వస్తున్నారు. 2025లో అత్యధికంగా నష్టపోయిన వారిలో అగ్రస్థానంలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. ఈ యేడాదిలో మస్క్ సంపద సుమారు రూ.3 లక్షల కోట్లు తగ్గి ఇప్పుడు 397 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది భారత కరెన్సీలో రూ.34 లక్షల కోట్ల వరకు ఉంటుంది. భారత దిగ్గజ పారిశ్రామికవేత్త, అత్యంత ధనవంతుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్‌అంబానీ బిలియనీర్స్ జాబితాలో 17వస్థానంలో నిలిచారు. అంబానీ సందప సుమారు రూ.25వేల కోట్లుతగ్గింది. దీంతో ఇప్పుడు రూ.7.50 లక్షల కోట్లకు పడిపోయింది. ఇక ఐటి సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్ నాడార్ సంపద రూ.39వేల కోట్లు పడిపోయి ప్రస్తుతం రూ.3.32 లక్షల కోట్లు ఉంది. ప్రపంచ అపర కుబేరుల్లో మస్క్ తొలి స్థానంలో ఉండగా, ఆ తర్వాత వరుసగా మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, అమెజాన్ ఫౌండర్ జెఫ్‌జెబోస్, ఒరాకిల్ ఫౌండర్‌లారీ ఎల్లిసన్ ఉన్నారు.



## భారీగా పెరగనున్న సిగరెట్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 22:** 2026 మార్చి 31 నాటికి ఈ ఉత్పత్తులపై పరిహార సెస్ (కంపెన్సేషన్ సెస్‌రాష్ట్రాలకు చెల్లించే పన్ను విధానం)ను దశలవారీగా ఎత్తివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత విధానం ద్వారా ప్రజారోగ్య సమస్యలను పరిష్కరిస్తూ పన్ను ఆదాయాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. గతంలో 25శాతం జిఎస్‌టి తగ్గించినప్పటికీ, ప్రస్తుతం 40శాతానికి పెంచే ఉద్దేశ్యం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వాలు ఆదాయ కొరతను ఎదు ర్కొన్నప్పుడు లేదా ఎక్కువ ఆదాయం అవసరమైనప్పుడు, వారు మొదట చూసేది ధూమపానం చేసేవారిని, మద్యపానం చేసేవారిని ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను మినహాయింపులను అందించింది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను వసూళ్లు స్వల్పంగా తగ్గుతాయని భావిస్తున్నారు. అదేవిధంగా, పొగాకు ఉత్పత్తులపై పరిహార సెస్ వచ్చే ఏడాదితో ముగుస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను ఆదాయం కూడా తగ్గవచ్చు. దీనిని భర్తీ చేయడానికి, ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై బిలీగిని పెంచబోతోంది. ఇలా జీఎస్టీ పెంచినట్లయితే సిగరెట్ల ధర భారీగా పెరిగే అవకాశం ఉంది. మానవ ఆరోగ్యానికి హానికరమైన పొగాకు, మద్యం ఉత్పత్తులను ప్రమాదకరమైన వస్తువులుగా పరిగణిస్తారు. ఈ వస్తువులపై ఎక్కువ పన్ను విధిస్తారు. దీని వలన ప్రజలు వాటిని కొనకుండా నిరుత్సాహపడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు ప్రకారం, సిగరెట్లపై 75 శాతం పన్ను విధించాలి. భారతదేశంలో 28శాతం జిఎస్‌టితో సహా, సిగరెట్లపై మొత్తం పన్ను 53 శాతంగా ఉన్నాయి. ఇందులో 5శాతం పరిహార సెస్ కూడా ఉంటుంది. ఎక్సైజ్ సుంకం, జాతీయ విపత్తు నిధి సుంకంతో సహా మొత్తం పన్ను రేటు 10శాతం. ఇది 52.7 శాతం అవుతుంది. ఈ పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీని గరిష్ఠంగా 40 శాతానికి పెంచడంతో పాటు అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక సర్వే ప్రకారం.. దేశంలో సిగరెట్ తాగే వారి సంఖ్య 27 కోట్లకు పైగా ఉంది. పొగాకు ఉత్పత్తులపై పన్నుల ద్వారా ప్రభుత్వానికి రూ.80,000 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది.



## బ్యాంకులపై సైబర్ దాడులకు ఇక చెక్

**ముంబై, ఫిబ్రవరి 22:** ఆర్థిక సేవల కోసం డిజిటలైజేషన్ మరింత వేగవంతమైంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెక్నాలజీని మరింత అభివృద్ధి అవుతోంది. అయితే టెక్నాలజీ పెరిగే కొద్ది సైబర్ మోసాలు కూడా అంతే జరుగుతు న్నాయి. ఎంతో మంది డిజిటల్ మోసాలకు గురవుతున్నారు. అయితే ఈ బ్యాంకింగ్ రంగంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేకమైన 'బ్యాంకు డాట్‌ఇన్' డొమైన్‌ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ భద్రతను మెరుగుపరచ డం, ఫిషింగ్ దాడులను తగ్గించడం, డిజిటల్ బ్యాంకింగ్, చెల్లింపు వ్యవస్థలను మరింత బలోపేతం చేయనుంది. ఆర్థిక మోసాలను అరికట్టడానికి భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేక 'బ్యాంకు డాట్‌ఇన్' ఇంటర్నెట్ డొమైన్‌ను ప్రారంభించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. భారతీయ బ్యాంకుల కోసం రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్ బ్యాంకుడాట్‌ఇన్‌ను అమలు చేయబోతోంది. ఈ విధానం ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చట్టబద్ధమైన బ్యాంకింగ్ వెబ్‌సైట్‌లు, మోసపూరిత వెబ్‌సైట్‌ల మధ్య తేడాను గుర్తించడంలో కస్టమర్‌లకు సహాయ పడటం ఈ విధానం లక్ష్యం. ఆర్బీఐ బ్యాంక్ 'బ్యాంకుడాట్‌ఇన్' డొమైన్‌ను ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్‌ను అమలు చేస్తుంది. ఈ డొమైన్ పేరు నమోదు ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రారంభ మవుతుంది. ఇది బ్యాంకింగ్ మోసాలను నివారించడంలో సహాయపడుతుంది. దీని తరువాత ఆర్థిక రంగానికి 'ఈ కొత్త డొమైన్‌ను స్వీకరించనున్నారని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. బ్యాంకింగ్ మోసాలను నిరోధించడానికి ఈసంవత్సరం ఏప్రిల్‌లో ఈడొమైన్ కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. తదనంతరం, ఆర్థిక రంగానికి 'ఎఫ్ఐఎన్ డాట్‌ఇన్' డొమైన్ ప్రారంభించనున్నామని గవర్నర్ తెలిపారు.





## గోల్డ్ ఇటిఎఫ్‌లతో రాబడుల వెల్లువ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారతదేశంలో బంగారాన్ని ఎక్కువగా ఆభరణాల రూపంలోనే కొనుగోలు చేస్తూ ఉంటారు. భారతీయులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా, ద్రవ్యోల్బణ ప్రమాదాలకు వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణిస్తారు. భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ నిరంతరంతగ్గుతోంది. ప్రపంచ బంగారు మండలి డేటా ప్రకారం దేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ 2022లో 600టన్నుల నుంచి 2024లో 563 టన్నులకు పడిపోయింది. భారతదేశంలో బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. దీనివలన ఆభరణాల కొనుగోలు ఖరీదైనదిగా మారింది. అంతేకాకుండా ఆభరణాలపై 1012శాతం అదనపు తయారీ ఛార్జీలుఉన్నాయి, వీటిని ఈ ఆభరణాలను అమ్మితే ఈ సొమ్ము తిరిగిరాదు. అలాగే యువ పెట్టుబడిదారులు ఇకపై ఆభరణాలను పెట్టుబడి ఆస్తిగా భావించడంలేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. భారతదేశంలో పెట్టుబడిదారులకు గోల్డ్‌ఈటీఎఫ్‌లు ప్రముఖ పెట్టుబడి మార్గంగా మారుతున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి నికర ఇన్‌ఫ్లో 2024లో 216శాతం పెరిగి రూ.9,225కోట్లకు చేరుకుంది. గోల్డ్ ఈటీఎఫ్‌లను సాధారణ ఈక్విటీల మాదిరిగా స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. పెట్టుబడిదారులు వాటిపై ఎటువంటి మేకింగ్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరంలేదు. బడి మొత్తం మొత్తాన్ని ఎటువంటి కోతలేకుండా పెట్టుబడిగా ఉపయోగించుకోవచ్చు. 2024కేంద్ర బడ్జెట్‌లో, భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బంగారు ఈటీఎఫ్‌లపై దీర్ఘకాలిక మూలధన లాభాలు కేవలం 12నెలలు ఉంచుకుంటే ఇండెక్సేషన్ లేకుండా ఫ్లాట్ 12.5శాతం రేటుతో పన్ను విధిస్తామని ప్రకటించారు. గతంలో గోల్డ్ ఈటీఎఫ్‌లపై ఎల్‌టీసీజీ మూడు సంవత్సరాలకుపైగా ఉంచితే ఇండెక్సేషన్‌తో 20శాతంపన్ను విధించేవారు. మరోవైపు ఎల్‌టీసీజీ ప్రయోజనాలకు అర్హత సాధించడానికి ఆభరణాలు, కడ్డీలు, నాణేలు వంటి భౌతిక బంగారాన్ని 24 నెలల హోల్డింగ్ వ్యవధి వరకు ఉంచుకోవాలి.

## రూ.30వేల కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు

**ముంబై, ఫిబ్రవరి 22:** కేరళ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకంగా అదానీగ్రూప్ ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.30,000కోట్ల పెట్టుబడులు పెట్టి ప్రణాళికలను ప్రకటించింది. మౌలిక సదుపాయాలను పెంచడం, ఆర్థిక వృద్ధిని పెంచడం, అనేక ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా ఈ పెట్టుబడులు సృష్టించబోతున్నట్లు ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ (ఏపీఎస్ఈజెడ్) మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ ఈమేరకు ప్రకటన చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సదస్సును కలిగిఉన్నారు. రూ.20,000 కోట్ల పెట్టుబడిలో అభివృద్ధికి, విటింబం పోర్టు మళ్లించబడుతుంది. అదానీ గ్రూప్ ఇప్పటికే ఈ ప్రాజెక్టులలో రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. విజింజం పోర్టును దేశంలోనే మొదటి ట్రాన్స్ పెమ్మెంట్ హబ్గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. తిరువ నంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం 45 లక్షల ప్రయాణికుల నుంచి 1.2 కోట్లకు పెంచేందుకు అదానీగ్రూప్ రూ.5,500 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇది విమానాశ్రయం ప్రాథమిక సౌకర్యాన్ని మెరుగు పరుస్తుంది. కొచ్చి లాజిస్టిక్స్ అండ్ కొచ్చిలో లాజిస్టిక్స్, ఇ-కామర్స్ హబ్ను ఏర్పాటు చేసి అదానీ గ్రూప్ ఈ రంగంలో కేరళకు మరింత మద్దతునిస్తుంది. సమర్థవంతమైన సప్లై మేనేజ్‌మెంట్‌ను ఈ హబ్ సులభతరం చేస్తుంది. రాష్ట్రంలో పెరుగుతున్న ఇ-కామర్స్ పరిశ్రమకు ఇస్తుంది. కొచ్చిలో తన సిమెంట్ ఉత్పత్తి గ్రూప్ పెంచాలని అదానీ ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.